

16వ పేజీలో...

# మార్చి 18 నుంచి పదో తరగతి పరీక్షలు

ఖమ్మం - భద్రాద్రి కొత్తగూడెం



వార్త

బుధవారం 21, ఫిబ్రవరి 2024 16 పేజీలు

# ఖమ్మంలో స్వామి నారాయణ.. గురుకుల స్కూల్స్!



- నూరు ఎకరాల స్థలం కేటాయింపునకు సన్నాహాలు
- అంతర్జాతీయ విద్యాప్రమాణాలతో పాటు హైందవ ధార్మిక విద్యాభోధన
- ఉమ్మడి తెలుగు రాష్ట్రాల్లో విస్తరణకు వేగంగా అడుగులు

**ఖమ్మం ప్రభాతవార్త ప్రత్యేక ప్రతినిధి :** అంతర్జాతీయ ప్రమాణాలతో శాస్త్ర సాంకేతిక ఆంగ్ల విద్యతో పాటు హైందవ మత ధర్మంలోని విష్ణు నారాయణుని ఆధ్యాత్మిక సద్విద్య, బ్రహ్మావిద్యలను బోధించే శ్రీస్వామి నారాయణ గురుకుల పాఠశాలను ఖమ్మంలో నెలకొల్పనున్నట్లు సమాచారం. ఇందుకోసం ఖమ్మం జిల్లాలో 100 ఎకరాల స్థలం కేటాయించాలని ఆ సంస్థ ప్రతినిధి బృందం ఇటీవల రాష్ట్ర మంత్రులు తుమ్మల నాగేశ్వకరావు, పొంగులేటి శ్రీనివాసరెడ్డిలను కలిసి కోరినట్లు తెలిసింది. దానికి మంత్రుల నుండి సానుకూల స్పందన వచ్చిందని, ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి దృష్టికి విషయాన్ని తీసుకెళ్ళి 100 ఎకరాల స్థలం కేటాయించేందుకు అవసరమైన చర్యలు తీసుకుంటున్నట్లు విశ్వసనీయ సమాచారం.

2వ పేజీలో...

स्वामिनारायण
BAPS
BAPS Akshar Deri Logo



# బిత్తర పోయే.. నివేదిక

- నపుంసక మొక్కలపై హార్టికల్చర్ సంచలనం
- పెద్దమొత్తంలో హాఫ్‌ప్లాంట్స్ ఉన్నట్లు ధృవీకరణ
- రూ.లక్షల్లో నష్టపోయిన అభాగ్యులు
- ఖంగుతిన్న తెలంగాణా ఆయిల్‌ఫెడ్
- రైతుని బుజ్జగించేందుకు నానా తంటాలు
- నష్టాన్ని ఎవరు భర్తీచేస్తారంటూ రోధిస్తున్న బాధితులు
- వార్త చెప్పిందే నిజమైంది

సత్తుపల్లి/అశ్వారావుపేట:ప్రభాతవార్త

సత్తుపల్లి మండలంలో సంచలనానికి దారితీసిన నపుంసక పామాయిల్ మొక్కల వ్యవహారం ఇప్పుడు కొత్తమలుపు తిరిగింది. నారాయణపురం గ్రామంలోని పుచ్చకాయల.సోమిరెడ్డి ఆరేళ్ళక్రితం 12 ఎకాల విస్తీర్ణంలో ఆయిల్‌పాం సాగు చేయడం, ఫలసాయం చేతికందే సమయానికి పంట పండకపోవడంతో రైతు గగ్గోలు పెట్టడం, నిపుణుల పరిశీలనల్లో ఇవి పనికిరానివని, అసలు సీడ్‌లింగ్స్ లోనే జన్యుపర లోపాలొచ్చి "ఆఫ్‌ప్లాంట్స్" గా



2లో..

# రాజ్యసభ సభ్యుడిగా ఏకగ్రీవంగా ఎన్నికైన.. వద్దిరాజు

- -రిటర్నింగ్ అధికారి నుండి ధృవీకరణ పత్రం అందుకున్న వద్దిరాజు
- -గన్‌పార్కులో అమరవీరుల స్థూపానికి నివాళులు
- -మాజీ సీఎం కేసిఆర్‌కు కృతజ్ఞతలు తెలిపిన రవిచంద్ర



ఖమ్మం ప్రభాతవార్త ప్రత్యేక ప్రతినిధి :

2లో..

# నలుగురు బంగ్లాదేశీయుల అరెస్ట్

జైలుకు పంపించిన త్రీటౌన్ పోలీసులు



కొత్తగూడెం క్రైం, ఫిబ్రవరి 20 - ప్రభాతవార్త:


16వ పేజీలో...

# ఖమ్మంలో స్వామినారాయణ గురుకుల స్కూల్స్..!

(మొదటి పేజీ తరువాయి..)

ఆ సంస్థ ప్రతినిధి బృందంతో మాజీ మంత్రి జలగం ప్రసాదరావు మంత్రుల వద్ద వచ్చి అనుసంధాన కర్తగా వ్యవహరించినట్లు సమాచారం. స్వామి నారాయణ గురుకుల అంతర్జాతీయ పాఠశాలలను ఆంధ్రప్రదేశ్‌లో కూడా ఏర్పాటు చేస్తున్నారు. ఆ రాష్ట్రంలో తిరుపతి, పులివెందుల, విశాఖపట్నంలో ఏర్పాటుకు సన్నాహాలు జరుగుతున్నాయి. ఆ సంస్థ కోరిన విధంగా జగన్ ప్రభుత్వం 100 ఎకరాల స్థలం కూడా కేటాయించినట్లు సమాచారం. సీఎం జగన్‌ను కలిసిన సందర్భంలోను జలగం ప్రసాద్‌రావు ఆ సంస్థ ప్రతినిధి బృందంతో వెళ్ళినట్లు సమాచారం.







**-గురువుల నేతృత్వంలో నడిచే సంస్థలు**

ప్రతిష్టాత్మకమైన ఈ విద్యాసంస్థల మాతృ సంస్థ పేరు బోచ సన్యాసి .. అక్షర పురుషోత్తం .. స్వామి నారాయణ సదన్ .. (బీఏపీఎస్). ఈ సంస్థను 1905వ సంవత్సరంలో యోగ్న పురుషదాస్ (శాస్త్రి మహారాజ్) స్థాపించారు. ఈ సంస్థ విద్యభోధన కార్యకాలాపాలు 1907 జూన్ నుండి ప్రారంభించారు. అంటే 116 సంవత్సరాల చరిత్ర కలిగి ఉంది. ఈ సంస్థ ప్రపంచ వ్యాప్తంగా 3850 శాఖలను నడుపుతూ ప్రపంచ స్థాయి విద్యను అందిస్తోంది. బీఏపీఎస్ ఆరవ గురువు గుణా తీతానంద స్వామి (మహంతిస్వామి మహారాజ్) ఆగష్టు 2016 నుండి నేతృత్వం వహిస్తున్నారు. ఆ సంస్థకు ఆయన అధ్యక్షులుగా ఉన్నారు. దీన్ని మొట్టమొదట గుజరాత్‌లోని రాజ్కోట్‌లో స్థాపించారు. ఈ విద్యాసంస్థలో చదువు అత్యున్నత స్థాయిలో ఉంటుందనే చర్చ ఉంది. ఇందులో చదివే విద్యార్థులకు విద్యతో పాటు క్రమ శిక్షణకు సంస్థ అధిక ప్రాధాన్యతను ఇస్తుందనే పేరు ఉంది. హిందూ ధర్మ ప్రధానంగా స్థాపించబడిన ఈ విద్యాసంస్థలో అకాడమీకు విద్యా కూడా ప్రతిష్టాత్మకంగా నేర్పుతారనే పేరుంది. నర్సరీ నుండి ఇంజనీరింగ్ వరకు అన్ని రకాల కోర్సుల ఉంటాయంటున్నారు. ఖమ్మం జిల్లాలో స్వా మి నారాయణ గురుకుల పాఠశాలలు వస్తే, ఎవరికి ఏ విధమైన విద్య అవసరమో అది నేర్చుకోవచ్చు. స్వామి నారాయణ సాంప్రదాయ హైందవ ధార్మిక విద్య వికాసం కోరుకునే వారికి ఇది అందివచ్చిన అవకాశంగా భావించవచ్చు. అదే సందర్భంలో ఇతర కోర్సులలో అంతర్జాతీయ ప్రమాణాలతో విద్య నేర్చుకునే అవకాశం కూడా లభించనుంది.

# బిత్తరపోయే నివేదిక

(మొదటి పేజీ తరువాయి..)



అవతరించాయనే వాదోపవాదనలు, బాధితుల ఆర్తనాదాలు, ఇదంతా నిన్నటిదాకా నడిచిన చరిత్ర. పాఠకులకు తెలిసిన విషయమే. కాగా తాజాగా ఈ వ్యవహారం పతాక సన్నివేశానికి చేరింది. నష్టపోయిన వారు తమకు జరిగిన అన్యాయంపై సాగించిన పోరాట ఫలితంగా, డైరెక్టర్‌ఆఫ్ హార్టికల్చర్ వారి లేఖ ఆర్‌సినెంబర్: ఎన్ఎంఓపి/02/2017తేది:13.01.24 మీద ప్రభుత్వం విచారణకు ఆదేశించింది. దరిమిలా టిఎస్ఎంఐపి ప్రాజెక్ట్ డైరెక్టర్ బివి రమణ, జాతీయ పామాయిల్ పరిశోధనా స్థానం ప్రిన్సిపల్ సైంటిస్ట్ డాక్టర్ ఎంవి. ప్రసాద్‌లు 31.01.2024 తేదీన నారాయణపురం గ్రామంలో వివాదాస్పద ఆయిల్‌పాం క్షేత్రాన్ని పరిశీలించి.,ప్రభుత్వానికి నివేదిక అందించారు. దాన్లోని అంశాలు ఇలా ఉన్నాయి. అనేక సాంకేతికతలను పొందుపరుస్తూ స్థూలంగా వారందించిన నివేదిక ప్రకారం, 12 ఎకరాలకు గాను ఇందులో ఏకంగా 4 ఎకరాల విస్తీర్ణంలో ఆఫ్‌ప్లాంట్స్ వచ్చినట్లు వెల్లడికావడంగమనార్హం. అంతేకాదు ఈ ఇద్దరు నిపుణులు చివర్లో ఇచ్చిన కొన్ని సూచనలు ఆలోచింపజేస్తున్నాయి. ఏవైతే విదేశాలు మనకు సీడ్‌లింగ్స్ సరఫరా చేస్తున్నాయో.,వారి దిగుమతి సందర్భంగా మన డిస్ట్రిబ్యూటరీ కంపెనీల వారు, నాణ్యతకు సంబంధించి ఖచ్చితమైన ధృవీకరణ పత్రాలను సమకూర్చుకోవాలనే సూచన చాలా ప్రధానం. ఆఫ్‌ప్లాంట్స్–మోర్టాలిటీ శాతాలపై తయారీదారులు ఖచ్చితమైన గ్యారంటీలు ఇవ్వాలని, అడిగిమరీ మనం పొందాలనేది దాని సారాంశం. అంతే కాదు ఈ ప్రక్రియ ఇప్పటిదాకా లేదని కూడా దీన్నిబట్టి అర్ధంచేసుకోవాలి. మరో ప్రధాన అంశం ఏమంటే.,మొక్కల పెంపకాలమీద నర్సరీల్లో నిరంతర సిసి కెమేరాల పర్యవేక్షణ అనివార్యమని వారు పేర్కొన్నారు. అదే దశలో ఆఫ్‌ప్లాంట్స్‌ని గుర్తించి వాటిని ధ్వంసం చేయాలని, ఇది రెగ్యులర్‌గా జరగాలని ఆకాంక్షించారు. హార్టికల్చర్– అగ్రికల్చర్– ఆయిల్‌ఫెడ్– అన్నిరైతుసంఘాలతో దీనికోసం ఒక కమిటీని వేసుకుని పర్యవేక్షణ చేయాలన్నారు.



దగాకోర్..
పామాయిల్ అంట్లు

**ఫెడరేషన్ ఉరుకులు పరుగులు :**

తాజా నివేదిక నేపథ్యంలో కొందరు అధికారులు ఉరుకులు పెట్టారు. బాధిత రైతుని ప్రసన్నం చేసుకునే పనిలో పడ్డారు. "ఆ నాలుగెకరాల్లో ఆఫ్‌ప్లాంట్స్‌ని మేమే మాఖర్చులతో పీకేసి.,మళ్ళీ కొత్త సీడ్‌లింగ్స్‌ని ఫ్రీగా తెచ్చి పాతేస్తాం. మీరు ట్రాక్టర్ మాత్రం పెట్టుకోండి" ఇదీ ఫెడరేషన్ పెద్దల ప్రతిపాదన. దానికి బాధిత రైతు సోమిరెడ్డి ఇలా బదులిచ్చారు. "ఇవన్నీ నాకు అవసరం లేదు. మాతోట వయసు ఆరేళ్ళు కదా.,ఈవయసున్న పామాయిల్ తోటలకు మా గ్రామంలో ఎకరాకు ఏడాదికి రూ.80వేల కవులు ఇస్తున్నారు. మీరు ఈ దరిద్రపు మొక్కల్ని తవ్వుకుంటారో.,కొత్త మొక్కల్ని నాటుకుంటారో నాకు అవసరం లేదు. పై రేటు ప్రకారం మీరే నా తోటని కవులుకి తీసుకుని పదేళ్ళపాటు అగ్రిమెంట్ రాసి, ఎకరాకు రూ.60వేల కవులు ఇవ్వండి చాలు". ఇదీ ఈ రైతు సమాధానం. దీంతో ఆయిల్‌ఫెడ్ అధికారులు నివ్వెరపోయారు. రైతు చెప్పింది నిజమే కదా. నపుంసక మొక్కల్ని తవ్విపారేసి, దూరంగా తీసుకువెళ్ళి తగలబెట్టి, అశ్వారావుపేట నుంచి కొత్త మొక్కల్ని తెచ్చి అందులో పాతిపెట్టి, నాలుగేళ్ళపాటు ఎరువులు అందించినంత మాత్రాన.,ఆ రైతుకు పోయిన ఆరేళ్ళ కాలం వెనక్కి వస్తుందా. రాదు కదా. అందుకనే ఈ కవులు ప్రతిపాదన తెచ్చారు. మరి ఇది బాగానే ఉన్నది కదా. ఈ పని చెయ్యొచ్చు కదా. ఇప్పటికైతే వారు మౌనంగా ఉన్నారు. ఏం నిర్ణయం తీసుకుంటారో చూద్దాం. ఈ నిర్వాకం 2018 బ్యాచ్‌కి చెందినది కావడంతో.,ఆ కన్‌సయిన్‌మెంట మొత్తంమీదా అనుమానాలు చెలరేగుతున్నాయి.

**ఈ నష్టాన్ని రైతులంతా భరించాలా ? అధికారి జేబులోంచా ?**

పనికిమాలిన పామాయిల్ మొక్కలను సరఫరా చేసిన ఆయిల్‌ఫెడ్ ఇన్నేళ్ళతరువాత అవస్థలు పడుతున్నది. ఏం చేయాలో తోచక తలలు పట్టుకుంటున్నారు అధికారులు. ఇందాకే చెప్పుకున్నట్లు ఈ 12 ఎకరాలేనా రేపు ఇంకెన్ని ఎకరాల్లో ఈసమస్య వెలుగులోకి వస్తుందో తెలియదు. అప్పుడే అనేక వార్తలు గుప్పుమంటున్నారు. ఎంతమందికి సమాధానం చెప్పుకోవాలో. ఈ పరిస్థితుల్లో నారాయణపురం సోమిరెడ్డి కి 4ఎకరాలకు సరిపడ సబ్సిడీమీద కొత్త మొక్కలు–అలానే నాలుగు సంవత్సరాల పాటు ఉచిత ఎరువుల సరఫరా. ఈ హామీ ఇచ్చారు కదా. సరే రైతు అందుకు అంగీకరిస్తారా లేదా తరువాతి విషయం. ఐతే ఈ ఖర్చు ఎవరు భరించాలి ? ఇందుకు బాధ్యులైన అధికారులా ? మళ్ళీ ఈ ఖర్చంతా రైతులందరి ఖాతాలోనా ? అనేది కూడా స్పష్టత రావాల్సి ఉన్నది. ఈ రైతుని సంతృప్తి పరుస్తారు. సమస్య మళ్ళీ మరోచోట వస్తే ఏంచేయాలి ? ఈ దిశగా కూడా సమాఖ్య సమాలోచనలు చేయాలి. నివేదిక ఇచ్చిన హార్టికల్చర్ అధికారి విషయంలోకూడా ఫెడరేషన్ ఉదారంగానే ఉండాలి. ఆయన ఉన్నది ఉన్నట్లు రాశారు. ఇందుకు ఏవేవో వేరే వ్యాఖ్యలు చేసి, సమస్యను మరోదారికి మళ్ళిస్తే లాభకన్నా నష్టమే అధికమని గ్రహించాలి.

# రాజ్యసభ సభ్యుడిగా ఏకగ్రీవంగా ఎన్నికైన వద్దిరాజు

**ఖమ్మం ప్రభాతవార్త ప్రత్యేక ప్రతినిధి :**

గాయత్రి గ్రానైట్స్ సంస్థల అధినేత వద్దిరాజు రవిచంద్ర రాజ్యసభ సభ్యుడిగా తిరిగి రెండవసారి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా రిటర్నింగ్ అధికారి నుండి ధృవీకరణ పత్రాన్ని ఆయన స్వీకరించారు. ఈస ందర్భంగా ఆయన ఢిల్లీలోని గన్‌పార్క్‌లో ఉన్న అమరవీరుల స్థూపం వద్ద నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ .. తెలంగాణ జాతిపిత మాజీ ముఖ్యమంత్రి బీఆర్ఎస్ పార్టీ అధినేత కేసీఆర్‌తోనే తెలంగాణ రాష్ట్రంలోని బడుగు బలహీన బీసీ వర్గాల అభివృద్ధి సాధ్యపడుతుందన్నారు. బీసీలను రాజకీయంగా బలోపేతం చేసేందుకు కేసీఆర్ బీఆర్ఎస్ పార్టీలో ఉన్నత అవకాశాలు కల్పించారు. మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ అడుగుజాడల్లో తెలంగాణ ప్రజల ప్రయోజనాల కొరకు నిత్యం కృషి చేస్తానని అన్నారు. రాజ్యసభ సభ్యుడిగా ఎన్నికైన వద్దిరాజు రవిచంద్రకు ఖమ్మం జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు, ఎమ్మెల్సీ తాత మధుసూదన్, మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్య, ఇతర ఎమ్మెల్సీ, బీఆర్ఎస్ పార్టీ నేతలు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయనను శాలువాలతో సత్కరించారు.

# ఐజేయూ నేత రాంనారాయణను పరామర్శించిన తుమ్మల

**ఖమ్మం, ప్రభాతవార్త :**



ఇటీవల బైపాస్ సర్జరీ చేయించుకుని కోలుకున్న టీయూడబ్ల్యూజే(ఐజేయూ) రాష్ట్ర ఉపాధ్యక్షుడు కే.రాంనారాయణను రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మంగళవారం సాయంత్రం పరామర్శించారు. ఖమ్మం నగరంలో బురహాన్‌పురంలోని రాంనారాయణ నివాస గృహానికి విచ్చేసి యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో టీయూడబ్ల్యూజే ఐజేయూ జిల్లా అద్యక్షుడు వనం వెంకటేశ్వర్లు, కార్యదర్శి ఏనుగు వెంకటేశ్వరరావు, జాతీయ కౌన్సిల్ సభ్యులు అమరవాది రవీంద్రశేష, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు మాటేటి వేణుగోపాల్‌రావు, సామినేని మురారీ, జిల్లా నాయకులునలజాల వెంకట్రావు, జిల్లా కోశాధికారి నాగండ్ల శివ, జిల్లా ఎలక్ట్రానిక్ మీడియా అధ్యక్ష, కార్యదర్శులు ఆవుల శ్రీనివాస్, కనకం సైదులు, నగర కమిటీ అధ్యక్ష, కార్యదర్శులు మైనాపాపారావు, చెరుకుపల్లి శ్రీనివాసరావు, ప్రెస్ క్లబ్ కార్యదర్శి కురాకుల గోపి, కోశాధికారి నామ పురుషోత్తం, జిల్లా నాయకులు మహేందర్, వై.మాధవరావు, జనార్ధనాచారి, మేడి రమేష్, యోగి, జిల్లా కాంగ్రెస్ నాయకులు సాదు రమేష్‌రెడ్డి, శెట్టి రంగారావు, గోరంట్ల వెంకన్న తదితరులు ఉన్నారు.

# రోడ్డు ప్రమాదంలో ఇరువురికి తీవ్ర గాయాలు

**అశ్వారావుపేట రూరల్, ఫిబ్రవరి 20 ప్రభాతవార్త:**



రోడ్డు ప్రమాదంలో ఇరువురికి తీవ్రగాయాలైన సంఘటన మంగళవారం రాత్రి మండలంలో చోటు చేసుకుంది. మండల పరిధిలోని దురదపాడు గ్రామానికి చెందిన బంధం వెంకటేష్, బంధం సారయ్యలు కలిసి ఎపిలోని కుక్కునూరు మండలం దాచారంలో జరిగిన శుభ కార్యానికి వెళ్ళి తిరిగి ద్విచక్రవాహనంపై వస్తున్నారు. ఈ నేపథ్యంలో మండలంలోని కుడుములపాడు వద్ద వాహనం అదుపుతప్పడంతో ఇద్దరూ కిందపడ్డారు. దీంతో వారి ఇరువురికి తీవ్రగాయాలు కాగా స్థానికులు గమనించి ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. అయితే ఇద్దరి పరిస్థితి విషమంగా ఉండటంతో మెరుగైన వైద్యం కోసం ఖమ్మం తరలించారు.

## తనిఖీ పేరుతో డబ్బుల కోసం బెదిరింపులకు

# పాల్పడిన ఐదుగురు వ్యక్తులు అరెస్ట్

**కామేపల్లి, ఫిబ్రవరి 20 ప్రభాతవార్త:**

కామేపల్లి ప్రభుత్వ గిరిజన బాలికల ఆశ్రమ పాఠశాలలో తనిఖీ పేరుతో డబ్బుల కోసం మ్యాట్రిన్ ను బెదిరించిన ఐదుగురు వ్యక్తులపై కేసు నమోదు చేసి అరెస్ట్ చేసి రిమాండ్ నిమిత్తం వారిని కోర్టుకు పంపించిన్నట్లు ఎస్సై పి.ప్రవీణ్‌కుమార్ మంగళవారం తెలిపారు. హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా ఉమెన్ ప్రొటెక్షన్, చైల్డ్ ప్రొటెక్షన్ పేరుతో నకిలీ బృందం తనిఖీలు నిర్వహించి సదుపాయాలు సరిగా లేవని.. బెదిరించి మ్యాట్రిన్‌ను రూ.లక్ష డిమాండ్ చేశారు. అట్టి డబ్బులు ఇవ్వలేమని తేల్చి చెప్పడంతో బెదిరింపులకు పాల్పడుతూ భయభ్రాంతులకు గురిచేయడంతో పోలీసులకు మ్యాట్రిన్ బి.వసంత లిఖిత పూర్వకంగా ఫిర్యాదు చేయడంతో ఖమ్మంకు చెందిన జర్పుల స్రవంతి, భూక్యా వెంకటేశ్వర్లు, మరికంటి శేఖర్, భూక్యా రెడ్డి, షేక్ ఫరీద్ 5గురు సభ్యులపై కేసు నమోదు చేసి అరెస్ట్ చేసి రిమాండ్ నిమిత్తం కోర్టుకు పంపించిన్నట్లు ఎస్సై పి.ప్రవీణ్‌కుమార్, పోలీసులు తెలిపారు. కాగా చట్టానికి వ్యతిరేఖంగా ఎవరైనా ఇలాంటి అక్రమ కార్యక్రమాలకు పాల్పడితే చట్టరీత్య చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఎస్సై ప్రవీన్‌కుమార్ హెచ్చరించారు. ప్రజలు ఇలాంటి విషయాలపై అప్రమత్తంగా ఉండాలని కోరారు.

## డీజిఎల్ బదులుగా గ్యాస్ ఉపయోగించండి అధికారులకు సూచించిన బృంధం



**సత్తుపల్లి,ఫిబ్రవరి 20, ప్రభాతవార్త:**

సింగరేణి ఓపెన్ కాస్టు గనులలో శావెల్స్ మరియు డంపర్స్ పని చేయడానికి ఉపయోగించే ఇందనమైన డీజిల్‌కు బదులుగా ప్రత్యామ్నాయంగా లిక్విఫైడ్ నేచురల్ గ్యాస్ (ఎల్ఎన్‌జి) ని వినియోగించుకోవాలని రష్యన్ మల్టీ నేషనల్ ఎనర్జీ కార్పొరేషన్ సంస్థ తరుపున గ్యాజ్ ప్రమ్ సభ్యుల బృంధం సింగరేణి అధికారులకు సూచించింది. సత్తుపల్లి జనలగం వెంగళరావు ఓపెన్‌కాస్టు గనిలో మంగళవారం కొత్తగూడెం సింగరేణి ఏరియా జనరల్ మేనేజర్ ఎం. షాలెం రాజు ఆధ్వర్యంలో 7 సభ్యులుగల ఈ రష్యా బృంధం పరిశీలించింది. గనులలో వాహనాల వల్ల ఈ ఇందనం వాడటం వల్ల పర్యావరణ పరిరక్షణకు విఘాతం కలగకుండా ఈ నాచురల్ గ్యాస్ ఉపయోగిండచం వల్ల పర్యావరణ పరిరక్షించిన వారిమవుతామని, దీనికి తోడు ఇందనం అదా చేయడంతో పాటు ప్రభుత్వానికి ఆర్ధికంగా ఆధాయాన్ని సమకూర్చినవారిమవుతామని అధికారులకు సూచించారు. ఓసిని సందర్శించిన వారిలో రష్యా నుండి ఏడుగురు సభ్యుల బృంధం ఓసి గనుల్లో పర్యటిచంగా, వీరితో పాటు ప్రాజెక్టు ఇంజనీర్ దక్షణ మూర్తి, కొత్తగూడెం ఏరియా సీనియర్ సెక్యూరిటీ ఆఫీసర్ రమణారెడ్డి, ఉన్నారు.

## ఒలంపియాడ్ పోటీ పరీక్షలలో జ్యోతి విద్యార్థి ప్రతిభ



**సత్తుపల్లి,ఫిబ్రవరి 20, ప్రభాతవార్త:**

ఇండియన్ బ్రిలియంట్ ఒలంపియాడ్ ఆధ్వర్యంలో రాష్ట్ర మరియు జిల్లా స్థాయి ఆధ్వర్యంలో 2023-2024 విద్యా సంవత్సానికి నిర్వహించిన ఒలంపియాడ్ పోటీ పరీక్షలలో సత్తుపల్లి జ్యోతి నిలయం హైస్కూల్‌లో 6వ తరగతి చదువుతున్న జి. నిశి జిల్లా స్థాయిలో టాపర్‌గా నిలిచి ఆ పాఠశాల పేరు ప్రఖ్యాతలు నిలిపింది. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా 1500 స్కూళ్ల విద్యార్థులు మ్యాథ్స్, ఇంగ్లీష్, జనరల్ నాలడ్జి, పేయింటింగ్ సైబర్ నిర్వహించగా దాదాపు 7 వేల మంది విద్యార్థులు పాల్గొన్నారు. ఈ పోటీ పరీక్షలు ఐబిఓ రెండు స్థాయిల్లో నిర్వహించినప్పటికీ 2024 జనవరి 28న నిర్వహించినటువంటి ఈ పరీక్షల్లో అన్ని పాఠశాలలలోని 500 మంది విద్యార్థులు ఎంపిక కాగా, వీరికి సెకండ్ లెవల్ ఎగ్జామ్‌ను ఐబిఓ ఆధ్వర్యంలో నిర్వహించారు. రాష్ట్ర స్థాయి పోటీలో పాల్గొని జిల్లా మరియు రాష్ట్ర స్థాయిలో నిలిచిన విద్యార్థులకు ఖమ్మం భక్త రామదాసు కళాక్షేత్రం నందు జరిగిన ఈ అవార్డు ప్రధానోత్సవంలో సత్తుపల్లి జ్యోతి నిలయంకు చెందిన జి.నిశి 6వ తరగతి 42/50 మార్కులు సాధించి జిల్లాలో టాపర్‌గా నిలిచింది. ఈమెకు ఐబిఓ సంస్థ ఆధ్వర్యంలో అర్బన్ సిటి ఇర్వా డవలపర్ రమేష్ బాబు, మేనేజింగ్ పాట్నర్ ఎం. వెంకటరెడ్డి మరియు జోయల్ డేనియల్‌ల చేతుల మీదుగా విద్యార్థి నిశి అవార్డు అందుకోవడం జరిగింది.

## ఎమ్మెల్యే పాయంను కలిసిన టీజేఎస్ నాయకులు



**అశ్వాపురం,ఫిబ్రవరి20,ప్రభాతవార్త.**

పినపాక శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లును మంగళవారం టీజేఎస్ నాయకులు మణుగూరులోని క్యాంపు కార్యాలయంలో మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసి శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో టీజేఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గోపగాని శంకర్‌రావు భద్రాద్రికొత్తగూడెం జిల్లా ప్రధాన కార్యదర్శి పగడాల కరుణాకర్‌రెడ్డి మండల అధ్యక్షులు సురకంటి ప్రభాకర్‌రెడ్డి బూర్గంపాడు నాయకులు నాగిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## వేణుగోపాలస్వామి ఆలయంలో ఘనంగా లక్ష పుష్పార్చన



**నర్సంపేట, ఫిబ్రవరి 20, ప్రభాతవార్త**

త్రిదండి శ్రీమన్నారాయణ రామానుజ జీయర్ స్వామి వారి మంగళ శాసనాలతో భీష్మ ఏకాదశి పర్వదిన సందర్భంగా ఆలయ ప్రధాన అర్చకులు అరుట్ల వెంకటాచార్యులు శ్రీధరాచార్యులు, యాదగిరిచార్యులు, ఉదయత్ పూర్వం దేవతామూర్తులకు పంచామృత అభిషేకాలు, వేద మంత్రోచ్చరన మధ్య విశ్వక్సేన పూజ పుణ్యాహావచనం, అనంతరం ఉత్సవ మూర్తులకు లక్ష పుష్పాలంకరణ శతసహస్రనామావళితో ఘనంగా పూజాధికాలు జరిగాయి. తొలుత వికాస తరంగిణి నర్సంపేట శాఖ వారి ఆధ్వర్యంలో శ్రీవిష్ణు సహస్రనామ పారాయణము ఘనంగా జరిగింది. అనంతరం ఉత్సవ మూర్తులకు పువ్వులతో మహిళలు భక్తులు పూజాధికాలు చేశారు. ఇందులో భాగంగా సమతా యాత్ర కలశముతో ద్వారాకాపేట గ్రామ పురవీధుల్లో బయలుదేరి శ్రీమతే రామానుజ నమః అనే మంత్రం చెప్పుకుంటూ ఇచ్చిన బియ్యపు గింజలను సేకరించి ఆలయ ప్రదిక్షణ చేసి శ్రీరామానుజ అష్టోత్తరము చెప్పుకొని పూజాధికాలు చేసి కలశములో బియ్యం నిక్షిప్తం చేశారు. అనంతరం ఆలయ అర్చకులు, శ్రీధరచార్యులు వేదాశీర్వాదము వికాస తరంగిణి శాఖ వారినందరిని ఘనంగా సన్మానించారు. చివరగా తీర్ధ ప్రసాద గోష్టి, మహా అన్నదానం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ గంధం నరేందర్‌గుప్త, సభ్యులు గోపగాని వెంకన్న, వేణు, కాసర్ల శ్రీనివాస్‌రెడ్డి, నంద్యాల సురేష్‌రెడ్డి, ఒరుగంటి ప్రభాకర్, గాండ్లోజు భాస్కర్, బూరుగు సాంబయ్య, గంట లక్ష్మణరెడ్డి, తదితరులు, గ్రామ ప్రజలు, మహిళ భక్తులు, వికాస తరంగిణి శాఖ బాధ్యులు పాల్గొన్నారు.

# నేరాలు-దారుణాలు

## మతి స్థిమితం లేని వ్యక్తిపై దాడికి పాల్పడిన వ్యక్తులపై కేసులు నమోదు

**పెనుబల్లి రూరల్, ఫిబ్రవరి 20, ప్రభాతవార్త**

మండల పరిధిలోని వియం. బంజర్ సెంటర్లో మంగళవారం మధ్యాహ్నం సమయంలో చిన్న పిల్లలను ఎత్తుకు పోతున్నారనే నెపంతో మతి స్థిమితం లేని ఒక పిచ్చి వ్యక్తిని కొంత మంది కలిసి పట్టుకుని కొడుతున్న విషయం తెలుసుకున్న వియం. బంజర్ ఎస్సై వెంకటేష్ ఘటనా స్థలికి చేరుకుని సదరు వ్యక్తిని పిచ్చివాడిగా గుర్తించి, ఆ వ్యక్తిని కొట్టిన వ్యక్తులపై చట్టపరమైన చర్యలు తీసుకుని వారిపై కేసులు నమోదు చేశారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ మండల పరిధిలోని ఎవరైనా అనుమానాస్పదంగా తిరిగినా, అపరిచిత వ్యక్తులు కనబడినా, అట్టి వారిని పోలీస్‌స్టేషన్‌కు అప్పగించాలని, లేదా డయల్ 100కు కాల్ చేయాలని సూచించారు. అంతే గాని ఎవరైనా చట్టాన్ని చేతుల్లోకి తీసుకుని అట్టి వారిని కొట్టి గాయపరిచినట్లయితే సదరు వ్యక్తులపై నాన్ బెయిలబుల్ కేసులు పెట్టి జైలుకు పంపడం జరుగుతుందని హెచ్చరించారు. మండల ప్రజలు అప్రమత్తంగా ఉంటూ పోలీస్‌లకు సహకరించాలని ఎస్సై విజ్ఞప్తి చేశారు.

## సెక్రటరీపై ఘర్షణకు దిగిన వ్యక్తిపై కేసు నమోదు

**పెనుబల్లి రూరల్, ఫిబ్రవరి 20, ప్రభాతవార్త**

మండల పరిధిలోని మండాలపాడు గ్రామపంచాయితీ సెక్రటరి కామిశెట్టి నరసింహారావుపై మండాలపాడు గ్రామానికి చెందిన తడికమళ్ళ మన్మధరావు అనే వ్యక్తి బూతులు తిడుతూ గొడవపడి విధులకు ఆటంకం కలిగించాడంటూ మంగళవారం పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. వివరాల్లోకి వెళితే... మల్టీపర్పస్ వర్కర్ అయిన మన్మధరావు తనను ఎందుకు పనిమానేయమంటున్నారు, ఈ ఊరి మాది, మేము చెప్పినట్లు వినాలి అంటూ సోమవారం పంచాయితీ సెక్రటరీపై దుర్భషలాడి, ఆఫీస్ ముందు పార్క్ చేసిన సెక్రటరీకు చెందిన యాక్టీవా స్కూటీని కింద పడేసి డ్యామేజి చేశాడని, కొంత మంది చెప్పినా వారి మాట లెక్కచేయకుండా సెక్రటరీను దుర్భషలాడి చంపేస్తానంటూ బెదిరించాడని సదరు సెక్రటరీ ఈ విషయాన్ని తన ఉన్నతాధికారులకు తెలియపరిచి మంగళవారం స్థానిక పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా తడికమళ్ళ మన్మధరావుపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీస్‌లు తెలిపారు.

## జిల్లా కోర్టులో ఇద్దరికి శిక్ష ఖరారు

**కొత్తగూడెం లీగల్, ఫిబ్రవరి 20 - ప్రభాతవార్త:**

జిల్లా ప్రధాన న్యాయమూర్తి పాటిల్ వసంత్ మెజిస్ట్రేట్ కోర్టులో వేసిన శిక్షను తగ్గిస్తూ తీర్పు చెప్పారు. కేసు వివరాలు ఇలా ఉన్నాయి... జూలూరుపాడు మండలం పంతులుతండాకు చెందిన గుగులోత్ బుజ్జి తన భర్త కిషన్ ఆపరేషన్ చేయించుకొని ఇంట్లోనే ఉంటున్నారని, అదే గ్రామంలోని తన బావ గుగులోత్ శంకర్, అతని కుమారుడు ప్రసాద్‌లు పొలం విషయంలో తగాదా పడుతున్నారు. అయితే తాను ఇంట్లో లేని సమయంలో తన భర్తపై కర్రలతో దాడి చేసి తన కుమారుడు పవన్‌కల్యాణ్ అడ్డుకోగా ఇద్దరిని చితకబాదారని, తన భర్తకు తీవ్ర గాయాలు కావడంతో కొత్తగూడెం ప్రభుత్వ ఆస్పత్రికి తరలించామన్నారు. ఈ విషయమై అప్పటి ఎస్సై శ్రీనివాస్ కేసు నమోదు చేసి దర్యాప్తు అనంతరం కోర్టులో ఛార్జిషీట్ దాఖలు చేయగా 8 మంది సాక్షుల విచారణ అనంతరం ఒక్కొక్కరికి ఏడాది జైలుశిక్షతో పాటు రూ.500 జరిమానా విధిస్తూ తీర్పు చెప్పారు.

## మద్యం మత్తులో వ్యక్తి మృతి

**కొత్తగూడెం క్రైం, ఫిబ్రవరి 20 - ప్రభాతవార్త:**

మద్యానికి బానిసైన బాలాజీ అనే వ్యక్తి ఇంట్లోనే మద్యం మత్తులో కిందపడి మరణించిన సంఘటన రామవరంలోని ప్రశాంతినగర్ కాలనీ పోషమ్మగుడి ప్రాంతంలో మంగళవారం చోటు చేసుకుంది. ఇందుకు సంబంధించి రామవరం టూటౌన్ పోలీసులు, కుటుంబ సభ్యుల కథనం ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి... కొత్తగూడెం పట్టణ పరిధి రామవరంలోని ప్రశాంతినగర్ కాలనీ పోషమ్మగుడి సమీపంలో నివాసం ఉంటున్న బెల్లంకొండ బాలాజీ (40) మద్యం మత్తులో ఇంట్లో మరణించినట్లు పేర్కొన్నారు. నిత్యం మద్యానికి బానిస కావడంతో భార్యాపిల్లలతో సహా గత కొన్ని నెలల క్రితం పుట్టింటికి వెళ్లిందని, అయినా మద్యం తాగడం ఆపకపోగా ఎక్కువైందని తెలిపారు. రోజులాగే మద్యం తాగి ఇంటికి చేరుకున్న బాలాజీ మద్యం మత్తులో కిందపడి మరణించిన సంఘటన స్థానికులు అతిని అన్నకు తెలిజేశారు. అక్కడికి చేరుకున్న పోలీసులు పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వ అస్పత్రికి తరలించారు. రామవరం నెహ్రూబస్తీలో ఉన్న అన్న బిందుతో పాటు నివాసం ఉండే బాలాజీ గత కొంత కాలంగా వివాహం అయిన తర్వాత ప్రశాంతనగర్ కాలనీలో నివాసం ఉంటున్నాడు. బాలాజీకి భార్య, ఇద్దరు పిల్లలు ఉన్నారు ఈ విషయమై బాలాజీ అన్న బెల్లంకొండ బిందు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.




# 10వ తరగతి పరీక్ష కేంద్రం ఏర్పాటు చేయాలి

**-దుమ్ముగూడెం హై స్కూల్‌లో పరీక్ష కేంద్రాన్ని పెట్టి పరీక్షలు నిర్వహించాలి**

**-దుమ్ముగూడెం గ్రామస్తుల మొర**

*దుమ్ముగూడెం, ప్రభాతవార్త :*

ఎన్నో సంవత్సరాలుగా అనేక మంది విద్యార్థులను ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్ది ఎంతో పేరు ప్రతిష్టలు పొందిన దుమ్ముగూడెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పరీక్షా కేంద్రాన్ని ఎత్తివేయడం అన్యాయమని గ్రామస్తులు మొర పెట్టుకుంటున్నారు. వివరాలలోకి వెళితే .. దుమ్ముగూడెం గ్రామంలో ఉన్న జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలోని 10వ తరగతి పరీక్షా కేంద్రాన్ని విద్యాశాఖ అధికారులు ఎత్తివేశారు. ఉమ్మడి ఖమ్మం జిల్లాలోనే ఎంతో పేరు ప్రసిద్దిగాంచిన దుమ్ముగూడెం జడ్పీహైస్కూల్‌లో పరీక్షా కేంద్రాన్ని ఎత్తివేయడం దారుణమని, తక్షణమే సంబంధిత అధికారులు స్పందించి పరీక్షా కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని మంగళవారం దుమ్ముగూడెం గ్రామస్తులు, విద్యార్థుల తల్లిదండ్రులు, హై స్కూల్ హెచ్.ఎం



ఏ.వీ.రామారావుకు వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా గ్రామస్తులు మాట్లాడుతూ .. దుమ్ముగూడెం గ్రామంలోని 10వ తరగతి పరీక్షలు నిర్వహించేందుకు అన్ని సౌకర్యాలు అందుబాటులో ఉన్నాయని, మండలానికే పెద్దదైన పోస్టాఫీసు, దుమ్ముగూడెం పోలీసు స్టేషన్ దగ్గరలో ఉన్నాయని, శాంతి భద్రతలకు ఎటువంటి ఇబ్బందులు కలగవని, పరీక్షలు నిర్వహించేందుకు అధికారులకు కానీ, పరీక్షలు అనంతరం విద్యార్థులు రాసిన ప్రశ్నాపత్రాలను, పోస్టు ద్వారా పంపుటకు పోస్టాఫీసు అందుబాటులో ఉందని, అంత సౌకర్యాలు కలిగిన గ్రామంలో పరీక్షా కేంద్రాన్ని ఎత్తి వేయడం అన్యాయమని వారు దుయ్యబట్టారు. 40 సంవత్సరాలుగా దుమ్ముగూడెం జడ్పీహైస్కూల్‌లో 10వ తరగతి పరీక్షలు ఆ పాఠశాలలో నిర్వహిస్తున్నారని చిన్న చిన్న సాకులతో ఉన్నతాధికారులను తప్పుదోవ పట్టించి పరీక్షా కేంద్రాన్ని ఎత్తివేయడం అధికారుల అలసత్వానికి నిదర్శనమని వారు దుయ్యబట్టారు. 10వ తరగతి పరీక్షలు నిర్వహించేందుకు ప్రభుత్వం జంబ్లింగ్ విధానాన్ని ప్రవేశపెట్టిందని, దుమ్ముగూడెం మండలంలోని వేరే పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు జంబ్లింగ్ విధానం ద్వారా పరీక్షలు నిర్వహించవచ్చునని వారు గుర్తుచేశారు. ఏది ఏమైనా ఈ సారి 10వ తరగతి పరీక్షా కేంద్రాన్ని విద్యాశాఖ ఉన్నతాధికారులు దుమ్ముగూడెం హై స్కూల్‌లో నిర్వహించే విధంగా చర్యలు చేపట్టాలని వారు విజ్ఞప్తి చేస్తున్నారు. ఈ సందర్భంగా గ్రామస్తుల సంతకాలతో కూడిన వినతిపత్రాన్ని పాఠశాల హెచ్.ఎంకు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎంసీ సభ్యులు మునలి రాంబాబు, షేక్ హుస్సేన్‌అహ్మద్, సరిత, నక్కా సత్యనారాయణ, కొత్తూరి సీతారామారావు, బైరెడ్డి సతీష్, బిలకుర్తి నగేష్‌కన్నా, నర్సింహారావు, ఆదిలక్ష్మి, ముత్యాలమ్మ, సరస్వతి తదితర గ్రామస్తులు పాల్గొన్నారు.

## వ్యాధిగ్రస్తురాలికి రక్తదానం చేసిన భాను

*భద్రాచలంటౌన్, ప్రభాతవార్త :*



భద్రాచలం పట్టణంలోని ఓ ప్రైవేటు ఆసుపత్రిలో రక్తకణాలు తగ్గి చికిత్స పొందుతున్న మల్లేశ్వరి అనే వ్యాధిగ్రస్తురాలికి అత్యవసరంగా రక్తం ఎక్కించాలని వైద్యులు కుటుంబసభ్యులకు సూచించడంతో కుటుంబసభ్యులు బీసీయం బ్లడ్ డోనర్స్ క్లబ్ సభ్యులను ఆశ్రయించారు. దీంతో వెంటనే స్పందించిన బీఆర్ఎస్ యూత్ ట్రెజరర్ మాచినేని భానుప్రకాష్ ఓ పాజిటివ్ రక్తాన్ని దానం చేసి మానవత్వాన్ని చాటుకున్నాడు. అడిగిన వెంటనే రక్తదానంపై చేసిన భానుకు వ్యాధిగ్రస్తురాలి కుటుంబసభ్యులు, బీసీయం బ్లడ్ డోనర్స్ క్లబ్ సభ్యులు కృతజ్ఞతలు తెలియజేశారు.

## కార్మికుల జీతాలు జమ చేయాలి

*బూర్గంపహాడ్, ప్రభాతవార్త :*



బూర్గంపహాడ్ గ్రామపంచాయతీ కార్మికులు బ్యాంకు ఖాతాల్లో జీతాలు జమకాకపోవడంతో మేజర్ గ్రామపంచాయతీలో ఉండబడిన జీతాలు తీసుకున్న లబ్దిదారులైన స్వీపర్లు పంచాయతీలో పనిచేసే ఇతర సిబ్బంది కళ్ల కాయలు కాచేలా ఎదురుచూస్తున్నారని సీపీఐ(ఎం.ఎల్) న్యూడెమోక్రసీ నాయకుడు డీ.పున్నంచంద్ అన్నారు. మంగళవారం ఆ పార్టీ నాయకుల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ .. ప్రతి నెల 5వ తేదీలోపు జమ అయ్యే డబ్బులు నెలలు గడుస్తున్నా జమ కాకపోవడంతో పంచాయతీ స్వీపర్లు నిరాశ నిస్పృహలతో ఉన్నారని, జీతాలు నేటికి 20వ తారీఖు వచ్చిన జమ కాకపోవడంతో అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు జీతమే జీవనాధారమైన కార్మికుల పరిస్థితి అత్యంత దయనీయంగా ఉందన్నారు. కార్మికుల ఇబ్బందులు దృష్టిలో ఉంచుకుని గ్రామపంచాయతీ స్పెషల్ ఆఫీసర్లు, పంచాయతీ కార్యదర్శి, కార్మికుల జీతాలపై దృష్టి సారించాలని కోరారు.

## శ్రీదాసాంజనేయస్వామి వారి ఆలయంలో భీష్మఏకాదశి పూజలు

*దుమ్ముగూడెం, ప్రభాతవార్త :*

దుమ్ముగూడెం మండలం లక్ష్మీనగరం గ్రామంలో వెలసి ఉన్న శ్రీదాసాంజనేయ స్వామి వారి దేవాలయంలో భీష్మా ఏకాదశి సందర్భంగా మంగళవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్వామి వారి విగ్రహ ప్రతిష్ట మంగళవారంతో 25 వసంతాలు పూర్తి చేసుకున్న సందర్భంగా భీష్మా ఏకాదశి రోజునే ప్రతిష్టించిన సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ అర్చకుడు భీష్మాచార్యులు ఆధ్వర్యంలో ఉదయం సుప్రభాత సేవా కాలం, పంచ్ల రసాలతో అభిషేకాలు, ప్రత్యేక అలంకరణ, తమలపాకుల, సింధూర, అష్టోత్తర సహస్ర నామార్చన తదితర కార్యక్రమాలను శాస్త్రయుక్తంగా నిర్వహించారు. టీటీడీ హింధూ ధర్మ ప్రచార పరిషత్ ధర్మాచార్య స్థానిక కళాకారుడు పిలకా నాగేందర్‌రెడ్డిచే శ్రీరామరక్షా స్తోత్రం, హనుమాన్ చాలీసా పారాయణం, 11 పర్యాయాలు, శ్రీరామమంత్రం భజన కార్యక్రమాలు నిర్వహించారు. అనేకమంది భక్తులు స్వామి వారిని దర్శించుకుని పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అధ్యక్షుడు శిరపు వీరరాఘవరెడ్డి, పిలకా వెంకటరమణారెడ్డి, పాల సాయిరెడ్డి, వాకచర్ల లక్ష్మీ, పంపన బ్రహరాంబిక, లక్ష్మి, సరోజ, అనసూయ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా శ్రీస్వామి వారి భక్తులు తీర్థప్రసాదాలు స్వీకరించారు.

## శ్రీముత్యాలమ్మవారికి ప్రత్యేక పూజలు

*దుమ్ముగూడెం, ప్రభాతవార్త :*



దుమ్ముగూడెం గ్రామంలో తరతరాలుగా వెలసి ఉన్న గ్రామదేవత శ్రీముత్యాలమ్మ అమ్మవారికి మంగళవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఉదయం అమ్మవారికి నూతన పట్టువస్త్రాలు, పూలమాలలతో అలంకరించి ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. చుట్టుపక్కల గ్రామాలకు చెందిన భక్తులు అధిక సంఖ్యలో అమ్మవారిని దర్శించుకుని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. అనంతరం దేవాలయ ప్రాంగణంలో నిర్వహించిన అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ అధ్యక్షుడు చుక్కా గణేష్‌రెడ్డి, ఆలయ కమిటీ సభ్యులు, పలువురు గ్రామపెద్దలు, భక్తులు, తదితరులు పాల్గొన్నారు.

## వల్బాపూర్ పాఠశాల హెడ్మాస్టర్ గంగాధర్ మృతి బాధాకరం

**-ఉపాధ్యాయ బృందం**

*ఎల్కతుర్తి, ఫిబ్రవరి20, ప్రభాతవార్త :*



ఎల్కతుర్తి మండలంలోని వల్బాపూర్ గ్రామ ప్రాథమిక పాఠశాలలో పనిచేస్తున్న గంగాధర్ ప్రధానోపా ధ్యాయులు అనారోగ్యంతో మృతి చెందగా గ్రామస్తులు మాజీ సర్పంచ్ రజిత మృతి చెందిన విషయంపై ఆరా తీశారు. గంగాధర్ మృతి బాధాకరమని గ్రామస్తులు, విద్యార్థుల తల్లిదండ్రులు దిబ్బంధంలో మునిగారు. గంగాధర్ గోపాల్పూర్ అక్కన్నపేట్ పాఠశాలలో హెచ్ఎంగా విధులను నిర్వర్తించగా ప్రమోషన్‌గా ఈ మధ్య వల్బాపూర్ పాఠశాలకు వచ్చినట్లు ఉపాధ్యాయ వర్గాలు తెలియజేశారు. వారి మృతి పట్ల మండల పాఠశాలల సిబ్బంది, సీఆర్‌పి, యాజమాన్యం, అధ్యాపక బృందం దిగ్భ్రంతిలో మునిగారు.

## ఇసుక టిప్పర్ సీజ్

*భీమదేవరపల్లి, ఫిబ్రవరి20, ప్రభాతవార్త :*

అక్రమంగా తరలిస్తున్న ఇసుక టిప్పర్లు వంగర ఎస్సై వెంకటేశ్వర్లు సీజ్ చేశారు. మంగళవారం వంగర ఎస్ఐ వెంకటేశ్వర్లు తెలిపిన వివరాల ప్రకారం ముల్కనూర్ గ్రామానికి చెందిన కంది రాకేష్‌కు చెందిన టీఎస్ 12 యుడి 8343 నంబర్ గల టిప్పర్ అక్రమంగా ఏ విధమైన ప్రభుత్వ అనుమతులు లేకుండా దొంగతనంగా అక్రమ తీసుకు రవాణా చేస్తుండడంతో మంగళవారం ఉదయం ఏడు గంటలకు పట్టుకుని డ్రైవర్ దారంగుల శ్రీకాంత్‌పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేయడం జరిగిందని తెలిపారు.

## జాతరలో ఉచిత వైద్య శిబిరం

*ఆత్మకూరు, ఫిబ్రవరి 20, ప్రభాతవార్త*

మండలంలోని అగ్రంపహాడ్ సమ్మక్క-సారలమ్మ జాతరలో ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటి ఆధ్వర్యంలో మంగళవారం ఉచిత వైద్య శిబిరాన్ని పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్‌రెడ్డి ప్రారంభించారు. అనంతరం ప్రకాష్‌రెడ్డి మాట్లాడుతూ ఆపదలో ఉన్న వారిని రక్తం అందించి ప్రాణాలు కాపాడడంతో పాటు, అవసరమైన సందర్భాల్లో ఉచిత వైద్య సేవలు చేయడంలో రెడ్‌క్రాస్ సొసైటి ముందు వరుసలో ఉంటుందని కొనియాడారు. అలాగే రెడ్ క్రాస్ సొసైటి చైర్మన్ పెసరు విజయచందర్ మాట్లాడుతూ రెడ్ క్రాస్ సొసైటి ప్రజలకు అనేక సేవా కార్యక్రమాలను విజయవంతం చేయడంలో సొసైటి సభ్యులు, సిబ్బంది అంకితభావంతో పనిచేయడంతోనే సాధ్యమైందని చెప్పారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ సిక్తాపట్నాయక్, వైస్ చైర్మన్ పెద్ది వెంకటనారాయణగౌడ్, కోశాధికారి బొమ్మగాని పాపిరెడ్డి, రాష్ట్ర పాలక వర్గ సభ్యులు శ్రీనివాస్‌రావు, జిల్లా పాలకవర్గ సభ్యులు వేణుగోపాల్, సంధ్యారాణి, మండల అధికారులు పాల్గొన్నారు.

## అగ్రంపాడ్ జాతర ఏర్పాట్లను పరిశీలించిన కలెక్టర్

*ఆత్మకూరు, ఫిబ్రవరి 20, ప్రభాతవార్త*

ఆత్మకూరు మండలంలోని అగ్రంపాడ్ సమ్మక్క సారలమ్మ జాతర ఏర్పాట్లను కలెక్టర్ సిక్తాపట్నాయక్ మంగళవారం పరిశీలించారు. జాతరకు వచ్చే భక్తుల కోసం ఏర్పాటు చేసిన స్నాన ఘట్టాలను, పబ్లిక్ టాయిలెట్స్ పనులను పరిశీలించారు. అదేవిధంగా వెహికల్ పార్కింగ్ ప్రదేశాలను పరిశీలించి పోలీస్ శాఖ వారికి తగు ఏర్పాట్లు చేయవల్సిందిగా ఆదేశించారు. జాతరలో పూర్తి కాబడిన పనులను వివిధ శాఖలతో సమీక్షించారు. రెడ్ క్రాస్ హన్మకొండ జాతరలో ఏర్పాటు చేసిన వైద్య శిబిరాన్ని ఎమ్మెల్యేతో పాటు కలెక్టర్ సందర్శించారు. పరకాల ఆర్డీవో శ్రీనివాస్, ఏసీపీ కిషోర్‌కుమార్, ఎంపిడివో శ్రీనివాస్‌రెడ్డి, తహసీల్దార్ జగన్మోహన్‌రెడ్డి, ఆత్మకూరు సిఐ సంతోష్, ఈవో శేషగిరి పంచాయతీరాజ్ డీఈ లింగారెడ్డి ఎస్ఆర్ఎస్పీ డీ వేణుగోపాల్, ఎలక్ట్రిసిటీ ఏఈ రవికుమార్, ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ సతీష్, ఏపీవో రాజిరెడ్డి, పంచాయతీ కార్యదర్శి బుచ్చిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# నీకు అలా అవుతుందని నాకు ఇలా అవుతుందని ఊహించలేదు

## - మూడున్నర దశాబ్దాల నేపథ్యంలో కలుసుకున్న రాయల, జక్కంపూడి





*తల్లాడ, ఫిబ్రవరి 20, ప్రభాతవార్త*

ఒకప్పటి మిత్రులు మూడున్నర దశాబ్దాల అనంతరం ఒకరు పదవిని కోల్పోయి, మరొకరు అనారోగ్యంతో కలుసుకున్న సంఘటన మంగళవారం బిల్లుపాడులో జరిగింది. రాజకీయాల్లో శాశ్వత మిత్రులు, శాశ్వత శత్రువులు ఉండరనేది తెలిసిన విషయమే. తెలుగుదేశం పార్టీ ఆవిర్భవించాక మండల వ్యవస్థను 1987లో టిడిపి వ్యవస్థాపక అధ్యక్షుడు ఎన్టీ రామారావు తీసుకొచ్చాక ఆనాడు టిడిపిలో మిట్టపల్లికి చెందిన రాయల శేషగిరిరావు, బిల్లుపాడుకు చెందిన జక్కంపూడి కృష్ణమూర్తి ఒక వెలుగు వెలగడమేగాక ఇద్దరు మంచి స్నేహితులే. మండల వ్యవస్థ అమలయ్యాక రాయల శేషగిరిరావు ఎంపిపిగా పోటీ చేయగా మిట్టపల్లిలో జరిగిన ప్రచారంలో జక్కంపూడి కృష్ణమూర్తి, రాయల శేషగిరిరావులు తమ ప్రత్యర్థులను కర్రలతో కొట్టిన విషయం నేటికీ మర్చి పోలేని సంఘటన. మారిన పరిస్థితులకనుగుణంగా 1990 నుండి ఇద్దరు ఒకే పార్టీలో ఉంటూ ఆధిపత్యం కోసం ఇద్దరు ఆరాట పడటంతో పాటు ఆనాడు రాయల శేషగిరిరావు కోనేరు నాగేశ్వరరావు వైపు ఉండగా, జక్కంపూడి కృష్ణమూర్తి తుమ్మల నాగేశ్వరరావు వైపు కొమ్ము కాశారు. అనంతరం మారిన పరిస్థితుల నేపథ్యంలో శేషగిరిరావు నామ వైపు ఉండగా జక్కంపూడి మాత్రం తుమ్మల వైపే మొగ్గు చూపారు. మండల పరిషత్ ఎన్నికల సమయంలో దిరిశాల దాసూరావు స్వతంత్ర అభ్యర్థిగా రాయల శేషగిరిరావును ఓడించేందుకు పోటీచేశారు. దశాబ్దన్నర అనంతరం శేషగిరిరావు కుమారుడికి తన కుమార్తెను ఇచ్చి వివాహం చేసి వియ్యం అందుకున్నారు. 1990 సంవత్సరంలో మండల పరిషత్ కార్యాలయంలో రాయల శేషగిరిరావు, జక్కంపూడి కృష్ణమూర్తిలు ఆవేశంతో మాట్లాడిన పదాలకు తెలుగు డిక్షనరీలో కూడా అర్థం తెలియకపోవడంతో ఆనాడు వారిద్దరి భాష ఏ స్థాయిలో వాడారో అర్థమవుతోంది. ఏది ఏమైనా మూడున్నర దశాబ్దాల అనంతరం శేషగిరిరావు డిసిఎంఎస్ చైర్మన్‌గా ఎంపిక కాగా, జక్కంపూడి కృష్ణమూర్తి జిల్లా స్థాయి నాయకులుగా కొనసాగుతుండగా ఇటీవల శేషగిరిరావు సహకార బ్యాంక్‌లో ఋణం తీసుకుని సకాలంలో చెల్లించ నందుకు ఆ శాఖ అధికారులు తొలగించగా, వరంగల్ ట్రిబ్యునల్ కోర్టులో అనుకూలంగా తీర్పు వచ్చింది. ఇటీవల జక్కంపూడి కృష్ణమూర్తి అనారోగ్యానికి గురి కాగా, రాయల శేషగిరిరావు మంగళవారం జక్కంపూడి ఇంటికి పరామర్శించ డానికి వెళ్ళగా ఒకరు నీకు అలా అయిందేమిటని అనగా మరొకరు నీకు ఇలా వస్తుందని ఊహిం చలేదని ఇద్దరు అప్యాయంగా మాట్లాడుకుని అలింగనం చేసుకునే వరకు వచ్చింది. ఈ సందర్భంగా నాయకులు ఈ విధంగా కలవడం శుభపరిణామమే అయినా ఇద్దరి మధ్య బేధాభిప్రాయాలు రావడానికి గల కారణాలను ఇద్దరు చర్చించుకుంటున్నట్లు తెలిసింది. ఏది ఏమైనా జక్కంపూడి, రాయల కలయిక జిల్లా స్థాయిలో చర్చనీయాంశంగా మారిందనడంతో సందేహం లేదు.

## సీసీ రోడ్డుకు శంకుస్థాపన

*మధిరరూరల్, ప్రభాతవార్త:*

మధిర మండలంలోని మాటూరుపేట గ్రామంలో డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క చొరవతో మంజూరైన సీసీ రోడ్డు నిర్మాణానికి మంగళవారం శంకుస్థాపన చేశారు. సీసీ రోడ్డు మంజూరు చేయించిన భట్టి విక్రమార్కకు గ్రామస్థులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షుడు సూరంశెట్టి కిషోర్, నాయకులు మాదాల రామారావు, నెల్లూరు రవి, మాదల రాంబాబు, తల్లపురెడినడ నాగిరెడ్డి, కృష్ణారెడ్డి, చిలివేరు బుచ్చిరామయ్య, నిడమనూరి వంశీ, చావా వేణు, కోటయ్య, మాదల నర్సింహారావు, చావలి రామరాజు, లంకా రామారావు, శీలం దురానగరెడ్డి, పంతంగి శ్రీనివాసరావు, కొర్లగంటి మాధవరావు, శాంతయ్య, ధనిశెట్టి భాస్కర్, రాజేంద్ర, వంగర భద్రయ్య, తోట రామకృష్ణ,



గొర్రెముచ్చు విజయరావు, శ్రీను, జాను, బాబూరావు, పుట్టా పుల్లారావు పాల్గొన్నారు.


# పార్టీ అవకాశం ఇస్తే పోటీకి సిద్ధం: డాక్టర్ శంకర్ నాయక్

*పినపాక, ఫిబ్రవరి 20, ప్రభాతవార్త*

రాబోయే సార్వత్రిక ఎన్నికల్లో మహాబూబాబాద్ పార్లమెంట్ సభ్యునిగా కాంగ్రెస్ పార్టీ అవకాశమిస్తే పోటీకి సిద్ధంగా ఉన్నానని, మహాబూబాబాద్ పార్లమెంట్ ప్రజలకు సేవ చేసి రుణం తీర్చుకుంటానని కాంగ్రెస్ జిల్లా నాయకులు డాక్టర్ శంకర్ నాయక్ అన్నారు. కాంగ్రెస్ మండలాధ్యక్షులు గొడిశాల రామనాథంను మంగళవారం పార్టీ కార్యాలయంలో కలిశారు. పార్టీ కార్యాలయంలో జరిగిన సమావేశంలో రామనాథం మాట్లాడుతూ 2024లో బిఆర్ఎస్ పార్టీ పూర్తిగా అంతరించిపోతుందని తెలిపారు. రాహుల్ గాంధీని ప్రధానమంత్రిని చేయడమే లక్ష్యంగా పార్లమెంట్ ఎన్నికల్లో యువకుడు, వైద్యుడు శంకర్ నాయక్‌కు అవకాశం ఇస్తే అభివృద్ధి చేస్తారని తెలిపారు. భవిష్యత్‌లో బిజెపి, బిఆర్ఎస్ పార్టీలు కలిసి పని చేసిన మహాబూబాబాద్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ గెలుచుకుంటుందన్నారు. డాక్టర్ శంకర్ నాయక్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సాధనలో ఉద్యమకారుడిగా, వైద్యునిగా సుమపరిచుతుడినని ఎంతోమంది ప్రజలకు ఎన్నో ఉచిత హెల్త్ క్యాంపులు నిర్వహించి వైద్య సేవలు అందించానని తెలిపారు. ప్రజాసేవకు తన జీవితం అంకితం చేశానని అన్నారు. కాంగ్రెస్ పార్టీ అధిష్టానం మహాబూబాబాద్ పార్లమెంట్ సభ్యునిగా తనకు అవకాశం ఇస్తే ప్రాంత అభివృద్ధి చేయడానికి తాను సిద్ధంగా ఉన్నానని తెలిపారు కేసిఆర్ ప్రభుత్వాన్ని వ్యతిరేకించిన వారిలో తాను ఉన్నానని మండలంలో బిటిపిఎస్ నిర్మాణం జరిగితే ఎన్నో అనార్థాలు జరుగుతాయని, మాజీ ముఖ్యమంత్రి కేసిఆర్‌కు తెలిపానని అన్నారు. 10 సంవత్సరాల కాలంలో బిఆర్ఎస్ ప్రభుత్వం రాష్ట్ర ప్రజలకు మభ్యపెట్టి ప్రజా ధనాన్ని లూటీ చేశారని నియంత కుటుంబ పాలన సాగించారని అన్నారు. పినపాక, మణుగూరు మండలాల పరిధిలో 1080 మెగావాట్లతో ప్రారంభమైన బిటిపిఎస్ తింటున్న బొగ్గు ఎక్కువని, విద్యుత్ ఉత్పత్తి మాత్రం తక్కువని ఆయన తెలిపారు. బిటిపిఎస్ నిర్మాణం వలన చుట్టు పక్కల ప్రాంతాల వాతావరణంలో కాలుష్యం పెరిగి వేడెక్కుతుందని, దీని వలన ఎన్నో అనర్థాలు జరుగుతున్నాయన్నారు. పోలవరం నిర్మాణం జరిగితే బిటిపిఎస్ మునగడం ఖాయమన్నారు. బిటిపిఎస్ నిర్మాణం రెండో కాళేశ్వరంలాంటిదని ఆరోపించారు. మాజీ ముఖ్యమంత్రి కేసిఆర్ డబ్బు కోసం ఎంతకైనా



దిగజారుతాడని తెలిపారు. బిజెపి తోక పట్టుకుని నడవడానికి బిఆర్ఎస్ ముందు ఉంటుందని తెలంగణ సెంటిమెంట్‌ను ఉపయోగించి ఉద్యమకారును రెచ్చగొడుతుందని అన్నారు బిటిపిఎస్, సింగరేణి, ఐటిసి సంస్థల్లో స్థానిక యువతకు ఉద్యోగాలు కల్పించలేదని ఆరోపించారు. ప్రజలు ఆలోచించి బిజెపి, బిఆర్ఎస్ పార్టీలను ఓడించి తరిమేయాలన్నారు. తనకు మహాబూబాబాద్ పార్లమెంట్ సభ్యునిగా అవకాశం ఇస్తే భద్రాచలం ప్రాంతాన్ని అభివృద్ధి చేయడానికి కృషి చేస్తానని తెలిపారు. నియోజకవర్గం పరిధిలోని ప్రజలు తనకు మద్దతు తెలిపి ఆశీర్వదించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండలాధ్యక్షుడు గొడిశాల రామనాథం, సత్యనారాయణ, జాడి రాంబాబు, స్వాతంత్ర్య రెడ్డి, భూపాలపట్నం మాజీ సర్పంచ్ కొరసా కృష్ణం రాజు, పినపాక మాజీ సర్పంచ్ నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.




## వేసవిలో మంచినీటి ఎద్దడి నివారణకు చర్యలు తీసుకోవాలి



*మధిరరూరల్, ఫిబ్రవరి 20, ప్రభాతవార్త:*

రానున్న వేసవిలో మంచినీటి ఎద్దడి నివారణకు చర్యలు తీసుకోవాలని ఎంపీపీ మెండెం లలిత అధికారులకు సూచించారు. మంగళవారం స్థానిక మండలపరిషత్ కార్యాలయంలో జరిగిన సమావేశంలో ఆమె మాట్లాడుతూ వేసవికాలం సమీపిస్తున్నందున గ్రామాల్లో మంచినీటి సమస్య తీవ్రంగా ఉంటుందని, ఎటువంటి సమస్య లేకుండా ప్రజలకు మిషన్ భగీరథ పథకం ద్వారా తాగునీటిని సరఫరా చేయాలన్నారు. ఇందుకోసం స్పెషల్ ఆఫీర్లు, సెక్రటరీలు, ఎంపీటీసీలు తగు చర్యలు తీసుకోవాలన్నారు. సర్పంచ్‌ల పదవీకాలం ముగియడంతో గ్రామాల్లో ముందస్తు ప్రణాళిక చేపట్టి మంచినీటిని సరఫరా చేయాలని కోరారు. ఈ సమావేశంలో ఎంపీడీవో బి.వెంకటేశ్వర్లు, పలుశాఖల అధికారులు, ఎంపీటీసీలు పాల్గొన్నారు.

## భట్టి విక్రమార్క చిత్రపటానికి క్షీరాభిషేకం



*మధిరరూరల్, ఫిబ్రవరి 20, ప్రభాతవార్త:*

మధిరలో మెజిస్ట్రేట్ కోర్టు నూతన భవనాల నిర్మాణానికి నిధులు మంజూరు చేసిన డిప్యూటీ సీఎం, మధిర ఎమ్మెల్యే మల్లు భట్టి విక్రమార్క చిత్రపటానికి కాంగ్రెస్ నాయకులు క్షీరాభిషేకం చేశారు. మంగళవారం పాత మెజిస్ట్రేట్ కోర్డు ఆవరణంలో భట్టి విక్రమార్క చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ మండల అధ్యక్షుడు సూరంశెట్టి కిషోర్ మాట్లాడుతూ కోర్టు భవనాలు శిథిలావస్థలో ఉన్నందున నూతన భవన సముదాయం కోసం రూ.24కోట్లు మంజూరు చేశారని పేర్కొన్నారు. అనంతరం నాయకులు, స్వీట్లు పంపిణీ చేశారు.

## కష్టపడి చదివి ఉన్నత శిఖరాలను అధిరోహించాలి

*మధిరరూరల్, ఫిబ్రవరి 20, ప్రభాతవార్త:*



విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క సతీమణి, అమ్మ ఫౌండేషన్ చైర్‌పర్సన్ మల్లు నందిని సూచించారు. మంగళవారం మండల పరిధిలోని కృష్ణాపురం గ్రామంలో ఉన్న ముదిగొండ సాంఘీక సంక్షేమ గురుకుల పాఠశాల, జూనియర్ కళాశాల విద్యార్థుల ఫెయిర్‌వల్‌డే, ప్రెషర్స్‌డే కార్యక్రమానికి నందిని ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా జ్యోతిప్రజల్వన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. డాక్టర్ బీఆర్.అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విద్యార్థులు కష్టపడి చదివి తల్లిదండ్రుల ఆశయాలను నెరవేర్చాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు సూరంశెట్టి కిషోర్, కర్నాటి రామారావు, మునుగోటి వెంకటేశ్వరరావు, దుంపా వెంకటేశ్వర్‌రెడ్డి, చక్రీ, డేవిడ్ తదితరులు పాలొనగన్నారు.

## రైతులు పండించిన పంటలకు గిట్టుబాటు ధర కల్పించాలి

*చంద్రుగొండ, ఫిబ్రవరి 20 - ప్రభాతవార్త:*

రైతులు పండించిన అన్ని రకాల పంటలకు ప్రభుత్వం గిట్టుబాటు ధరలు కల్పించాలని సీపీఎం అనుబంధ రైతు సంఘం మండల కార్యదర్శి పెద్దిన్ని వేణు డిమాండ్ చేశారు. ఈ మేరకు సంఘం ఆధ్వర్యంలో మంగళవారం ప్లకార్డులతో ప్రదర్శించారు. నల్ల చట్టాలను రద్దు చేస్తామని హామీ ఇచ్చిన మోడీ ప్రభుత్వం ఏడాది కాలం గడిచిన దాని ఊసే లేదని వేణు విమర్శించారు. మళ్లీ ఆందోళన చేపట్టిన రైతులపై ఢిల్లీలో దాడులు చేస్తూ కేంద్ర ప్రభుత్వం హక్కులను కాలరాస్తుందని ఆయన విమర్శించారు. ఈ కార్యక్రమంలో సంఘం నాయకులు రాయిరాజా, నాగుల్‌మీరా, అబ్దుల్ రెహమాన్, బత్తుల నాగేశ్వరరావు, విష్ణు, రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

## సేవాదళ్ రాష్ట్ర అధ్యక్షుడికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన నాయకులు




*చంద్రుగొండ/జూలూరుపాడు, ఫిబ్రవరి 20 - ప్రభాతవార్త:*

కాంగ్రెస్ పార్టీ సేవాదళ్ రాష్ట్ర అధ్యక్షుడు జితేందర్‌రెడ్డిని మంగళవారం సేవాదళ్ నాయకులు గాంధీభవన్‌లో మర్యాద పూర్వకంగా కలిసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా జితేందర్‌రెడ్డిని శాలువాలతో సత్కరించి బొకేలు అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సేవాదళ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కొదుమూరి దయాకర్‌రావు, జిల్లా కాంగ్రెస్ పార్టీ సేవాదళ్ ప్రధాన కార్యదర్శి కొదుమూరి కోటేశ్వరరావు, ఫజల్ బక్స్, చాపలమడుగు మనోహర్ తదితరులు పాల్గొన్నారు.

## మార్చి 31 లోపు అన్ని రకాల పన్నులు చెల్లించండి

*కొత్తగూడెం, ఫిబ్రవరి 20 - ప్రభాతవార్త:*

మున్సిపాలిటీ పరిధిలోని ప్రజలు, వ్యాపారస్తులు 2023-24 సంవత్సరానికి సంబంధించిన ఇంటి పన్నులు, నీటి పన్నులు, ట్రేడ్ లైసెన్సు ఫీజులు అన్ని పనులన్న మార్చి 31వ తేదీలోపు చెల్లించాలని మున్సిపల్ కమిషనర్ ఒక ప్రకటనలో తెలిపారు. మీ సేవా కేంద్రాల ద్వారా ఆన్‌లైన్‌లో చెల్లించవచ్చని, ఆస్తి పన్నులను బకాయిలతో సహా మార్చి 31వ తేదీలోపు చెల్లించాలని, లేనియెడల ఆస్తులు జప్తు చేయడం జరుగుతుందని, నీటి కనెక్షన్ తొలగించడం జరుగుతుందని అన్నారు.

## జేవీఆర్‌వోసీలో పర్యటించిన రష్యన్ కంపెనీ ప్రతినిధులు



*కొత్తగూడెం, ఫిబ్రవరి 20 - ప్రభాతవార్త:*

కొత్తగూడెం ఏరియాలోని జేవీఆర్‌వోసీలో మంగళవారం రష్యన్ మల్టీ నేషనల్ ఎనర్జీ కార్పోరేషన్ సంస్థ అయిన గప్రోమ్ సంస్థ ప్రతినిధులు సందర్శించారు. సత్తుపల్లి ఓసీని సందర్శించి ఓసీలలో ఉపయోగించే శావెల్స్, డంపర్స్ పనిచేసేందుకు వినియోగించే ఇంధనమైన డీజిల్‌కు బదులు ప్రత్యామ్నాయంగా లిక్విడఫైడ్ నాచురల్ గ్యాస్ (ఎల్ఎన్‌జీ)ని వినియోగించే అవకాశాన్ని అధ్యయనం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఏరియా జీఎం శాలెంరాజు, ఏరియా అధికారులు పాల్గొన్నారు.

## దివ్యాంగుడికి ట్రైసైకిల్ పంపిణీ

*కొత్తగూడెం, ఫిబ్రవరి 20 - ప్రభాతవార్త:*

రామవరం వన్నందాస్‌గడ్డలో ఉన్న దివ్యాంగుడు ఓదేలుకు మూడు చక్రాల సైకిల్‌ను కొంతమంది మిత్రులు కలిసి కృత్రిమ కాలు ఏర్పాటు చేయడంతో పాటు ఐఎన్‌టీయూసీ ఏరియా ఉపాధ్యక్షుడు ఎండీ రజాక్ చేతుల మీదుగా ట్రైసైకిల్‌ను అందించారు. ఈ కార్యక్రమంలో గురుమూర్తి, మల్లారపు కొమరయ్య, సత్తార్‌పాషా, శనిగరపు కుమార్, దాసరి అశోక్, ఎస్కే షమీం, రహీం, ఏడుకొండలు, శ్రీనివాస్, రామారావు, మిత్రులు, శ్రేయోభిలాషులు పాల్గొన్నారు.

## సీపీఐ నాయకుడు నరసింహా మరణం బాధాకరం



*జూలూరుపాడు, ఫిబ్రవరి 20 - ప్రభాతవార్త:*

సీపీఐ సీనియర్ నాయకుడు, రామచంద్రాపురం మాజీ సర్పంచ్ ఈసం నరసింహా మరణం బాధాకరమని సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు చంద్ర నరేంద్రకుమార్ అన్నారు. మంగళవారం ఈసం నరసింహా మృతదేహాన్ని సందర్శించి పూలమాల వేసి నివాళులర్పించారు. పార్టీ అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేసిన నాజియతీ గల నాయకుడిని కోల్పోవడం బాధాకరమని అన్నారు. గుండెపుడి పంచాయతీ సర్పంచ్‌గా మొట్టమొదటిగా గెలిచి పంచాయతీ అభివృద్ధి కోసం నిరంతరం శ్రమించాడని అన్నారు. నివాళులర్పించిన వారిలో గుండెపిన్ని వెంకటేశ్వర్లు, షేక్ నాగుల్‌మీరా, ఎల్లంకి మధు, చింత, స్వరాజ్‌రావు, చాంద్‌పాషా, సామేలు, పొన్నెకంటి వెంకటేశ్వర్లు, తూము కోటయ్య, రాములు ఉన్నారు.

## విద్యార్థులు చదువుల్లో రాణించాలి

### - ఎస్ఎఫ్ఐ టాలెంట్ టెస్టు ఎంతో ఉపయోగకరం



*జూలూరుపాడు, ఫిబ్రవరి 20 - ప్రభాతవార్త:*


విద్యార్థులు చదువుల్లో రాణించాలని ఎస్ఎఫ్ఐ జిల్లా మాజీ నాయకుడు యాసా నరేష్ అన్నారు. జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఈ నెల 19, 20 తేదీల్లో నిర్వహిస్తున్న మండల స్థాయి టాలెంట్ టెస్టుకు జూలూరుపాడు మండల వ్యాప్తంగా 200 మంది విద్యార్థులు హాజరయ్యారు. జూలూరుపాడు మండల కేంద్రంలోని ఉన్నత పాఠశాల, సెయింట్ ఆన్స్ పాఠశాల, వివిధ పాఠశాలల్లో టాలెంట్ టెస్టు జరిగింది. పదవ తరగతి భవిష్యత్తుకు తొలిమెట్టు అని, పదవ తరగతిలో మెరుగైన ఫలితాలు సాధించి ఉన్నత చదువుల్లో రాణించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జమ్మి యశ్వంత్, ఎస్ఎఫ్ఐ నాయకులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ ఎంపీ టికెట్‌ను బెల్లయ్యనాయక్‌కు ఇవ్వాలి



*కొత్తగూడెం, ఫిబ్రవరి 20 - ప్రభాతవార్త:*

కాంగ్రెస్ పార్టీ మహబూబాబాద్ ఎంపీ టికెట్‌ను కాంగ్రెస్ సీనియర్ నేత, తెలంగాణ ఉద్యమకారుడు బెల్లయ్య నాయక్‌కు ఇవ్వాలని ఎల్‌హెచ్‌పీఎస్ జిల్లా అధ్యక్షుడు బానోత్ రమేష్‌నాయక్ డిమాండ్ చేశారు. జిల్లా కేంద్రంలోని బస్టాండ్ సెంటర్‌లో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. కాంగ్రెస్ సీనియర్ నేత, ఏఐసీసీ ఆదివాసీ కాంగ్రెస్ వైస్ చైర్మన్, టీపీసీసీ ఆదివాసీ కాంగ్రెస్ చైర్మన్ డాక్టర్ బెల్లయ్య నాయక్‌కు ఎంపీ టికెట్ ఇస్తేనే కాంగ్రెస్‌పార్టీ గిరిజనులకు న్యాయం చేసినట్లు అవుతుందని, అసెంబ్లీ ఎన్నికల్లో గిరిజన 12 ఎస్టీ అసెంబ్లీ స్థానాల్లో కాంగ్రెస్ పార్టీ 10 స్థానాలు ఇచ్చిందని అన్నారు. ఈ సమావేశంలో లావుడ్యా రమేష్ నాయక్, బాలాజీ నాయక్, మంగీలాల్ నాయక్, మోహన్ నాయక్, ప్రసాద్ నాయక్‌లు పాల్గొన్నారు.




## పాఠశాలల వార్షిక పర్యవేక్షణలు




*కొత్తగూడెం ఎడ్యుకేషన్, ఫిబ్రవరి 20- ప్రభాతవార్త:*

కొత్తగూడెం మున్సిపాలిటీ పరిధిలోని రామవరం ప్రభుత్వ ఉన్నత పాఠశాల పరిధిలో ఉన్న ప్రభుత్వ పాఠశాలల వార్షిక పర్యవేక్షణలను ప్రారంభించినట్లు నోడల్ అధికారి డాక్టర్ ప్రభుదయాళ్ తెలిపారు. గతంలో కంటే భిన్నంగా అకాడమిక్ రంగాన్ని బలోపేతం చేసే క్రమంలో ఈ వార్షిక పర్యవేక్షణలను నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ప్రాథమిక విద్య దశలోనే విద్యా పునాదులు పటిష్టంగా గమనించబడితే తదుపరి దశలను విద్యార్థులు సునాయాసంగా అధిగమిస్తారని చెప్పారు.

## ఎల్టా డ్రామా పోటీల్లో కజీబీవీ విద్యార్థినుల ప్రతిభ



*కొత్తగూడెం ఎడ్యుకేషన్, ఫిబ్రవరి 20 - ప్రభాతవార్త:*

ఇంగ్లీష్ లాంగ్వేజ్ టీచర్స్ అసోసియేషన్ (ఎల్టా) ఆధ్వర్యంలో ఖమ్మం జిల్లా కల్లూరు మండలంలోని ఎన్ఎస్పీ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఆంగ్ల డ్రామా ఉమ్మడి జిల్లా పోటీలు జరిగాయి. ఉమ్మడి ఖమ్మం జిల్లా విజేతగా కేజీబీవీ అన్నపురెడ్డిపల్లి జట్టు ఎంపికైంది. ఈ డ్రామా జట్టు ఈ నెల 26వ తేదీన ఉమ్మడి ఖమ్మం జిల్లా తరపున రాష్ట్రస్థాయిలో పాల్గొంటుందని జిల్లా విద్యాశాఖాధికారి వెంకటేశ్వరచారీ తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా ఎల్టా అధ్యక్షుడు దస్తగిరి, ఆంగ్ల రీసోర్స్ పర్సన్‌లు మీరా హుస్సేన్, సైదులు, గైడ్ టీచర్ వాసం అరుణ విద్యార్థులను అభినందించారు.

## ఘనంగా అంతర్జాతీయ మాతృభాషా దినోత్సవం

*లక్ష్మీదేవిపల్లి, ఫిబ్రవరి 20 - ప్రభాతవార్త:*




మండలంలోని శ్రీనగర్‌కాలనీ పంచాయతీ ఇందిరానగర్‌కాలనీ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో ముందస్తు అంతర్జాతీయ మాతృభాషా దినోత్సవాన్ని నిర్వహించారు. హెచ్ఎం మేకల జ్యోతిరాణి ఆధ్వర్యంలో విద్యార్థులు తెలుగు అక్షరమాల 'అ, ఆ, ఇ, ఈ...' ఆకారంలో కూర్చున్నారు. అసలు అక్షరం యొక్క విలును, గొప్పతనాన్ని గురించి వివరించారు. 'అక్షరం' బాలలకు తొలిమెట్టు అని, బాలల భవితకు బంగారు బాట అని, అక్షరం జ్ఞానానికి మార్గం చూపుతుందని, మనకు గౌరవం రప్పిస్తుందని, అదొక సంగీత స్వరమని హెచ్ఎం విద్యార్థులకు వివరించారు.

# తూతూ మంత్రంగా ఎక్సైజ్ టాస్క్‌ఫోర్స్ దాడులు

**- సిండికేట్ వ్యాపారులకు ముందే సమాచారం చేరవేసిన అధికారులు**

**- ఆరోపించిన బీఎస్పీ పార్లమెంట్ ఇంచార్జి కామేష్**



పాల్వంచ, ఫిబ్రవరి 20 - (ప్రభాతవార్త): గత రెండు రోజులుగా పాల్వంచలో ఎక్సైజ్ టాస్క్‌ఫోర్స్ సిబ్బంది నిర్వహించిన దాడులు తూతూ మంత్రంగా జరిగాయని బహుజన్ సమాజ్ పార్టీ పార్లమెంట్ ఇంచార్జి యెర్రా కామేష్ ఆరోపించారు. మంగళవారం పార్టీ కార్యాలయంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ... పాల్వంచలో జరుగుతున్న మద్యం సిండికేట్ దందాపై జిల్లా అధికారులకు ఎన్నిసార్లు ఫిర్యాదులు చేసినా స్పందించకపోవడంతో ఎక్సైజ్ కమీషనర్‌కు ఫిర్యాదు చేయడం జరిగిందని అన్నారు. ఎక్సైజ్ టాస్క్‌ఫోర్స్ అధికారులు గతంలో ఫిర్యాదులు వస్తే స్థానిక ఎక్సైజ్ అధికారులకు సమాచారం ఇవ్వకుండా ఏకకాలంలో అన్ని షాపులపై ఒకేసారి దాడులు కొనసాగించే వారు కానీ ఈసారి ముందే మద్యం సిండికేట్ వ్యాపారులకు సమాచారం ఇవ్వడంతో మద్యం అమ్ముతున్న వ్యాపారులు రెండు రోజులు సిండికేట్ స్టాక్ పాయింట్లకు తాళాలు వేసుకున్నారని ఆరోపించారు. దాడులకు వచ్చిన అధికారులు కేవలం ఒక షాపు మాత్రమే జరిమానా విధించి చేతులు దులుపుకున్నారని విమర్శించారు. దాడులకు వచ్చిన అధికారులు పారదర్శకంగా వ్యవహరించి ఉంటే చాలా షాపుల్లో జరుగుతున్న అవినీతి, అక్రమాలు బయటకు వచ్చేయని పేర్కొన్నారు. సీఎం రేవంత్‌రెడ్డి ఎన్నికల సమయంలో రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిక ఇందిరమ్మ రాజ్యంలో బెల్టు షాపులు తొలగిస్తామని ఎన్నికల హామీ ఇచ్చారని, దాన్ని నిలబెట్టుకోవాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో జెట్టి ఆనంద్‌రావు, రంజిత్, ప్రవీణ్, సందీప్, హరికృష్ణ పాల్గొన్నారు.




## నూతనంగా బాధ్యతలు తీసుకున్న డీసీసీబీ చైర్మన్‌కు కొత్వాల సన్మానం



పాల్వంచ, ఫిబ్రవరి 20 - (ప్రభాతవార్త): నూతనంగా ఉమ్మడి ఖమ్మం జిల్లా కేంద్ర సహకార బ్యాంకు (డీసీసీబీ) చైర్మన్‌గా దొండపాటి వెంకటేశ్వరరావు బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఉమ్మడి ఖమ్మం జిల్లా కేంద్ర మార్కెటింగ్ సొసైటీ (డీసీఎంఎస్) చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు శుభాకాంక్షలు తెలిపారు. మంగళవారం మర్యాద పూర్వకంగా కలిసి శాలువ కప్పి సత్కరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా రైతు సమన్వయ సమితి మాజీ కన్వీనర్ నల్లమల్ల వెంకటేశ్వరరావు, బయ్యారం సొసైటీ చైర్మన్ మూల మధుకర్‌రెడ్డి, పాల్వంచ మాజీ జెడ్పీటీసీ యర్రంశెట్టి ముత్తయ్యలు పాల్గొన్నారు.

## కేటీపీఎస్ సీఈకి టీఆర్‌వీకేఎస్ క్యాలెండర్, డైరీ అందజేసిన నాయకులు



పాల్వంచ, ఫిబ్రవరి 20 - (ప్రభాతవార్త): తెలంగాణ రాష్ట్ర విద్యుత్ కార్మిక సంఘం టీఆర్‌వీకేఎస్ నూతన సంవత్సరం 2024 డైరీ, క్యాలెండర్‌ను 5,6 దశల సీఈ ప్రభాకర్‌రావు మంగళవారం రాష్ట్ర సీనియర్ వర్కింగ్ ప్రెసిడెంట్, జెన్కో కార్యదర్శి చారుగుండ్ల రమేష్ ఆధ్వర్యంలో అందజేశారు. ఈ సందర్భంగా రమేష్ మాట్లాడుతూ... కేటీపీఎస్ 5,6 దశలలో ఖాళీగా ఉన్న ఓఅండ్ఎం పోస్టులను భర్తీ చేయాలని, ఆర్టిజన్లు ప్రొబేషన్ కమెన్స్ మెంట్, కంప్లీషన్ చేయాలని కోరగా సీఈ సానుకూలంగా స్పందించారన్నారు. సమస్యల పరిష్కారం కోసం తగు నిర్ణయాలు తీసుకుంటామని చెప్పారన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఈలు వెంకటేశ్వర్లు, ధర్మారావు, కృష్ణ, శ్రీనివాసమూర్తి, సుభాని తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి ఉద్యోగికి బదిలీ తప్పనిసరి



నల్లబెల్లి, ఫిబ్రవరి 20, (ప్రభాతవార్త): ప్రతి ఉద్యోగికి ఒక చోట నుండి మరోచోటికి బదిలీ తప్పనిసరి అని నల్లబెల్లి జడ్పిటిసి జడ్పిఫ్లోర్‌లీడర్ పెద్ది స్వప్న సుదర్శన్‌రెడ్డి పేర్కొన్నారు. ఇటీవల నల్లబెల్లి మండలం ఎంపిడివోగా పనిచేసిన ఎన్.విజయకుమార్ బదిలీపై వెళ్లడంతో వీడ్కోల సమావేశాన్ని ఎంపిపి ఊడ్గుల సునిత ప్రవీణ్‌గౌడ్ అధ్యక్షతన మంగళవారం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న జడ్పిఫ్లోర్‌లీడర్ స్వప్న మాట్లాడుతూ ప్రతి ఉద్యోగికి బదిలీ అనేది తప్పనిసరి అన్న విషయం జగమెరిగిన సత్యం అని తాను పనిచేసే కార్యాలయంలో ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా తన కర్తవ్యాన్ని పారదర్శకంగా నిర్వర్తించినప్పుడు ఆ ఉద్యోగి చిరస్థాయిగా ప్రజల్లో నిలిచిపోతాడని ఆమె గుర్తు చేశారు. ఏ ఉద్యోగి అయినా తమ విధుల పట్ల ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఒడిదుడుకులను అధిరోహించి నిబంధనలకు అనుగుణంగా వ్యవహరిస్తే ఆ ఉద్యోగి ఎక్కడికి వెళ్లినా రాణించవచ్చని ఆమె గుర్తు చేశారు. అనంతరం ఎంపిడివో ఎన్.విజయకుమార్‌ను శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ రాజేష్, నూతన ఎంపిడివో జీ.నర్సింహరావు, మండల పంచాయతీ అధికారి కూచన ప్రకాష్, వైస్ ఎంపిపి గందె శ్రీలత శ్రీనివాస్‌గుప్తా, పిఏసిఎస్ చైర్మన్ చెట్టుపెల్లి మురళీధర్‌రావు, మాజీ ఎంపిపిలు కక్కెర్ల శ్రీనివాస్‌గౌడ్, బానోతు సారంగపాణి, నర్సంపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ సభ్యుడు పాలెపు రాజేశ్వర్‌రావు, ఆయా గ్రామాల సర్పంచ్‌లు తదితరులు పాల్గొన్నారు.

## ఏసీపీని కలిసిన కాంగ్రెస్ నాయకులు



నర్సంపేట, ఫిబ్రవరి 20 (ప్రభాతవార్త): నర్సంపేట ఏసీపీగా బాధ్యతలు స్వీకరించిన కిరణ్‌కుమార్‌ని, నర్సంపేట మున్సిపాలిటీ కమీషనర్‌గా నూతనంగా బాధ్యతలు స్వీకరించిన శ్రీనివాస్‌ని కాంగ్రెస్ పార్టీ పట్టణ నాయకులు, మర్యాదపూర్వకంగా కలిసి పూలబోకేను అందించి శుభాకాంక్షలు తెలియజేశారు. నర్సంపేట పట్టణ శాంతి భద్రతలు, అభివృద్ధిలో మా సహకారం మీకు ఎల్లవేళలా ఉంటుందని పట్టణ అధ్యక్షులు బత్తిని రాజేందర్, మున్సిపల్ ఫ్లోర్‌లీడర్ వేముల సాంబయ్య, కౌన్సిలర్ ఓర్సు అంజలి అధికారులతో అన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ ప్రధాన కార్యదర్శి మాదాసి రవి, పట్టణ మహిళా అధ్యక్షురాలు నూనె పద్మ, జిల్లా మైనార్టీ ఉపాధ్యక్షులు మసూద్‌బేగ్, పటట్టణ అధికార ప్రతినిధి గుంటి వీరప్రకాష్, మాజీ వార్డు నెంబర్లు మేరుగు సాంబయ్య, గాజుల రమేష్, పట్టణ ప్రచార కార్యదర్శి జన్ను మురళి, పట్టణ ఉపాధ్యక్షులు దూడల సాంబయ్య, కొలువుల వెంకటేశ్వర్లు, పట్టణ కార్యదర్శి నాంపల్లి వెంకన్న, పట్టణ ఓబీసీ కార్యదర్శి నాడెం నాగేశ్వర్, ఆడెపు రమా, ఇస్లావత్ పద్మబాయ్, బాణాల ప్రసన్న, అమల దేవి, లక్ష్మి, గునిగంటి సునీత, డివిజన్ అధ్యక్షులు లాకర్స్ రమేష్, 3వ డివిజన్ అధ్యక్షులు బీరం భరత్‌రెడ్డి, ఐదవ డివిజన్ అధ్యక్షులు పొన్నం నరసింహారెడ్డి, 8వ డివిజ్ అధ్యక్షులు గిరగాని రమేష్, అయూబ్‌ఖాన్, 13వ డివిజన్ ఇంచార్జి శ్రీరామోజు మురళి, బైరి మురళి, దేశీ సాయిపటేల్, అప్పల శ్రీకాంత్, కొప్పుల అశోక్, గుర్రం వెంకన్న, పాల్గొన్నారు.

## కమీషనర్‌ను కలిసిన స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు



నర్సంపేట, ఫిబ్రవరి 20, (ప్రభాతవార్త): నర్సంపేటకు నూతనంగా బదిలీపై వచ్చిన మున్సిపల్ కమీషనర్ శ్రీనివాస్‌ను స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు మంగళవారం మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛాన్ని అందించారు. ఈ సందర్భంగా ప్లాస్టిక్ నిషేధ కరపత్రాలతో స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు గిరగాని సుందర్శన్‌గౌడ్, కోట దేవిడ్, ఏ.రాజశేఖర్, కే.వెంకటాచారిలు ఆవిష్కరించారు. నర్సంపేటలోని రోడ్లపై ప్లెక్సీ బోర్డులు, వెంటనే తీసివేయించాలని, బస్టాండ్‌లో గల వాటర్ కూలర్ ఏటీఎమ్మ్‌లను వెంటనే రిపేర్ చేయించాలని, అనుమతి లేని లేఅవుట్ పర్మిషన్ లేని ప్లాట్స్‌ను, ఇండ్ల నిర్మాణాలను వెంటనే ఆపివేయాలని కోరారు.

## మేడారం జాతర ప్రత్యేక బస్సు డ్రైవర్లు, సిబ్బందికి పులిహోర పంపిణీ



పాల్వంచ అర్బన్, ఫిబ్రవరి 20 - (ప్రభాతవార్త): భక్తుల సౌకర్యార్థం పాల్వంచ బస్టాండ్ నుంచి ఆర్టీసీ తరపున 45 ప్రత్యేక బస్సులను ఏర్పాటు చేశారు. ఇందులో భాగంగా మధిర డిపో పరిధిలో డీఎం శంకర్ విధులు నిర్వహిస్తూ ఇక్కడి బస్సులను మెయింటినెన్స్ చేస్తున్నారు. విధి నిర్వహణలో ఉన్న బస్సు డ్రైవర్లు, సిబ్బందికి పాల్వంచ కృష్ణ ఫ్యాన్సీ స్టోర్స్ అధినేత పెరుమాళ్ల కృష్ణ, రమ దంపతులు వందమందికి పెరుగన్నం దద్దోజనం, పులిహోర, అరటివండ్లను వర్తక సంఘం ఆధ్వర్యంలో అందించారు. ఈ కార్యక్రమంలో మధిర డిపో మేనేజర్ శంకర్, వరనతక సంఘం కన్వీనర్ చలువాది ప్రకాష్, సామాజిక సేవా కార్యకర్త ఎడ్లపల్లి శ్రీనివాసరావు, కృష్ణా, సాంబయ్య, ఆర్టీసీ రిటైర్డ్ ఎస్ఎం ఇజ్రాయేల్, ఆర్టీసీ సిబ్బంది పాల్గొన్నారు.

## మేడారం భక్తులకు మాస్కులు పంపిణీ



పాల్వంచ అర్బన్, ఫిబ్రవరి 20 - (ప్రభాతవార్త): పాల్వంచ పట్టణ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మేడారం వెళ్లే భక్తులకు పాల్వంచ బస్టాండ్‌లో మాస్కులు పంపిణీ చేశారు. పట్టణ అధ్యక్షుడు నూకల రంగారావు ఆధ్వర్యంలో కొమ్మరాజు విజయ్, ఆవుల మధు, ఓబీసీ నాయకులు బాబుచారి, సాంబయ్య, లోగాని మురళి, హుస్సేన్ నాయక్, వేమా రాంబాబు, మైనార్టీ నాయకులు గౌస్, ఒఖ్లపల్లి రాంబాబు, తాలూరి సత్యనారాయణ, శిరసాని రమణల చేతుల మీదుగా వీటిని అందించారు.

# సీఎంఆర్ఎఫ్ సమస్య పరిష్కారానికి కృషి

**: ఎమ్మెల్యే కూనంనేని**

**- లబ్దిదారుల దరఖాస్తుల జాప్యంపై సీఎం సానుకూలంగా స్పందించాలి**



**కొత్తగూడెం, ఫిబ్రవరి 20 – ప్రభాతవార్త:** సీఎంరిలీఫ్ ఫండ్ ధరఖాస్తుల సమర్పణలో జరిగిన జాప్యంపై సీఎం సానుకూలంగా స్పందించి ప్రతీ లబ్దిదారుడికి రిలీఫ్ ఫండ్ మంజూరు చేయాలని కొత్తగూడెం నియోజకవర్గ ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు అన్నారు. మంగళవారం నియోజకవర్గ కేంద్రంలో లబ్దిదారుల నుంచి సీఎంరిలీఫ్‌ఫండ్ ధరఖాస్తులు స్వీకరించిన అనంతరం ఆయన మాట్లాడుతూ... రోగులు ఆస్పత్రి నుంచి డిశ్చార్జి అయిన తర్వాత ఆరు నెలలోపు రిలీఫ్‌ఫండ్ కోసం ధరఖాస్తు చేసుకోవాలనే నిబంధన ఉందని, చాలా మంది సకాలంలో ధరఖాస్తులు చేసుకున్నప్పటికీ ఎన్నికల కోడ్ దృష్ట్యా స్వీకరణ నిలిచిపోవడంతో ఆరు నెలల గడువు ముగిసిపోయిందని అన్నారు. ఒక్క కొత్తగూడెం నియోజకవర్గ పరిధిలోని సుమారు ఐదు వందల మందికి పైగా లబ్దిదారులు ఆరు నెలల నిబంధన మూలంగా నష్టపోయే పరిస్థితులు ఏర్పడ్డాయని, రాష్ట్ర వ్యాప్తంగా లక్షలాది మంది లబ్దిదారులకు ఈ సమస్య ఏర్పడిందని, దీనిపై సీఎం సానుకూలంగా స్పందించి ఆరునెలల నిబంధన తొలగించి ప్రతీ ధరఖాస్తును పరిగణలోకి తీసుకొని రిలీఫ్‌ఫండ్ మంజూరు చేయాలన్నారు.



## సద్గురు సేవాలాల్ ఆశయాలను నెరవేర్చాలి

**- ఎమ్మెల్యే జారె ఆదినారాయణ**

**చంద్రుగొండ, ఫిబ్రవరి 20 – ప్రభాతవార్త:** లంబాడ గిరిజనుల ఆరాధ్యదైవమైన శ్రీ సద్గురు సేవాలాల్ మహారాజ్ ఆశయాలు నెరవేర్చే దిశగా లంబాడాలు జీవనం సాగించాలని ఎమ్మెల్యే జారె ఆదినారాయణ అన్నారు. మండల కేంద్రం చంద్రుగొండలో మంగళవారం సేవాలాల్ జయంతి ఉత్సవం నియోజకవర్గస్థాయిలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే జారె మాట్లాడతూ... అనఇరన కులాల, మతాల సారంశం ఒక్కటేనన్నారు. ఆ మహనీయుడి ఆశయ సాధన కోసం లంబాడా గిరిజనులు కృషి చేయాలన్నారు. సేవాలాల్ జీవనం అన్ని వర్గాలకు ఆదర్శమన్నారు. తొలుత బస్టాండ్ సెంటర్ నుంచి ప్రధాన సెంటర్ మీదుగా ఉత్సవ వేదిక వరకు పెద్ద ఎత్తున మహిళలతో కలిసి ప్రదర్శన నిర్వహించారు. అనంతరం సేవాలాల్ చిత్రపటం ఎదుట పూజలు జరిపించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ బానోత్ పార్వతి, వైస్ ఎంపీపీ నరుకుళ్ల సత్యనారాయణ, భోజానయ నాయక్, మాజీ ఎంపీపీలు గుగులోత్ బాబు, గుగులోత్ మీన, వీరన్న నాయక్, బాబులాల్, మోహన్‌నాయక్, గుగులోత్ చందర్ పాల్గొన్నారు.

## తోగ్గూడెంలో మినీ మేడారం జాతర



**-నేడు గద్దెపైకి రానున్న సారలమ్మ**

**మణుగూరు, ప్రభాతవార్త, ఫిబ్రవరి 20 :** పినపాక నియోజకవర్గంలోని మణుగూరు మండలం తోగ్గూడెం మినీ మేడారం శ్రీసమ్మక్క సారలమ్మ జాతరను ఘనంగా నిర్వహిస్తున్నారు. ఈ నెల 24 వరకు జాతరను ఆలయ కమిటీ ఆధ్వర్యంలో జరపనున్నారు. మంగళవారం మండె మెలుగుతో జాతర ప్రారంభం కాగా 21న బుధవారం సారలమ్మను గద్దెలపైకి రానుంది. 22న గురువారం సమీప అడవిలోని రథం గుట్ట నుండి సమ్మక్క తల్లిని ఆలయం గద్దెల వద్దకు తీసుకురానున్నారు. 23న శుక్రవారం గద్దెలపై కొలువుదీరిన వన దేవతలు శ్రీ సమ్మక్క సారలమ్మలను భక్తులు దర్శించుకుని మొక్కులు తీర్చుకోనున్నారు. 24న శనివారం తిరిగి దేవతలు వన ప్రవేశం కార్యక్రమం నిర్వహించనున్నారు. మణుగూరు, పినపాక, అశ్వాపురం, బూర్గంపాడు, పాల్వంచ, భద్రాచలం, దుమ్ముగూడెం, చర్ల మండలాల నుండి జాతరకు భక్తులు అధిక సంఖ్యలో రానుండటంతో ఆలయ కమిటీ ఆధ్వర్యంలో సింగరేణి సంస్థ మణుగూరు ఏరియా వారి సహకారంతో భక్తులకు అవసరమైన ఏర్పాట్లు చేశారు. మణుగూరు డి ఎస్పీ రవీందర్‌రెడ్డి ఆధ్వ ర్యంలో పోలీసులు బందోబస్తు నిర్వహి స్తున్నారు. ఆలయ కమిటీ ఆధ్వర్యంలో జాతరకు అధికారులను, ప్రజాప్రతినిధులను ఆహ్వానించినట్లు తెలిపారు.

## ఆద్యంతం.. అమోఘం.. రామయ్య కళ్యాణం

**భద్రాచలంకల్చరల్, ప్రభాతవార్త :**



భద్రాచలం శ్రీసీతా రామచంద్రస్వామి వారి కళ్యాణం కన్నులపండుగగా సాగింది. ఉదయమే పవి త్ర గోదావరి నదీ తీరం నుండి తీర్ధపు బిందెలో మంగళవాయిద్యాలు, వేదమంత్రాలు నడుమ నదీ జలాలను తీసుకుని శ్రీస్వామి వారి మూలవరులకు, ఉత్సవమూర్తులకు అభిషేక కార్యక్రమం నిర్వహించారు. ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన పల్లకీలో భక్తుల జయ జయ ధ్వానాల నడుమ శ్రీస్వామి వారి ఉత్సవమూర్తులను బేడా మండపానికి తీసుకుని వచ్చి ఆశీనులను చేశారు. అర్చకస్వాములు ముందుగా శ్రీస్వామి వారి సహస్ర నామార్చన, తదుపరి క్షేత్ర మహాత్యాన్ని భక్తులకు వివరించారు. కళ్యాణతంతులో భాగంగా శ్రీస్వామి వారికి విశ్వక్సేనపూజ, పుణ్యాహవాచన, శ్రీస్వామి వారి, అమ్మవార్ల ప్రవరలు, యోత్రధారణ, కంకణధారణ, యజ్ఞోపవీతధారణ, మహాసంకల్పం, మంగళాష్టకాలు, చూర్ణీత, సుముహూర్తం, మాంగళ్యపూజ, మాంగళ్యధారణ, అక్షతారోపణ, వేదాశీర్వచనం, మంగళాశాసనంతో కళ్యాణతంతు ముగి సింది. కళ్యాణం జరుగుతున్నంత సేపు కళ్యాణంలో పాల్గొన్న దంపతులు కన్నులారా శ్రీసీతారామచంద్రస్వామి వార్లను చూస్తూ తరించిపోయారు. వేదపండితుల మంత్రోచ్చరణలకు తన్మయత్వంతో పులకరించిపోయారు. అనంతరం కళ్యాణంలో పాల్గొన్న దంపతులకు దేవస్థాన సిబ్బంది కళ్యాణలడ్డూ, శ్రీస్వామి వారి వస్త్రాలు, అక్షతలు పంపిణీ చేశారు.

## దేవస్థాన ధర్మకర్తల మండలి నియామకానికి నోటిఫికేషన్

**పాల్వంచ అర్బన్, ఫిబ్రవరి 20 – ప్రభాతవార్త:** మండలంలోని కేశవాపురం – జగన్నాథపురం గ్రామంలో వెలిసిన శ్రీ కనకదుర్గ దేవస్థానం పెద్దమ్మతల్లి అమ్మవారి ఆలయానికి దేవాదాయ ధర్మాదాయ శాఖ చట్టం 30/87 సవరించబడిన చట్టం 33/2007, తెలంగాణ ఆర్డినెన్స్ నంబర్ 3/2016ను అనుసరించి సెక్షన్ 15, ఉప సెక్షన్ (1)కి లోబడి వంశపారంపర్యం కాని ధర్మకర్తల మండలి నియమించబడును. ఆసకినత ఉన్న అభ్యర్థులు ధర్మకర్తగా నియామకం కోసం ధరఖాస్తులను సెక్షన్ 17లోని ఉప సెక్షన్ (3)ని అనుసరించి నిర్ణీత ప్రొఫార్మాలో ఫారం 2 వివరాలు పూరించి ఈ నోటిఫికేషన్ వెలువడిన తేదీ నుంచి 20 రోజుల్లోపు ఖమ్మం దేవాదాయ ధర్మాదాయ శాఖ కార్యాలయానికి పంపించాలని ఆ ప్రకటనలో పొందుపర్చారు.

**– ఈ నెల 24న ఛండీహోమం**

మండలంలోని పెద్దమ్మతల్లి ఆలయంలో పౌర్ణమిరోజున నిర్వహించే ఛండీహోమం శనివారం జరగనుందని, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొనాలని ఆలయ ఈవో రజినికుమారి తెలిపారు. ముందుగా భక్తులు ఈ ఛండీహోమంలో పాల్గొనేందుకు రూ.2516 చెల్లించి టికెట్ పొందాలని, గోత్రనామాలను నమోదు చేయించుకోవాలని తెలిపారు. మరింత సమాచారం కోసం 9866923261, 6303408458 నంబర్లకు సంప్రదించాలని తెలిపారు.

# అర్హులైన అందరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు చేరేలా చర్యలు చేపట్టాలి

**- జెడ్పీ సర్వసభ్య సమావేశంలో జెడ్పీ చైర్మన్ కంచర్ల**

**- పాల్గొన్న కలెక్టర్, ఎమ్మెల్యేలు**



**కొత్తగూడెం, ఫిబ్రవరి 20 – ప్రభాతవార్త:** జిల్లాలోని గిరిజనులు, గిరిజనేతరులలో అర్హులైన అందరికీ రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు చేరే విధంగా చర్యలు చేపట్టాలని జిల్లా పరిషత్ చైర్మన్ కంచర్ల చంద్రశేఖర్‌రావు అన్నారు. మంగళవారం జెడ్పీ కార్యాలయంలో వ్యవసాయం, వైద్య, విద్యాశాఖ, గ్రామీణ అభివృద్ధి శాఖ, జిల్లా స్త్రీ శిశు, వికలాంగుల సంక్షేమ శాఖలపై నిర్వహించిన సర్వసభ్య సమావేశంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఆరు గ్యారెంటీల పథకాలలో రెండు గ్యారెంటీలు అమలయ్యాయని, సర్వసభ్య సమావేశంలో చర్చించిన అంశాలపై లోతుగా విశ్లేషణ చేసి పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని జిల్లా అధికారులను కోరారు. తీసుకున్న చర్యలపై సభ్యులకు నివేదికల ప్రతులను అందజేయాలని పేర్కొన్నారు. కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు మాట్లాడుతూ... సభ్యులు లేవనెతినతన అంశాలపై జిల్లా కలెక్టర్, అధికారులు స్పందించి మాతాశిశు ఆస్పత్రి కొత్తగూడెం నిర్వహణపై ప్రత్యేక చర్యలు తీసుకోవాలని, ఆస్పత్రిలోనే బెడ్స్‌పై దుప్పట్లు విధిగా మార్చే విధంగా చర్యలు తీసుకోవాలని డీఎంహెచ్‌వోను కోరారు. ఆస్పత్రిలో సిబ్బంది కొరత లేకుండా చర్యలు తీసుకోవాలని అన్నారు. ప్రస్తుతం ఉన్న జెడ్పీ కార్యాలయం చాలా పాతబడిందని, నూతన జెడ్పీ కార్యాలయం విశాలంగా నిర్మించేందుకు ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపాలని కోరారు. జిల్లాలోని మారుమూల ప్రాంతాల్లో వైద్య సిబ్బంది అంకితభావంతో పనిచేసి ప్రజలకు మెరుగైన వైద్యం అందించాల్సిందిగా కోరారు. వచ్చే ఎండాకాలంలో గ్రామీణ ప్రజలకు మంచినీటి కొరత లేకుండా చర్యలు చేపట్టాలని మిషన్ భగీరథ అధికారులను కోరారు.



వైరా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్ మాట్లాడుతూ... జిల్లాలోని గిరిజనులు, గిరిజనేతరులు నిర్మించుకున్న ఇళ్లకు ప్రభుత్వం ఇంటి నంబర్లు కేటాయించాలని కోరారు. జిల్లాలో 1/70 యాక్ట అమలులో ఉన్నందున ఇల్లు నిర్మించుకొని ఉన్న వారికి ఇంటి నంబర్లు కేటాయించడం జరగలేదని కలెక్టర్ తెలిపారు. జిల్లాలోని అంగన్‌వాడీ కేంద్రాలు నిర్వహించుకున్న కొన్ని భవనాలు శిధిలావస్తకు చేరాయని, వాటికి రిపేర్లు , వీలున్న చోట నూతన భవనాలు నిర్మించుటకు ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపాల్సిందిగా కోరారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ... సమావేశంలో లేవనెత్తిన సమస్యలకు పూర్తి విధంగా సమాచారం ఇవ్వలేకపోయామని, అధికారుల బదిలీల వల్ల వీలుపడలేదని, వచ్చే సమావేశం కల్లా అన్ని సమస్యలు పరిష్కరిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో భద్రాచలం ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావ్, డీఆర్‌డీవో విద్యాచందన, జెడ్పీటీసీలు, ఎంపీపీలు, అధికారులు పాల్గొన్నారు.

# వి.వెంకటాయపాలెం సొసైటీ ఛైర్మన్‌గా రావూరి, ఉపాధ్యక్షులుగా రావెళ్ల





**- నెలన్నర ఉత్కంఠకు తెర**
**- వార్త అక్షరసత్యం ముందే చెప్పింది**
**- వివి పాలెం ఏకగ్రీవ ఎన్నిక నిర్వహణ**

**రఘునాథపాలెం ప్రభాతవార్త, ఫిబ్రవరి 20:**

వ్యూహం ఫలించింది అందరూ ఊహించిన విధంగా నెలన్నర రోజులనుండి ఉత్కంఠకు తెరపడింది. జనవరి 11వ తేదీనుంచి పాలకమండలి మొత్తం అవిశ్వాసం ప్రకటించాలని గత నెల 27వ తేదీన ఆనాటి ఛైర్మన్ పై పెట్టిన విశ్వాసం వీగిపోయింది. దీంతో ఖాళీగా ఉన్న ఛైర్మన్, ఉపాధ్యక్ష స్థానాలకు అధికారులు ఎన్నిక నిర్వహించడంతో ఎన్నిక తంతు పూర్తయింది. రఘునాథపాలెం మండలం వి.వెంకటాయపాలెం సొసైటీలోమంగళవారం ఉదయం జిల్లా సహకార శాఖ అధికారి వంకాయలపాటి మురళీధరరావు నూతన పాలకవర్గం ఎన్నికకు ప్రత్యేక సమావేశం నిర్వహించారు. మొత్తం 13 మంది సంఘంలోని డైరెక్టర్‌లు ఉండగా 10 మంది డైరెక్టర్లు హాజరయ్యారు. ఈ ఎన్నిక ప్రక్రియకు డిసివోకు ఏకైక నామినేషన్ దాఖలు కావడంతో పోటీ నామినేషన్ ఎవరూ వేయకపోవడంతో అధికారికంగా ఎన్నికైన వివరాలను ప్రకటించారు. నూతన సొసైటీ ఛైర్మన్‌గా రావూరి సైదుబాబు, ఉపాధ్యక్షులుగా రావెళ్ల శ్రీనివాసరావు ఎన్నికయ్యారు. ఎన్నికైన వారికి డిసివో ఎన్నిక ధృవీకరణ పత్రాన్ని అధికారికంగా అందచేశారు. ఉదయం సమావేశం ప్రారంభం సందర్భంగా ముందస్తుగా ఎలాంటి అవాంచనీయసంఘటనలు జరుగకుండా కేవలం సొసైటీ డైరెక్టర్లను మాత్రమే అనుమతించి గట్టి పోలీస్ బందోబస్తు ఏర్పాటుచేశారు. తొలుత సైదుబాబు నామినేషన్ దాఖలు చేసిన అనంతరం ఎన్నికల అధికారి కొంత గడువు ఇచ్చి మిగతా ఎవరైనా డైరెక్టర్లలో నామినేషన్ దాఖలు చేసుకొనేవిధంగా అవకాశం కల్పించారు. అనంతరం సమావేశంలో పాల్గొన్న వారందరి చేత ఛైర్మన్ , వైస్‌ఛైర్మన్ ఎన్నికకు సంబంధించి షెడ్యూల్‌ను వివరించారు. ఛైర్మన్‌గా రావూరి సైదుబాబు పేరును డైరెక్టర్ రావెళ్ల శ్రీనివాసరావు ప్రతిపాదించగా మరో డైరెక్టర్ జోగు అనిత బలపరిచారు. ఇలా వుండగా సొసైటీ ఛైర్మన్ రేసులో రావూరి సైదుబాబును వరించనుందని ముందే చెప్పిన వార్త అక్షరసత్యం నిజమైంది. సంఘ కార్యలయంలో నూతనంగా ఎన్నికైన ఛైర్మన్‌ను పెద్ద ఎత్తున హాజరైన నాయకులు, కార్యకర్తలు శాలువాలతో సత్కరించి పుష్పగుచ్చాలందచేశారు. ఈ కార్యక్రమంలో సొసైటీ సిఇవో ఐతగాని తిరుపతయ్య పాలకమండలి డైరెక్టర్లు పాల్గొన్నారు.



## శ్రీనివాస్ కుటుంబాన్ని పరామర్శించిన మాజీ మంత్రి పువ్వాడ

**ఖమ్మం కార్పొరేషన్,ప్రభాతవార్త:**

ఖమ్మం నగరం 56వ డివిజన్ విజయ నగర కాలనీకి చెందిన కొమ్మరాజు శ్రీనివాస్ ఇటీవల మృతి చెందడం పట్ల మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ సంతాపం వ్యక్తం చేశారు. మంగళవారం వారి నివాసంకు వెళ్లి కుటుంబాన్ని పరామర్శించారు. ఆయన సతీమణి, కుమార్తెను ఓదార్చారు. అనంతరం శ్రీనివాస్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. వారి వెంట కార్పొరేటర్‌లు పైడిపల్లి రోహిణి సత్యనారాయణ, మోతారపు శ్రావణి సుధాకర్, భీరెడ్డి నాగచంద్రారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## నగరంలో పలు కార్యక్రమాల్లో పాల్గొన్న మాజీ మంత్రి పువ్వాడ



**ఖమ్మం కార్పొరేషన్,ప్రభాతవార్త:**

ఖమ్మం నగరంలో మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ మంగళవారం పర్యటించారు. ఈ సందర్భంగా పలు కార్యక్రమాలు, శుభకార్యాలకు హాజరై ఆశీర్వాదాలు, పరామర్శలు తదితర కార్యక్రమాలలో పాల్గొన్నారు. ఇటీవల వివాహం జరిగిన ఖమ్మం కార్పొరేటర్ చామకురి వెంకన్న కుమార్తె ప్రశాంతి లక్ష్మణరావులను మాజీ మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్ కలిసి నూతన దంపతులను ఆశీర్వదించారు. మమత ఆసుపత్రిలో అనారోగ్యానికి గురై చికిత్స పొందుతున్న ఏపూరి కృష్ణారావుని కలిసి పరామర్శించారు. అలాగే ఖమ్మం గాంధీ చౌక్‌లోని శ్రీ వరప్రదాత షిరిడీ సాయిబాబా



ఆలయంలో జరిగిన ప్రత్యేక పూజా కార్యక్రమాల్లో పాల్గొని బాబా ఆశీర్వాదం తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో కూరాకుల నాగభూషణం, భీరెడ్డి నాగచంద్రారెడ్డి, కార్పొరేటర్ పసుమర్తి రాంమోహన్, వేములపల్లి వెంకన్న, కన్నం ప్రసన్న కృష్ణ, శీలంశెట్టి వీరభద్రం, గుత్తా రవి, గౌరోజు వసంత్, బిక్కసాని జస్వంత్, బండారు శ్రీనివాస్, పరమేష్ పాల్గొన్నారు.






## అంగరంగవైభవంగా వార్షిక మహోత్సవం

**- సమస్త విగ్రహదేవతలకు అభిషేకాలు**
**- సర్వతోభద్ర మండపారాధన హోమం**

**ప్రభాతవార్త ఖమ్మం, ఫిబ్రవరి 20:**

అంగరంగవైభవంగా వార్షికమహోత్సవం ఘనంగా జరుపుకున్నారు. సమస్త విగ్రహదేవతలకు అభిషేకాలు నిర్వహించారు. సర్వతోభద్ర మండపారాధన హోమం సందర్భాన్ని పురస్కరించుకొని దేవాలయంలో కొలువైవున్న దేవతలందరి విగ్రహాలకు ప్రత్యేక పూజలు జరిపారు. మంగళవారం టిఎన్‌జివో కాలనీ ఇబ్లాక్, కాలనీలోని భక్తుల ఆధ్వర్యంలో పెద్దఎత్తున హాజరైన వారి సమక్షంలో హోమగుండం చేట్టూ ప్రదర్శనలు నిర్వహించి కనులవిందుగా జరిపించారు. భ్రమరంబ సమేత అమరలింగేశ్వరస్వామి, సీతారామస్వామి, జ్ఞానసరస్వతి దేవి, బోడ్రాయి, ముత్యాలమ్మ, మైసమ్మ దేవాలయం సముదాయం నిర్మాణం పూర్తయి ఐదవ సంవత్సరం సందర్భంగా ఈ వార్షికమహోత్సవం అత్యంత భక్తిశ్రద్దలతో పూజారులు నిర్వహించారు. అనంతరం తీర్థ ప్రసాదాలు స్వీకరించి కొలువైవున్న దేవతలందరి కృపకుపాత్రులయ్యారు. ఆలయ కమిటీ అధ్యక్షుడు ఏలూరి శ్రీనివాసరావు, కన్వీనర్ కోలా రాంబాబు పర్య వేక్షణలో జరిగిన వార్షికోత్సవ కార్యక్రమంలో కాలనీవాసులు పాల్గొన్నారు.

## విజయసంకల్పయాత్రను జయప్రదం చేయండి

**భద్రాచలంటౌన్, ప్రభాతవార్త :**



భారతీయ జనతా పార్టీ కేంద్ర నాయకత్వం పిలుపు మేరకు ఈ నెల 25,26,27 తేదీలలో జరగనున్న బీజేపీ విజయ సంకల్ప యాత్ర సన్నాహక సమావేశం బీజేపీ రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ కుంజా ధర్మా ఇంటి వద్ద జరిగింది. ఈ సందర్భంగా క్లస్టర్ ఇంచార్జ్ మూర్తినేని ధర్మారావు మాట్లాడుతూ .. బీజేపీ నాయకత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న బీజేపీ సంకల్పయాత్ర ప్రారంభ భారీ బహిరంగ సభ, 10వేల మందితో ఈ నెల 25న ఆదివారం దక్షిణ అయోధ్య అయిన భద్రాచలం పట్టణంలో జరగబోతుందని, ఈ సభకు ముఖ్యఅతిథిగా ఛత్తీస్‌ఘడ్ ముఖ్యమంత్రి విష్ణుదేవ్ హాజరుకానున్నారని అన్నారు. ఈ సభకు బీజేపీ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు భారీగా హాజరై భద్రాచలం పట్టణాన్ని కాషాయమయం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో యాత్రా ప్రముఖ్ చాడా శ్రీనివాసరావు, భద్రాద్రికొత్తగూడెం జిల్లా బీజేపీ అధ్యక్షుడు కే.వీ.రంగా కిరణ్, ఖమ్మం జిల్లా బీజేపీ అధ్యక్షుడు గల్లా సత్యనారాయణ, మాజీ కిసాన్ మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు కొండపల్లి శ్రీధర్‌రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి చింతల చెర్వు శ్రీనివాసరావు, పార్లమెంట్ కన్వీనర్ ముస్కు శ్రీనివాస్‌రెడ్డి, భద్రాచలం నియోజకవర్గం యాత్ర ప్రముఖ్ బిట్రగుంట క్రాంతికుమార్, బీజేపీ భద్రాచలం పట్టణ అధ్యక్షుడు రామ్మోహన్‌రావు, నియోజకవర్గ కన్వీనర్‌లు, మండల అధ్యక్షుడు, తదితరులు పాల్గొన్నారు.




# వారాంతపు సంత స్థలం కోసం ఎమ్మెల్యేకు వినతి

*అశ్వాపురం,ఫిబ్రవరి20,ప్రభాతవార్త.*

మొండికుంట పరిసరాలలోని ఎనిమిది గ్రామాలకు కూడలిగావుండే మొండికుంట గ్రామపంచాయతీ పరిధిలో వారాంతపు సంత నిర్వహణకు మరియు వ్యాపార షెడ్లు నిర్మించుకొను టకు ఫారెస్ట్ రెవెన్యూ అధికారులతో మాట్లాడి స్థలం కేటాయించాలని కోరుతూ మంగళవారం మొండికుంట వాసులు పినపాక శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లుకు వినతి పత్రం అందజేశారు. వినతిపత్రం అందజేసిన వారిలో మొండికుంట ఎంపీటీసీ కమటం నరేష్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కొండాబత్తుల



ఉపేందర్ మారోజు కృష్ణమాచారి కొప్పుల శ్రీనివాసరెడ్డి తదితరులున్నారు.

## పినపాక ఎమ్మెల్యే పాయంను కలిసిన డిఎస్పీ రవీందర్‌రెడ్డి

*మణుగూరు, ప్రభాతవార్త, ఫిబ్రవరి 20 :*



పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లును తన నివాసంలో మంగళవారం మణుగూరు డిఎస్పీ వంగా రవీందర్‌రెడ్డి, మణుగూరు సీఐ ఎస్.సతీష్‌కుమార్‌లు మర్యాదపూర్వకంగా కలిసి పూలమొక్కలు అందజేశారు. ఇటీవల నూతన మణుగూరు డిఎస్పీగా వంగా రవీందర్‌రెడ్డి, మణుగూరు సీఐగా ఎస్.సతీష్‌కుమార్‌లు బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా మర్యాదపూర్వకంగా ఎమ్మెల్యే పాయంను కలిసినట్లు తెలిపారు.

## నాటు సార నిర్మూలనపై అవగాహన

*మణుగూరు, ప్రభాతవార్త, ఫిబ్రవరి 20 :*



మణు గూరు మండలం పగిడేరు ప్రాంతం లో మంగళ వారం మణు గూరు పోలీసు, ఎక్సైజ్ శాఖల సంయుక్త ఆధ్వర్యంలో మణుగూరు డిఎస్పీ రవీందర్‌రెడ్డి ఆదేశాల మేరకు వలస ఆదివాసీలకు నాటు సారాపై నిర్మూలనపై సీఐ ఎస్.సతీష్‌కుమార్ అవగాహన కల్పించారు. పోలీసు శాఖ, ఎక్సైజ్ శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రయాణికులకు మంచినీటి పంపిణీ

*మణుగూరు, ప్రభాతవార్త, ఫిబ్రవరి 20 :*



మణుగూరు పట్టణం లోని సురక్షా బస్టాండ్ వద్ద ఆదివాసీల ఆరాధ్య దైవాలు వనదేవతలు శ్రీ సమ్మక్క సారలమ్మ మహా జాతర మేడారం వెళ్లే భక్తులకు మంగళవారం మణుగూరు ఏరియా కేపీయూజీలో పని చేసే నాగెల్లి వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో చల్లటి మంచినీటిని అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆర్టీసీ అధికారులు మోహన్‌రావు, గణేష్, రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధి హామీ కూలీల సమస్యలు పరిష్కరించాలి

**-మణుగూరు మండల వ్య.కా.స నాయకులు**

*మణుగూరు, ప్రభాతవార్త, ఫిబ్రవరి 20 :*



ఉపాధి హామీ కూలీల సమస్యల పట్ల రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యహరిస్తుందని వారి సమస్యలు వెంటనే పరిష్కరించాలని మణుగూరు మండల వ్యవసాయ కార్మిక సంఘం అధ్యక్షులు బొల్లం రాజు, మణుగూరు మండల కార్యదర్శి వర్గ సభునయలు సత్రపల్లి సాంబశివరావు అన్నారు. మంగళవారం వారు మండలంలోని సంతోష్‌నగర్‌లో కారం వెంకటమ్మ కుంటలో ఉపాధి హామీ పనులు నిర్వహిస్తున్న కూలీలను కలిసి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం వారు మాట్లాడుతూ ఉపాధి హామీ కూలీలకు గడ్డపారలు, తట్ట, డేరాలు, ప్రాథమిక చికిత్స వంటి సదుపాయాలు కల్పించడం లేదన్నారు. 2023లో ఇవ్వాల్సిన కూలీ డబ్బులు ఇప్పటి వరకు ఇవ్వలేదన్నారు. ఉపాధి హామీ కూలీలు తదితరులు పాల్గొన్నారు.

## 26న కామ్రేడ్ కృష్ణకుమారి సంస్మరణ సభ

**-సీపీఎం జిల్లా కార్యదర్శి అన్నవరపు కనకయ్య**

*మణుగూరు, ప్రభాతవార్త, ఫిబ్రవరి 20 :*



ఈ నెల 29న మణుగూరు మండలం పగిడేరు గ్రామంలో అమర కామ్రేడ్ కృష్ణకుమారి సంస్మరణ సభ నిర్వహించనున్నట్లు సీపీఎం మండల కార్యదర్శి అన్నవరపు కనకయ్య అన్నారు. ఆయన మంగళవారం స్థానిక సీపీఎం కార్యాలయంలో జరిగిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో పాల్గొని మాట్లాడారు. ఈ నెల 9న అనారోగ్యంతో కామ్రేడ్ కృష్ణకుమారి అకాల మరణం పొందారని, 29న నిర్వహించే సంసర్మరణ సభకు వామపక్ష, సీపీఎం శ్రేణులు పెద్ద సంఖ్యలో తరలి రావాలని కోరారు. ఈ సభకు రాష్ట్ర సీపీఎం నాయకులు మల్లు లక్ష్మీ, పోతినేని సుదర్శన్‌రావు, మాజీ ఎంపి మిడియం బాబురావు, ఐద్వా జిల్లా కార్యదర్శి ఎం.జ్యోతి తదితరులు హాజరవుతారని అన్నారు. ఈ సమావేశంలో కొడిశాల రాములు, నెల్లూరి నాగేశ్వరరావు, సత్రపల్లి సాంబశివరావు, దామల్ల లెనిన్‌బాబు, నర్సింహారావు, నాగమణి, రాజు, ఈశ్వర్‌రావు, సత్యవతి తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా సంత్ సేవాలాల్ జయంతి వేడుకలు

*అశ్వాపురం,ఫిబ్రవరి20,ప్రభాతవార్త.*

సంత్ సేవాలాల్ మహారాజ్ 285వ జయంతి వేడుకలను మంగళవారం మండలకేంద్రంలోని సంత్ సేవాలాల్ సదన్ వద్ద ప్రభుత్వ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా పినపాక శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు హాజరయ్యారు. ఈ సందర్భంగా పాయం మాట్లాడుతూ సేవాలాల్ మహారాజ్ బంజారాలను చైతన్యపరిచి వారిని మంచి మార్గంలో నడిపించారని, వారి హక్కుల కోసం బ్రిటిష్ వారితో నైజాం రాజులతో పోరాడారని గుర్తు చేశారు. వెట్టి చాకిరినుండి బంజారాలను విముక్తి చేశారని ఆయన ఆధ్యాత్మిక బోధనలతో బంజారాలను ఐక్యం చేశారని, సేవాలాల్ సారధ్యంలో బంజారాలు స్వాతంత్ర్య ఉద్యమంలో చురుకుగా పాల్గొన్నారని తెలిపారు. సేవాలాల్ సేవా కార్యక్రమాలను ఆదర్శంగా తీసుకొని ఆయన అడుగు జాడలలో నడవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిసిసిబి డైరెక్టర్ తుళ్ళూరి బ్రహ్మయ్య డాక్టర్ శంకర్ నాయక్ ఎంపీపీ ముత్తినేని సుజాత జిల్లా మండల పరిషత్ కో ఆప్షన్‌సభ్యులు షరీఫుద్దిన్ ఎస్‌కే ఖదీర్ ఎంపీటీసీలు కమటం నరేష్ బేతం రామకృష్ణ గాదె కేశవరెడ్డి ఓరుగంటి రమేష్‌బాబు నెల్లిపాక ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం అధ్యక్షులు తుక్కాని మధుసూదన్‌రెడ్డి వీరమాచినేని రాజశేఖర్ బూరెడ్డి వెంకటరెడ్డి తహశీల్దార్ బి స్వర్ణ ఎంపీడీఓ వరప్రసాద్ బంజారాలు తదితరులు పాల్గొన్నారు.



## పదవతరగతి విద్యార్థులకు రైటింగ్ మెటీరియల్ అందజేత

*అశ్వాపురం,ఫిబ్రవరి20,ప్రభాతవార్త.*



మల్లెలమడుగు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 1990.91సంవత్సరంలో పదవతరగతి చదివిన మొదటి బ్యాచ్ పూర్వవిద్యార్థులు మంగళవారం ప్రస్తుతం తెలుగు మరియు ఇంగ్లీష్ మీడియంలో పదవ తరగతి చదువుతున్న 45మంది విద్యార్థులకు పరీక్షలకు ఉపయోగపడే రైటింగ్ మెటీరియల్ అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పదవ తరగతి పరీక్షలకు 28రోజుల గడువు మాత్రమే వుందని విద్యార్థులు ఇష్టపడి చదవాలని ప్రథమ ద్వితీయ తృతీయ స్థానాల్లో నిలిచిన విద్యార్థులకు నగదు బహుమతులు అందజేస్తామని, పరీక్షల వరకు సాయంత్రం అల్పాహారం కొరకు రోజుకు 200రూపాయల చొప్పున అందజేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎంసి కో ఆప్షన్‌సభ్యులు కమటం వెంకన్న పూర్వవిద్యార్థులు కుంట మల్లారెడ్డి శివారపు రవీంద్రచారి కమటం అంజయ్య సురకంటి ప్రభాకర్‌రెడ్డి కొల్లు రవి మామిడి శ్రీను గొడుగు వెంకన్న కొడాలి జగదీశ్వరరావు బత్తుల కళావతి మర్రి విజయ పాఠశాల ప్రధానోపాధ్యాయుడు కొండవీటి గోపీ వరప్రసాద్ సిబ్బంది ప్రేమ్‌సాగర్ విజయభాస్కర్ వీరయ్య శ్రీనివాసరెడ్డి శ్రీనివాసరావు ప్రేమకుమారి పిఇటి వేదకుమారి విద్యార్థులు పాల్గొన్నారు.

## మహాబూబాబాద్ పార్లమెంట్ సీటు గెలుచుకోవడం ఖాయం

**అధిష్టానం ఎవరికిచ్చినా కష్టపడి గెలిపించుకుంటాం**

**పార్టీ మండల అధ్యక్షుడు గొడిశాల**

*పినపాక, ఫిబ్రవరి 20, ప్రభాతవార్త*



మహాబూ బాబాద్ పార్లమెంట్ టిక్కెట్ కాంగ్రెస్ అధిష్టానం ఎవరికి కేటాయించినా కష్టపడి గెలిపించు కుంటామని పార్లమెంట్ సీటు కాంగ్రెస్ కైవసం చేసుకుంటుందని పార్టీ మండలాధ్యక్షులు రామనాధం అన్నారు. ఇ.బయ్యారం క్రాస్ రోడ్డులో గల పార్టీ కార్యాలయంలో మంగళవారం ఆయన మాట్లాడుతూ అసెంబ్లీ ఎన్నికల్లో నియోజకవర్గ ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లును అత్యధిక మెజార్టీతో గెలిపించుకోవడానికి కృషి చేశామన్నారు. రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో సైతం కాంగ్రెస్ పార్టీని అత్యధిక మెజార్టీతో గెలిపించుకోవడానికి కృషి చేస్తామని తెలిపారు. మండల పరిధిలోని ప్రతి గ్రామంలో బూత్ లెవల్ కమిటీలు కాంగ్రెస్ పార్టీ గెలుపే లక్ష్యంగా పని చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల నాయకులు పాల్గొన్నారు.

# ఆహ్లాదంగా లేక్ వ్యూ పిల్లల పార్కు

**-పార్కును ప్రారంభించిన ఎమ్మెల్యే కోరం**

**-పార్కు అభివృద్ధికి మరిన్ని నిధులు కేటాయిస్తా**

ఇల్లెందు టౌన్, ప్రభాతవార్త: ఇల్లెందు పట్టణానికే ఇల్లెందు లేక్ వ్యూ పార్కు తలమానికంగా మారనుందని ఇల్లెందు ఎమ్మెల్యే కోరం కనకయ్య అన్నారు. మంగళవారం ఇల్లెందులపాడు చెరువుకట్ట పక్కనే ఏర్పాటు చేసిన పిల్లల లేక్ వ్యూ పార్కును ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పట్టణ ప్రజలు సాయంత్రం సమయంలో తమ పిల్లలతో కలిసి పార్కులో సరదాగా గడపొచ్చని తెలిపారు. చిన్న పిల్లలకు కావాల్సిన అన్ని ఆట వస్తువులను ఇల్లెందు పురపాలకం ఆధ్వర్యంలో ఏర్పాటు చేయడం



జరిగిందన్నారు. పురపాలకం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఈ పార్కు ఎంతో ఆహ్లాదంగా ఉందన్నారు. పార్కును మరింత అభివృద్ధి చేసేందుకు మరిన్ని నిధులను కేటాయిస్తానని హామీ ఇచ్చారు. పట్టణ ప్రజలు ఈ పార్కును సందర్శించి మానసిక ఆనందాన్ని పొందవచ్చన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కోరం కనకయ్య పార్కుకు వచ్చిన పిల్లలతో సరదాగా కాసేపు గడిపారు. ఈ కార్యక్రమంలో



ఇల్లెందు మున్సిపల్ ఛైర్మెన్ దమ్మాలపాటి వెంకటేశ్వర్‌రావు, కమిషనర్ నవీన్, మేనేజర్ అంకుష్‌షావళి, మున్సిపల్ కౌన్సిలర్లు కటకం పద్మావతి, కొక్కు నాగేశ్వర్‌రావు, సయ్యద్ ఆజాం, తోట లలిత శారద, సామల మాధవి, దేళ్ల నాగలక్ష్మి, చీమల సుజాత, పబోలు స్వాతి, పత్తి స్వప్న, అంకెపాక నవీన్, కుమ్మరి రవీందర్, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు దొడ్డ డానియల్ తదితరులు పాల్గొన్నారు.

# ఈ అన్నం తినలేము మహాప్రభో!

**-నీళ్ల చారు, దొడ్డు అన్నం నిత్యం మెనూ ఇదే -కళాశాలలో విద్యుత్తు సౌకర్యం అవస్థలు**

**-టేకులపల్లి కస్తూరిబా కళాశాలలో విద్యార్థినుల ఆందోళన -కళాశాల ప్రిన్సిపల్‌ను సస్పెండ్ చేయాలన్న పీడీఎస్‌యూ**

**సమస్యల పరిష్కారానికి ఎమ్మెల్యే హామీ**

ఇల్లెందు టౌన్(టేకులపల్లి), ప్రభాతవార్త: నిత్యం నీళ్ల చారు, దొడ్డ అన్నం, నాణ్యతలేని కూరగాయలతో వంటలు, ఉదయం అల్పాహారంకు బదులు అన్నమే వడ్డిస్తున్నారు. ప్రతి రోజు ఇదే మెనూను పాటిస్తుండటంతో తినలేక పోతున్నాం. అంతే కాదు కళాశాలలో విద్యుత్తు సౌకర్యం కూడా లేకపోవడంతో చీకట్లో మగ్గాల్సిన దుస్థితి నెలకొంది. నీళ్ల సౌకర్యం సైతం సక్రమంగా లేకపోవడంతో అష్టకష్టాలు పడుతున్నాం. ఇప్పటికే కొంత మంది విద్యార్థినులు కళాశాలలో ఉండలేక ఇంటి బాట పట్టారు. సమస్యలపై ప్రిన్సిపల్‌కు ఎన్ని సార్లు ఫిర్యాదు చేసినా పట్టి పట్టనట్లుగా వ్యవహరిస్తుంది. ప్రిన్సిపల్‌ను వెంటనే సస్పెండ్ చేయాలంటూ టేకులపల్లి కస్తూరిబా కళాశాల విద్యార్థినులు మంగళవారం పీడీఎస్‌యు



ఆధ్వర్యంలో ఆందోళన చేపట్టారు. పీడీఎస్‌యూ జిల్లా కార్యదర్శి కాంపాటి పృథ్వీ ఆధ్వర్యంలో చేపట్టిన ఆందోళన విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే కోరం కనకయ్య వెంటనే కళాశాలకు చేరుకుని విద్యార్థులు చేస్తున్న ఆందోళనను గురించి అడిగి తెలుసుకున్నారు. సమస్యలను వెంటనే పరిష్కరిస్తానని ఎటువంటి ఆందోళనకు గురికావద్దని విద్యార్థినులకు భరోసా కల్పించారు. అదే విధంగా పీడీఎస్‌యూ నాయకులు సైతం ఎమ్మెల్యేకు కళాశాలలో విద్యార్థినుల పట్ల



ప్రిన్సిపల్ వ్యవహరిస్తున్న తీరును, విద్యార్థినులు ఎదుర్కొంటున్న సమస్యలను వివరించారు. వెంటనే ప్రిన్సిపల్‌ను సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు. కళాశాలలో జరుగుతున్న విషయాలను బయటకు చెప్పొద్దంటూ ప్రిన్సిపల్ విద్యార్థినులను బెదిరిస్తున్న విషయాన్ని సైతం నాయకులు ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు వెంటనే స్పందించి కళాశాలలో నెలకొన్న సమస్యలను వెంటనే పరిష్కరించాలని విజ్ఞప్తి చేశారు.

# బొగ్గు ఉత్పత్తిలో అగ్రగామిగా జేకే-5ఉపరితలగని

**-44రోజుల ముందే వార్షిక లక్ష్యం అధిగమించాం**

**-ఏరియా జీఎం జాన్ ఆనంద్**

ఇల్లెందు, ప్రభాతవార్త: సింగరేణి ఇల్లెందు ఏరియా జేకే ఉపరితలగని బొగ్గు ఉత్పత్తిలో సింగరేణిలోని అన్ని ఏరియాలకు ఆదర్శంగా నిలుస్తుందని ఏరియా జీఎం జాన్ ఆనంద్ అన్నారు. మంగళవారం జేకే ఉపరితలగనిలో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ సంస్థ 2023-24 ఆర్థిక సంవత్సరానికి నిర్దేశించిన 1మి.టన్నుల లక్ష్యాన్ని 44 రోజుల ముందుగానే సాధించి 104శాతంతో సింగరేణిలోనే అగ్రగామిగా దూసుకెళ్తుందన్నారు. ఇల్లెందు ఏరియాకు జేకే ఉపరితలగని వెన్నెముకగా నిలుస్తూ వస్తుందన్నారు. గడిచిన ఆర్థిక సంవత్సరంలోనూ సంస్థ నిర్దేశించిన 14.5లక్షల టన్నులకు గాను 18.7లక్షల టన్నులను కేవలం 66రోజుల ముందే సాధించిన విషయాన్ని గుర్తు చేశారు. ప్రతి సంవత్సరం సంస్థ నిర్దేశించిన లక్ష్యాన్ని గడువుకు ముందే సాధిస్తూ వస్తుందన్నారు. ఈ ఉత్పత్తి సాధనకు ఏరియా కార్మికులు, అధికారుల సమిష్టి కృషితోనే సాధ్యమైతుందన్నారు. అధికారులు సైతం ఉత్పత్తి జరిగే సమయంలో కార్మికులతో మమేకమై ఎటువంటి ప్రమాదాలు పోటుచేసుకోకుండా తగిన సలహాలు, సూచనలను ఇస్తూ ప్రమాదాలను నివారిస్తున్నారని తెలిపారు. ఒకే గమ్యం..ఒకే లక్ష్యం..ఒకే కుటుంబం అనే నినాదాన్ని ఇల్లెందు ఏరియా ముందుకు సాగుతుందని అన్నారు. ఏరియా సాధిస్తున్న ఈ విజయానికి కారకులైన కార్మికులకు, అధికారులకు ఈ సందర్భంగా అభినందనలను తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏరియా ప్రాజెక్టు ఆఫీసర్ బొల్లం వెంకటేశ్వర్లు, అధికారుల సంఘం అధ్యక్షుడు ఏజీ శివప్రసాద్, డీజీఎం పర్సనల్ జీవి మోహన్‌రావు, సీనియర్ పర్సనల్ అధికారి సుధాకర్, ఫిట్ సెక్రటరీ సంజీవచారి, సేవ్య తదితరులు పాల్గొన్నారు.

## నంది మేడారం జాతరను విజయవంత చేయండి

ఇల్లెందు,అర్బన్,ఫిబ్రవరి, ప్రభాతవార్త20: పట్టణానికి అనుకోని ఉన్న సంజయన్‌లో ప్రతిష్టించబడిన నంది మేడారం సమ్మక్క-సారలమ్మల జాతర వేడకలకు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొనివిజయవంత చేయాలని ఆలయ నిర్వాహకులు దేరంగు పోషం పిలుపునిచ్చారు. బుధవారం నుంచి ప్రధాన పూజలు ప్రారంభం ,మొదట రోజు 21వ తేది రాత్రి ఏడు గంటల సమయంలో సారలమ్మ గద్దకు చేరుకుంటుందని,రెండో రోజు 22వ తేదిన రాత్రి 8 గంటల సమయంలో సమ్మక్క గద్దకు చేరకుంటుందన్నారు.ఈ రెండు రోజులు ప్రధాన ఘట్ట పూర్తి అయిన తరువాత మూడో రోజు శుక్రవారం సమ్మక్క-సారలమ్మలకు ప్రత్యేక పూజలు నిర్వహిస్తామ న్నారు.ఈ కార్యక్రమాలకకు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంత చేయాలని పట్టణ,మండల ప్రజలకు,భక్తులకు పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో వెంకటస్వామి,దుర్గా ప్రసాద్,శ్రీనువాసు, నాగేశ్వరరావు, రాములు, ఎల్లయ్య, ధర్మకర్తలు వాగ్గల శ్రీనివాస్, సంతోష్, సాయి,బొల్లం విజయ్, రంజీత్‌లు పాల్గొన్నారు.




## సంత్ సేవాలాల్ ఉత్సవ కమిటీ ఎన్నిక



ఇల్లెందు టౌన్, ప్రభాతవార్త: సంత్ సేవాలాల్ మహారాజ్ 285 నియోజకవర్గ ఉత్సవ కమిటీని మంగళవారం ఎన్నుకున్నారు. ఉత్సవ కమిటీ అధ్యక్షుడిగా భూక్య గన్యానాయక్, ప్రధాన కార్యదర్శి భూక్య ప్రవీణ్ నాయక్, ఉపాధ్యక్షుడిగా భూక్య నాగేశ్వర్‌రావు, కార్యదర్శిగా ధరావత్ ప్రేమ్‌చంద్, కోశాధికారిగా బానోత్ రాంబాబు, కమిటీ సభ్యులుగా భూక్య రవినాయక్, అజ్మీర సుశీల, బోడ మంగ్య నాయక్, కిషన్, బాదావత్ సరోజ, గుగులోతు నాగార్జునలను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా కమిటీ సభ్యులు మాట్లాడుతూ ఈ నెల 27వ తేదిన పట్టణంలో భారీ ప్రదర్శన నిర్వహించనున్నట్లు తెలిపారు. అదే విధంగా భోగ్ బండారు కార్యక్రమాన్ని సైతం ఏర్పాటు చేయనున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమాలను ప్రజలు విజయవంతం చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే కోరం కనకయ్య హాజరుకానున్నట్లు తెలిపారు.

## స్క్రాప్‌ను పరిశీలించిన కార్పోరేట్ మేనేజర్‌లు



ఇల్లెందు, ప్రభాతవార్త: సింగరేణి ఇల్లెందు ఏరియాలో వివిధ విభాగాల్లో నిరుపయోగంగా ఉన్న స్క్రాప్‌ను కార్పోరేట్ ఏరియా జనరల్ మేనేజర్‌లు బి.జి.ఎస్.ఎస్.ఎన్ మాదరయ్య(స్టోర్స్), బీ,ఆర్ దీక్షితులు(సెక్యూరిటీ), డిజజీ.యం(సెక్యూరిటీ)వేణుమాధవ్ పరిశీలించారు. మంగళవారం ఇల్లెందు ఏరియాలోని ఏరియా స్టోర్స్, జేకే-5ఉపరితలగని, కోయగూడెం ఉపరితలగనులలో పర్యటించి వినియోగంలో లేని పనిముట్ల వివరాలను నమోదు చేసుకున్నారు. ఈ సందర్భంగా ఏరియాకు వచ్చిన కార్పోరేట్ జీఎంలను ఏరియా జీఎం జాన్ ఆనందర్, అధికారులు శాలువాలు, పూలమాలలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఇంజినీర్ నర్సింహారావు, పీవో బొల్లం వెంకటేశ్వర్లు, ప్రహ్లాద్, సెక్యూరిటీ అధికారి అంజిరెడ్డి, స్టోర్ ఇంజినీర్ నాగేశ్వర్‌రావు అధికారులు పాల్గొన్నారు.

## మొండితోగు పంచాయతీని పరిశీలించిన ఎంపీడీవో



ఇల్లెందు, ప్రభాతవార్త: ఇల్లెందు మండలంలోని మొండితోగు పంచాయతీని ఎంపీడీవో ధన్‌సింగ్, ఎంపీవో చిరంజీవి మంగళవారం సందర్శించారు. ఈ సందర్భంగా పంచాయతీ పరిధిలోని నర్సరీని పరిశీలించి సిబ్బందికి తగిన సలహాలు, సూచనలను అందించారు. అనంతరం పంచాయతీ కార్యాలయంలోని రికార్డులను క్షుణ్ణంగా చూశారు. అంతే కాకుండా పంచాయతీలో పారిశుధ్య నిర్వహణపై తీసుకుంటున్న చర్యలను అడిగి తెలుసుకున్నారు.

# గద్దెకు చేరిన జంపన్న

**-జంపన్న రాకతో మేడారం జాతరకు అంకురార్పణ**

**-జాతర ప్రాంగణాన్ని పరిశీలించిన అధికారులు**



*నల్లబెల్లి, ఫిబ్రవరి 20, ప్రభాతవార్త*

తెలంగాణ ప్రజల ఆరాధ్య దైవం సమ్మక్క-సారక్కల జాతర గద్దెలకు జంపన్న రాకతో అంగరంగ వైభవంగా వరంగల్ జిల్లా నల్లబెల్లి మండలం నాగరాజుపల్లి శివారు మద్దిమేడారం జాతర మంగళవారం





ప్రారంభమైంది. జాతర పూజారులు దురిశెట్టి సమ్మయ్య-సమ్మక్క దంపతులు చింతల చెరువు నుండి జంపన్నను గద్దెకు తీసుకొచ్చి పట్టువస్త్రాలు తీసుకొచ్చి ప్రతిష్ఠించినట్లు పేర్కొన్నారు. అనంత ´రం జాత ర ప్రాంగణ ంలో ఉన్న నాగేంద్ర ´స్వా మి పుట్టకు ప్రత్యేక పూజ నిర్వహించి కదువ కుండలను ఏర్పాటు చేసినట్లు వారు తెలిపారు. వీరివెంట గ్రామీణ సిఐ శ్రీనివాస్, ఎస్ఐ నైనాల నగేష్, దేవాలయ పూజారులు దురిశెట్టి నాగరాజు, హరికృష్ణ, సువర్ణ, జాతర చైర్మన్ గాదె సుదర్శన్ కమిటీ సభ్యులతో పాటు భక్తులు పాల్గొన్నారు.

**నేడు సారక్క పగిడిద్ద రాజు రాక....**

మంగళవారం మద్దిమేడారంకు జంపన్న రాకతో జాతర కోలాహలం ప్రారంభమైంది. ఈ నేపథ్యంలో నేడు బుధవారం సారక్క పగిడిద్ద రాజు, గోవింద రాజు స్వాములు, వరాల కుండలు, వనదేవతల ఆగమనంతో గద్దెలకు చేరుకుం టాయని జాతర పూజారులు పేర్కొన్నారు. ఈతంతు గాంధీనగర్ నుండి ప్రారంభమై వనదేవతలకు ఒడిబియ్యం సమర్పించే కార్యక్రమం గద్దెల వద్దె జరుగుతుందని పూజారులు దురిశెట్టి సమ్మయ్య-సమ్మక్క దంపతులు పేర్కొన్నారు.

## లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో చలివేంద్రం ఏర్పాటు




*పాలకుర్తి, ఫిబ్రవరి20 ప్రభాతవార్త :*

పాలకుర్తి మండల కేంద్రంలో లయన్స్‌క్లబ్ ఆఫ్ పాలకుర్తి ఆధ్వర్యంలో వేసవికాలంలో ప్రజల దాహార్తిని తీర్చేందుకు మండలకేంద్రంలోని రాజీవ్ చౌరస్తాలో ఏర్పాటు చేసిన చలివేంద్రం ను పాలకుర్తి రెండవ ఎస్ఐ లింగారెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు. మేడారం జాతరలో భక్తులు పాటించాల్సిన పరిశుభ్రత, అపరిశుభ్రతతో ప్రజలకు కలిగే వ్యాధుల గురించి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో లయన్స్‌క్లబ్ ఆఫ్ పాలకుర్తి అధ్యక్షులు వీరమనేని సోమేశ్వరరావు, బజ్జూరి వేణుగోపాల్, పన్నీరు సారంగపాణి, అబ్బాస్ అలీ, తాళ్లపల్లి ఉప్పలయ్య, చిదురాల మహేందర్, కార్యదర్శి జోడు యాకన్న, కోశాధికారి గజ్జి సంతోష్‌కుమార్ పాల్గొన్నారు.

## ఎస్ఐ శ్వేతకు శుభాకాంక్షలు తెలిపిన రియల్ ఎస్టేట్ కంపెనీ

*తరిగొప్పుల, ఫిబ్రవరి20 ప్రభాతవార్త*

మండలానికి నూతనంగా వచ్చిన ఎస్ఐ అయ్యల శ్వేతను ఎన్‌కెఎస్ రియల్ ఎస్టేట్ కంపెనీ సీఈవో డాక్టర్ నగేష్ మంగళవారం మర్యాద పూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియచేశారు. అనంతరం శాలువాతో సత్కరించారు. ఈసందర్భంగా ఎస్ఐ శ్వేత మాట్లాడుతూ సమస్యల పరిష్కారాలకు శాంతియుత వాతావరణానికి మండల ప్రజలకు అందుబాటులో ఉంటానని కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో కంపెనీ డైరెక్టర్లు కేశోజు కరుణాకర్, శ్రీధర్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



## సేవాలాల్ ఉత్సవాల్లో పాల్గొన్న మండల నాయకుడు



*అశ్వారావుపేట రూరల్, ఫిబ్రవరి 20 ప్రభాతవార్త:*

నియోజకవర్గ పరిధిలో నిర్వహించిన సంత్ సేవాలాల్ జయంతి ఉత్సవాల్లో మండల కాంగ్రెస్ నాయకులు మాలోత్ రవి పాల్గొన్నారు. స్థానిక ఎమ్మెల్యే జారె ఆదినారాయణ, నియోజకవర్గ నాయకులు జూపల్లి రమేష్‌ల పిలుపు మేరకు రవి నియోజకవర్గ పరిధిలోని చంద్రుగొండలో జరిగిన సంత్ సేవాలాల్ మహారాజ్ జయంతి ఉత్సవాల్లో ఎమ్మెల్యేతో పాటు పాల్గొన్నారు.




## సోయం గంగులు చారిత్రక నవల ఆవిష్కరణ సభ





*దమ్మపేట, ఫిబ్రవరి 20 ప్రభాతవార్త:*

తెలంగాణ సాయుధ పోరాట యోధుడు సోయం గంగులు చారిత్రక నవల ఆవిష్కరణ సభ మండల పరిధిలోని జమేదారు బంజరలో మంగళవారం జరిగింది. ఈ కార్యక్రమంలో హాజరైన పలువురు వక్తలు మాట్లాడుతూ తెలంగాణ సాయుధ పోరాట కాలంలో ఖమ్మం, నల్గొండ,



వరంగల్ జిల్లాల నుండి మండలంలోని జమేదారు బంజర గ్రామ వాసి అయిన సోయం గంగులు ఆనాటి పాల్వంచ తాలూకాలో కమ్యునిష్టువీరుడిగా గుర్తింపు పొందిన కోయజాతి బిడ్డ అని అన్నారు. ఈ ప్రాంతంలో నైజాం రజాకర్‌లకు వ్యతిరేకంగా జమీందారులకు వ్యతిరేకంగా ప్రజా పోరాటాలు జరిపి గెరిల్లా వీరుడిగా ప్రఖ్యాతి పొందిన గంగులును 1951 మార్చి 27-29 మద్యన సైన్యాలు కాల్చి చంపారని అన్నారు. ఆ మహనీయుని చరిత్ర ఈ నాటి యువతకు ఆదర్శం కావాలని ఆయన ఆశయాలను ముందుకు తీసుకువెళ్ళాలని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రొఫెసర్ లక్ష్మినారాయణ, ప్రజాపంథా నాయకులు కెచ్చెల రంగారెడ్డి, రాయల సుభాస్ చంద్రబోస్ ట్రస్ట్ సెక్రటరీ పుసులూరి నరేంద్ర, ఆళ్ళ రామారావు, మనోహర్ రాజు, మాజీ ఎమ్మెల్యే గుమ్మడి నర్సయ్య, గోకినేపల్లి వెంకటేశ్వరావు, శివలింగం, అనసూయ, కాంతారావు, మోహన్‌రావు, అమర్లపూడి రాము, గోకినేపల్లి ప్రభాకర్, కంగాల కన్నయ్య, కల్లూరి కిషోర్, బుచ్చిరాజు తదితరులు పాల్గొన్నారు.

## పేటను కమ్మేసిన మంచు వాహన దారుల ఇక్కట్లు




*అశ్వారావుపేట రూరల్, ఫిబ్రవరి 20 ప్రభాతవార్త:*

ఒకపక్క పగటి ఉష్ణోగ్రతలు పెరుగుతున్నప్పటికి మంచు ప్రభావం పట్టణ ప్రజలను వదలడం లేదు. మంగళవారం అశ్వారావుపేట పట్టణ పరిసరాల్లో భారీగా మంచు పడింది. దాదాపు 8గంటల వరకూ దట్టంగా పొగమంచు కురవడంతో వాహన దారులు, ప్రజలు ఇబ్బందులు పడ్డారు. ప్రధాన రహదారిపై లైట్‌లు వేసుకొని వాహనాలు నడిపారు. మామిడి పూత, పిందె ఎదుగుతున్న క్రమంలో మంచు ప్రభావంతో దెబ్బతినే అవకాశం ఉందని రైతులు వాపోతున్నారు.

# బంజారాల ధీరత్వానికి మూలం సేవాలాల్ మహారాజ్

**-ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి**

*జనగామ టౌన్, ఫిబ్రవరి20 (ప్రభాతవార్త) :*

బంజారాల ధీరత్వానికి మూలమే సేవాలాల్ మహారాజ్ అని జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి అన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వంచే అధికారికంగా నిర్వహించబడిన సంత్‌సేవాలాల్ మహారాజ్ 285వ జయంతి కార్యక్రమం స్థానిక ఎస్ఎంఆర్ గార్డెన్లో మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా జరిగిన కార్యక్రమానికి ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ బాలబ్రహ్మాచారి సేవలాల్ దేశం



లోని అసంఘటిత బంజారాలను ఐక్యం చేయడంలో ప్రధాన భూమిక పోషించారని, ఈనాటి బంజారాల ధీరత్వాన్ని నూరిపోసిందే సేవాలాల్ అని తెలియచేశారు. శాంతి సమైక్యత, అహింస వంటి విషయాలు తెలియచేస్తూ బంజారాల ఎదుగుదలకు ఎంతో కృషిచేస్తానని, వచ్చే సంవత్సరం సవాలాలన జయంతి మన బంజార భవన్‌లో జరుపుకుందామని హామీ ఇచ్చారు ఈ కార్యక్రమానికి సభ అధ్యక్షతగా స్థానిక కౌన్సిలర్ వాంకుడోతు అనిత వహించగా కన్వీనర్‌గా వినోద్‌కుమార్, అతిథులుగా జిల్లా చైర్‌పర్సన్, మున్సిపల్ చైర్‌పర్సన్, వైస్ చైర్‌పర్సన్, జడ్పీటీసీ, ఎంపీటీసీ, కౌన్సిలర్లు, విద్యార్థి యూనియన్ నాయకులు, బంజార నాయకులైన లక్ష్మణ్‌నాయక్, వాసు, నాగేందరన, చందునాయక్, ధర్మ భిక్షం, రవి, లచ్చిరాం, సురేష్, శంకర్, దేవి మంగమ్మ, బుజ్జమ్మ, జ్యోతి సరస్వతి విమల పాల్గొన్నారు.




## ఎస్సై భాగ్యరాజ్‌ను కలిసిన పలువురు



*వైరా, ఫిబ్రవరి20,(ప్రభాతవార్త):*

వైరా ఎస్సైగా బాధ్యతలు చేపట్టిన ఏవిఎస్.భాగ్యరాజ్‌ను హ్యూమన్ రైట్స్ ఫౌండేషన్, బహుజన అభ్యుదయ సేవా సమితి కమిటీ సభ్యులు పోలీస్‌స్టేషన్‌లో మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందించి శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా హ్యూమన్ రైట్స్ ఫౌండేషన్ జిల్లా కార్యదర్శి ఆదూరి మణి, బహుజన అభ్యుదయ సేవా సమితి వైస్ ప్రెసిడెంట్ తాము చేస్తున్న సేవా కార్యక్రమాలను వివరించారు. వారు చేస్తున్న కార్యక్రమాలను ఉద్దేశించి ఎస్సై భాగ్యరాజ్‌ను అభినందిస్తూ మీరు చేస్తున్న కార్యక్రమాలకు తనవంతు సహాయ సహకారం అదిస్తానని వారికి తెలియజేశారు.

## ఖేలో ఇండియా సెంటర్ ప్రారంభోత్సవం

*పాలకుర్తి, ఫిబ్రవరి20 (ప్రభాతవార్త) :*



పాలకుర్తి మండలం చెన్నూరు గ్రామంలో తెలంగాణ ప్రభుత్వం జనగామ జిల్లా యువజన క్రీడల శాఖ కార్యాలయం జిల్లాస్థాయి ఖేలో ఇండియా సెంటర్ ప్రారంభోత్సవం చైర్మన్, రాష్ట్ర క్రీడా ప్రాధికార సంస్థ హైదరాబాద్ అనుమతితో జనగామ జిల్లాలో నూతనంగా కబడ్డీ క్రీడకు గాను జిల్లాసాథయి ఖేలో ఇండియా సెంటర్‌ను స్థానిక పాలకుర్తి మండలం చెన్నూరు గ్రామంలో మంగళవారం జిల్లా యువజన క్రీడలశాఖ అధికారి ఆదేశానుసారం కబడ్డీ అకాడమీ ప్రారంభించారు. ఖేలో ఇండియా సెంటర్ కోచ్ ఒరుగంటి సురేష్ నేషనల్ కబడ్డీ ప్లేయర్ ఉదయం సాయంత్రం వేళలో నిర్వహించబడుతుందని, ఆసక్తి ఉన్న క్రీడాకారులు తమ అకాడమీలో పేరు నమోదు చేసుకోవాల్సిందిగా, కోచ్‌ను 7661095550 నంబర్‌ను సంప్రదించాలని తెలిపారు. కార్యక్రమంలో సభ అధ్యక్షురాలు పాఠశాల హెచ్ఎం మేరియా జాత్రుత, ఎస్ఐ లింగారెడ్డి, మహాత్మా స్పోర్ట్స్ క్లబ్ అధ్యక్షులు గంట రవీందర్, మండల నోడల్ ఆఫీసర్ పోతుగంటి నర్సయ్య, ఎంపీటీసీ పుస్కూరి కళింగరావు, మాజీ ఎంపీపీ కారుపోతుల శ్రీనివాస్, దొంతమల్ల గణేష్, ఎస్ఎం సీతాజా, పీఈటీ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## కొమ్మూరి పిచ్చికూతలు మానుకోవాలి

*బచ్చన్నపేట, ఫిబ్రవరి20 (ప్రభాతవార్త) :*

అసెంబ్లీ ఎన్నికల్లో ఓటమి చవిచూసిన జనగామ డీసీసీ అధ్యక్షులు కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి మతిభ్రమించి పిచ్చికూతలు కూస్తు పల్లా బోగస్ ఓట్లతో గెలిచినట్లు ఇష్టం వచ్చినట్లు వాగితే చూస్తూ ఊరుకోమని బచ్చన్నపేట బీఆర్ఎస్‌పార్టీ యూత్ మండల అధ్యక్షుడు వడ్డేపల్లి ఉపేందర్‌రెడ్డి అన్నారు. మంగళవారం మండలకేంద్రంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఎన్నికలలో గెలుపు ఓటములు సహజమని, ఓటమిని జీర్ణించుకోలేక మతిభ్రమించి కొన్ని రోజుల నుంచి కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి దొంగ ఓట్లతో గెలిచాడని కామెంట్ చేయడం విడ్డూరంగా ఉందన్నారు. ప్రజల ఆదరణతో ప్రజల ఓట్లతో గెలిచిన ఎమ్మెల్యే పల్లాపై ఇలాంటి వ్యాఖ్యలు చేస్తే సహించేది లేదన్నారు.

## ఆర్టీసీ సేవలను సద్వినియోగం చేసుకోవాలి

*రఘునాథపల్లి, ఫిబ్రవరి20 (ప్రభాతవార్త) :*



ప్రయాణీకుల సౌకర్యం కోసం ఆర్టీసీ ప్రవేశపె డుతున్న పలు సేవలను సద్వినియోగం చేసుకో వాలని జిల్లా జడ్పీటీసీల ఫోరం అధ్యక్షుడు బొల్లం అజయ్, ఎంపీపీ మేకల వరలక్ష్మి, తాజీమాజీ సర్పంచ్ పోకల శివకుమార్ అన్నారు. మండలకేంద్రంలోని స్థానిక బస్టాండ్‌లో జనగామ డిపో మేనేజర్ జ్యోత్స్న మేడారం వెళ్లే భక్తులకోసం మంగళవారం బస్సు సర్వీసులను అందుబాటులో ఉంచారు. ఈసందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో వారు పాల్గొని మేడారం బయలుదేరే బస్సులను ప్రారంభించారు. అనంతరం వారు మాట్లాడుతూ గతంలో కూడా రఘునాథపల్లి నుంచి మేడారం వెళ్లేందుకు బస్సులను ఏర్పాటు చేశారని, ఈ సంవత్సరం కూడా మేడారంకు వెళ్లేందుకు బస్సులు ఏర్పాటు చేయడం అభినందనీయమని అన్నారు. మండలంలోని ఆయా గ్రామాల ప్రజలు ఆర్టీసీ సేవలను వినియోగించుకుంటు సురక్షిత ప్రయాణం చేయాలని సూచించారు. కార్యక్రమంలో యాదరాములు, భిక్షపతినాయక్, జాలయ్య, సోమేశ్వర్, కోళ్లరవిగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## కులంపేరుతో దూషించిన వ్యక్తులపై కేసునమోదు

*రఘునాథపల్లి, ఫిబ్రవరి20 (ప్రభాతవార్త) :*

కులం పేరుతో దూషించిన నలుగురు వ్యక్తులపై కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ రఘుపతి తెలిపారు. మండలంలోని కోమల గ్రామానికి చెందిన మేకల నరేందర్, ఖిలాషాపురంలో గాది మల్లికాంబవద్ద రెండు ఎకరాల 20గుంటల వ్యవసాయభూమి కొనుగోలు చేశాడు. ఇది జీర్ణించుకోలేని పక్క రైతులు జిట్టె కొమురయ్య, జిట్ట శోభ, జిట్టరాజు, కంబాల సాంబరాజు కులం పేరుతో దూషిస్తూ మాపక్కన ఉన్న భూమిని ఎలా కొంటావని రాళ్లతో దాడిచేశారని అంతేగాకుండా సుమారు 20కడీలు ధ్వంసం చేశారని తెలిపారు. ఈమేరకు బాధితుడు నరేందర్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు వారిపై కేసునమోదు చేసినట్లు ఎస్ఐ తెలిపారు.

## కొమ్మూరిని కలిసిన ఏసీపీ దామోదర్‌రెడ్డి



*ప్రభాతవార్త ప్రతినిధి,జనగామ :*

జనగామ కాంగ్రెస్‌పార్టీ డీసీసీ అధ్యక్షులు, నియోజకవర్గ ఇన్‌చార్జి కొమ్మూరి ప్రతాప్‌రెడిని ఏసీపీ దామోదర్‌రెడ్డి మంగళవారం మర్యాద పూర్వకంగా కలిసి మొక్కను అందచేశారు. జనగామ ప్రాంత ఏసీపీగా పదవీబాధ్యతలు తీసుకున్న అనంతరం కొమ్మూరి ప్రతాప్‌రెడ్డిని ఏసీపీ దామోదర్‌రెడ్డి కలిసారు. ఈసందర్భంగా వారు ఇరువురు కూడా జనగామ ప్రాంత శాంతి భద్రతల గురించి కొద్దిసేపు చర్చించుకున్నట్లు తెలిపారు.

# దొంగ ఓట్లతో గెలిచిన పల్లాకు మాట్లాడే అర్హతలేదు..!

**-జనగామ అభివృద్ధికోసం రూ.25కోట్ల నిధులు మంజూరు**

**-పార్టీ కార్యకర్తలే సర్వస్వం**

**- డీసీసీ అధ్యక్షులు కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి**

*ప్రభాతవార్త ప్రతినిధి,జనగామ :*

అనురాగ్ విద్యాసంస్థల్లోని పిల్లలను తీసుకొని వచ్చి ఓటునమోదు చేసుకుని దొంగ గెలుపు గెలిచిన పల్లా రాజేశ్వర్‌రెడ్డికి మాట్లాడే అర్హతలేదని జనగామ డీసీసీ అధ్యక్షులు, నియోజకవర్గ ఇన్‌చార్జి కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి ఆరోపించారు. జనగామ జిల్లా కాంగ్రెస్‌పార్టీ కార్యాలయంలో మంగళవారం నిర్వహించిన



విలేకరుల సమావేశంలో కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి మాట్లాడుతూ జనగామ అభివృద్ధి పనులకోసం రూ.25కోట్లు మంజూరయ్యాయని, జనగామ పట్టణప్రాంతం సుందరీకరణ చేయడంతోపాటుగా గ్రామాల అభివృద్ధికోసం సమస్యల పరిష్కారానికి శాయశక్తులా కృషిచేస్తానని, అలాగే కాంగ్రెస్ ప్రభుత్వం సిద్ధంగా ఉందన్నారు. పట్టణ, పల్లెప్రాంతాలలో తాగు, సాగునీటికి ఇబ్బంది లేకుండా చేస్తానన్నారు. పార్టీ కార్యకర్తలే నాకు సర్వస్వమని వారికి ఎప్పటికీ అండగా ఉంటానని తెలిపారు. ప్రజలకు ఆదర్శంగా ఉండవలసిన ఎమ్మెల్యే అవినీతికి పాల్పడుతున్నాడని, అనురాగ్ విద్యాసంస్థల్లోని పిల్లలను తీసుకొని వచ్చి ఓటునమోదు చేసుకుని దొంగ గెలుపు గెలిచిన పల్లా రాజేశ్వర్‌రెడ్డికి మాట్లాడే అర్హతలేదని ఆరోపించారు. ఎన్నికల్లో గెలుపు ఓటమిలు సహజమని, కాంగ్రెస్‌పార్టీ జెండా ఎత్తుకొని పనిచేసిన కార్యకర్తలతోపాటు నియోజక వర్గ ప్రజలకు ఇబ్బందులు లేకుండా చూసుకుంటానని తెలియచేశారు. జనగామ సీనియర్ నాయకులు, పీసీసీ సభ్యులు చెంచారపు శ్రీనివాస్‌రెడ్డి, సర్వల నర్సింగరావు, మహిళా కాంగ్రెస్ జిల్లా అధ్యక్షురాలు బడికె ఇందిర, యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు శివరాజ్ యాదవ్, 16వ వార్డు కౌన్సిలర్ గాదెపాక రామచంద్రం, మేడ శ్రీనివాస్, ఆలేటి సిద్దిరా ములు, డీసీసీ కార్యదర్శి గంగం నర్సింహారెడ్డి, అందాలు, మున్నీబేగం, సంజీవరెడ్డి, మచ్చ ప్రవీణ్, స్టాలిన్ పాల్గొన్నారు.

## సమ్మక్క సారలమ్మ జాతర పనుల పరిశీలన



*తరిగొప్పుల, ఫిబ్రవరి20 (ప్రభాతవార్త) :*

మండలకేంద్రంలోని బొత్తలపర్రె బొంతగట్టు నాగారం గ్రామాల మధ్యన గల ఏడు పోచమ్మల గుడివద్ద వెలసిన సమ్మక్క సారలమ్మ జాతర ఏర్పాట్లను కమిటీ చైర్మన్ సభావట్ రాజు, పంచాయతీ కార్యదర్శులు మంగళవారం సందర్శించారు. చైర్మన్ రాజు మాట్లాడుతూ జాతరకు వచ్చే భక్తులు స్నానాలు చేసుకొనుటకు వీలుగా కనీస సౌకర్యాలు, మరుగుదొడ్లు, క్లీనింగ్, తాగునీరు అన్ని ఏర్పాట్లు చేశామని, హన్మకొండ, హుస్నాబాద్, జనగామ నుంచి జాతరకు బస్సు సౌకర్యాలు ఉన్నాయని, దాదాపు 50 వేల మంది అమ్మవార్లను దర్శించుకునే అవకాశం ఉందని తెలిపారు.

## శివాలయం నూతన కమిటి ఎన్నిక



**కల్లూరు, ఫిబ్రవరి 20, ప్రభాతవార్త**

కల్లూరు మండల పరిధిలోని పుల్లయ్య బంజర కాశ్మీర మహాదైవక్షేత్రం శివాలయం అధ్యక్షునిగా మాడిశెట్టి వెంకటేశ్వరరావు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. మంగళవారం సత్తుపల్లి ఎమ్మెల్యే మట్టా రాగమయి, రాష్ట్ర కాంగ్రెస్‌నాయకులు మట్టా దయానంద్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఆలయ కమిటీ ఎన్నికల్లో మరి కొందరిని కార్యవర్గ సభ్యులుగా ఎమ్మెల్యే ప్రకటించారు. ఆయన ఎన్నిక పట్ల గ్రామ ప్రముఖులు కాంగ్రెస్ నాయకులు హర్షం వ్యక్తం చేస్తూ అభినందించారు. ఈ కార్యక్రమంలో నాయకులు పసుమర్తి చందర్‌రావు, పెద్దబోయిన నరసింహారావు, కిష్టంశెట్టి ఏడుకొండలు, బుర్రి వీరయ్య, తండు రాములు, జక్కు కృష్ణయ్య, బుర్రి లక్ష్మీనారాయణ, బుర్రి వెంకటరామయ్య, పెద్దపులి వెంకటేశ్వరరావు, బందుల రాధాకృష్ణమూర్తి, మాడిశెట్టి శ్రీనివాసరావు, బుర్రి పెద్ద లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు.




## ఎంపి వద్దిరాజును సత్కరించి శుభాకాంక్షలు తెలిపిన సండ్ర

**పెనుబల్లి, ఫిబ్రవరి 20, ప్రభాతవార్త**



కేసీఆర్ ఆశీర్వాదంతో రాజ్యసభకు తిరిగి ఏకగ్రీవంగా ఎన్నికవుతున్న సందర్భంగా ఎంపి వద్దిరాజు రవిచంద్రను మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య కలిసి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. మంగళవారం హైద్రాబాద్‌లోని నివాసంలో ఎంపి రవిచంద్రను సండ్ర వెంకట వీరయ్య కలిసి పుష్పగుచ్ఛం అందజేసి శాలువాలతో సత్కరించి, శుభాకాంక్షలు తెలిపారు. రవిచంద్రను మరలా రాజ్యసభకు ఎంపిక చేయడం పట్ల కేసీఆర్‌కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పసుమర్తి వెంకటేశ్వర్‌రావు తదితరులున్నారు.

## స్పెషలాఫీసర్ల పరిపాలనపై మంత్రి సీతక్క వీడియో కాన్ఫరెన్స్

**కల్లూరు, ఫిబ్రవరి 20, ప్రభాతవార్త**

తెలంగాణ ప్రభుత్వం పంచాయితీ రాజ్ అండ్ గ్రామీణ అభివృద్ధి శాఖ మంత్రి ధనసరి సీతక్క పంచాయితీ స్పెషలాఫీసర్ల పరిపాలనపై మంగళవారం నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్ సమావేశంలో కల్లూరు మండల అధికారులు పాల్గొన్నారు. గ్రామీణాభివృద్ధి శాఖ ముఖ్య కార్యదర్శి సందీప్‌కుమార్ సుల్తానియా పాల్గొన్న ఈ కాన్ఫరెన్స్‌లో ముఖ్యమైన గ్రామపంచాయితీలకు రాబోయే త్రాగునీటి ఎద్దడి తట్టుకునే విధంగా ప్రణాళికలు చేయాలని, 7వ తేదీ నుండి 15వ తేదీ వరకు స్పెషల్ డ్రైవ్ పారిశుద్ధ్యం, త్రాగునీటి సరఫరా గురించి, ఉపాధి హామీ పథకం అందరికీ పని కల్పించాలని, త్రాగునీరు సరఫరా నిర్వహించాలని, గ్రామపంచాయితీల అభివృద్ధిలో మహిళా సంఘాలకు, యువతకు, సామాజిక అభివృద్ధికి చైతన్య కార్యక్రమాలకు భాగస్వామ్యం కల్పించాలని తెలిపారు.



## డిగ్రీ విద్యార్థుల ప్రవేశ పరీక్ష బ్రోచర్‌ను విడుదల చేసిన ఎమ్మెల్యే



**సత్తుపల్లి,ఫిబ్రవరి 20, ప్రభాతవార్త:**

సత్తుపల్లి జేవీఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో 2024-25 విద్యా సంవత్సరానికి డిగ్రీలో చేరే విద్యార్థుల కోసం మంగళవారం ఎమ్మెల్యే డా. రాఘమయి దయానంద్ బ్రోచర్‌ను మంగళవారం విడుదల చేశారు. కళాశాలలో 48 సంవత్సరాలుగా గ్రామీణ ప్రాంతాలకు చెందిన విద్యార్థినీ, విద్యార్థులకు విద్యా అవకాశాలు అందిస్తూ కళాశాల ప్రగతి పథంలో నడుస్తుందని కళాశాల ప్రిన్సిపల్ డా. కె. విజయ్ కుమార్ తెలిపారు. ఇంటర్మీడియట్ పూర్తి చేసి డిగ్రీలో ప్రవేశం పొందే విద్యార్థినీ, విద్యార్థులకు కళాశాలలలో ప్రాధాన్యతలు మరియు అన్ని సౌకర్యాలు కల్పించడం జరుగుతుందని, ఈ కళాశాలకు అత్యున్నత న్యాక్ ఎ గ్రేడ్ కలిగి ఐఎస్ఓ 9001-2015 సర్టిఫికేషన్ మరియు డిస్ట్రిక్ గ్రీన్ చాంపియన్ అవార్డు పొంది జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో కళాశాల విద్యార్థుల రాణింపు వంటి పలు విశిష్టతలు కలిగి ఉన్న కళాశాలగా పేరొందిందని అన్నారు. బీఏ, బీకామ్, బీఎస్సీ మరియు పలు కోర్సుల ప్రవేశం కోసం దోస్త్ ఆన్‌లైన్‌లు జరుగుతాయని ప్రిన్సిపల్ విజయ్ కుమార్ తెలిపారు. కళాశాల సాధించిన ప్రగతిని ప్రిన్సిపల్ మరియు అ ధ్యాపక బృందం ఎమ్మెల్యే డా. రాఘమయికి వివరించడంతో ఆమె ప్రిన్సిపల్‌ను మరియు సిబ్బందిని అభినందించారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ వీరన్న, ఐక్యూఎసి కో ఆర్డినేటర్ బి. రామచంద్రరావు, అకాడమిక్ కో ఆర్డినేటర్ ఎం. రాంబాబు, డా. వినోద్ కుమార్, పీర్ సాహెబ్, ఎం. మాధవి, డా. విజయలక్ష్మి, డా. వీరారెడ్డి, డా. చెన్నారావు, డా. కృష్ణారావు మరియు అధ్యాపక, అధ్యాపకేతర బృందాలవారు పాల్గొన్నారు.

## లక్పతి దీదీ పై మహిళలకు శిక్షణ



**సత్తుపల్లి,ఫిబ్రవరి 20, ప్రభాతవార్త:**

మహిళలు ఆర్థికంగా వారి కాళ్లపై వారు నిలబడే విధంగా కేంద్ర ప్రభుత్వం దేశ వ్యాప్తంగా లక్పతి దీదీ పథకాన్ని ప్రవేశ పెట్టిందని, ఈ పథకంపై సత్తుపల్లి మండల మహిళా సమాఖ్య కార్యాలయంలో మంగళవారం మండలంలోని మహిళా సమాఖ్య సభ్యులకు పై పథకంపై అవగాహన కల్పించడం జరిగింది. నూతనంగా ప్రవేశ పెట్టిన ఈ పథకం దేశంలో చాలా మంది బలహీన వర్గాలకు చెందిన మహిళలు ఆర్థికంగా వారి కాళ్లపై వార నిలబడటానికి మహిళలకు రూ. 5 లక్షల రుణం అందజేసి వారి వారి వ్యాపారాలు ప్రారంభించుకొని ఆర్థిక స్థితి గతులను మెరుగు పరుచుకోవడానికి సహాయ పడుతుందని శిక్షకులు డిపిఎం శ్రీనివాస్, ఏపిఎం నాగపుల్లారావులు అవగాహన కల్పించారు. ఈ పథకం పొందడానికి స్వయం సహాయక సంఘాల్లో మహిళలు సభ్యులుగా ఉంటూ ఆయా గ్రూప్‌లలో తీసుకున్న రుణాలను ఎటువంటి పెండింగ్‌లు లేకుండా రెగ్యులర్ కట్టే గ్రూప్‌ల మహిళలు ఈ పథకానికి అర్హులని అన్నారు. దేశ వ్యాప్తంగా అర్హులైన మహిళలకు రూ. 150 కోట్లు ఆర్థిక సాయం అందజేయగా, 11 లక్షల 24 వేల మంది మహిళలు లబ్ధి పొందుతున్నారని వారు వివరించారు. ఈ పథకం కింద విస్తరాకులు, పిండి మిల్లులు, బట్టలు, కుట్టు మిషన్‌లు తదితర వ్యాపారాలకు ఈ పథకం కింద రుణాలు ఇవ్వనున్నట్లు శిక్షకులు డిపిఎం శ్రీనివాస్, ఏపిఎం నాగపుల్లారావులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఏపిఎం కె.వి సుబ్బారావు, ద్వాక్రా ఈవో రత్న కుమారి, ఎంఎస్ సెక్రటరీ సరోజిని, డిఎం ఎస్. జనార్ధన్‌రావు, సిసిలు పి. రామారావు, శ్రీనివాస్, కృష్ణయ్య, నరేంద్ర , శ్రీనిధి మేనేజర్‌లు చంటి, ఎంఎఎస్ఎ ఇందిర, సివో బాబాబురావు హాజరైన వారిలో ఉన్నారు.

## అంగన్‌వాడీలో కలుషిత ఆహారం అస్వస్థతపై కలెక్టర్‌కు చేరిన నివేదిక



**కల్లూరు, ఫిబ్రవరి 20, ప్రభాతవార్త**



మండల పరిధిలోని కిష్టయ్య బంజర గ్రామంలో గత వారం రోజుల క్రితం అంగన్‌వాడీ కేంద్రంలో కలుషిత ఆహారం తిని నలుగురు అస్వస్థతకు గురైన విషయమై కలెక్టర్ అశోక చక్రవర్తికి విచారణకు ఆదేశాలు జారీచేశారు. తహశీల్దార్ పులి సాంబశివుడు, సిబ్బంది అంగన్‌వాడీ కేంద్రంను సందర్శించి, కలుషిత ఆహారం అస్వస్థతపై క్షేత్రస్థాయిలో విచారణ చేశారు. విచారణ అనంతరం తదుపరి నివేదిక తహశీల్దార్‌ద్వారా ఆర్డీఓకు చేరగా తదుపరి నివేదిక కలెక్టర్‌కు విచారణ నివేదిక పంపించినట్లు ఆర్డీఓ తెలిపారు.

## ఋణాలు సక్రమంగా చెల్లించి తిరిగి పొందండి



**కల్లూరు, ఫిబ్రవరి 20, ప్రభాతవార్త**

తీసుకున్న ఋణాలు సద్వినియోగం చేసుకుని సక్రమంగా చెల్లించి తిరిగి ఋణాలు పొందాలని మండల పరిధిలోని ఖాన్‌ఖాన్‌పేట గ్రామీణ వికాస్ బ్యాంక్ మేనేజర్ రవికుమార్ అన్నారు. మంగళవారం ఉషోదయ మండల మహిళా సమాఖ్య స్త్రీ శక్తి భవన్‌నందు నిర్వహించిన నెలవారీ సమావేశంలో అన్ని గ్రామ సమాఖ్య అధ్యక్షురాలు, మండల సమాఖ్య ప్రతినిధులు, సీసీలు పాల్గొని జెండర్ ప్రతిజ్ఞలో పాల్గొన్నారు. ఈ సమావేశంలో తెలంగాణ గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థ సెర్ప్ చేపడుతున్న కార్యక్రమాలను బ్యాంక్ లింకేజి లోకోస్ యాప్ గురించి ఏపిఎం ఎం. వెంకట రామారావు వివరించారు. ఈ కార్యక్రమంలో కమ్యూనిటి కోఆర్డినేటర్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజాప్రతినిధులు ప్రజల్లో నిలిచిపోవాలి

**నల్లబెల్లి, ఫిబ్రవరి 20, ప్రభాతవార్త**

ప్రజాప్రతినిధులు అంటే ప్రజల్లో ఎల్లకాలం నిలిచిపోయేలా అందుబాటులో ఉండి విధంగా అభివృద్ధి పనులు చేపట్టి కలకాలం ప్రజలకు గుర్తుండేలా ఉండాలని నల్లబెల్లి జడ్పిటిసి, జడ్పిఫ్లోర్‌లీడర్ స్వప్న సుదర్శన్‌రెడ్డి పేర్కొన్నారు. మండలంలోని రాంపూర్ గ్రామంలో ఇటీవల పదవీవిరమణ పొందిన 29మంది సర్పంచ్‌లకు సన్మాన కార్యక్రమం ఎంపిపి ఊడ్గుల సునిత ప్రవీణ్‌గౌడ్ ఆధ్వర్యంలో మంగళవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న జడ్పిఫ్లోర్‌లీడర్ పెద్ది స్వప్న సుదర్శన్‌రెడ్డి మాట్లాడుతూ ప్రతి వ్యక్తి రాజకీయం అనేది పక్కన పెట్టి ప్రజాప్రతినిధిగా విధులు నిర్వహించినప్పుడు పారదర్శకంగా విధుల పట్ల బేదాభిప్రాయం లేకుండా వ్యవహరిస్తే ఆ వ్యక్తి చిరస్థాయిగా ప్రజల్లో గుర్తుండి పోతారని ఆమె పేర్కొన్నారు. రాజకీయం అనేది ఎన్నికల సమయంలో తప్ప మిగతా సమయాల్లో మనం ప్రజలు ఎన్నుకున్న వ్యక్తులుగా గుర్తుండి మనం చేసే అభివృద్ధితో పాటు ప్రజలకు అందించే ప్రభుత్వ పథకాలను నేరుగా అందేలా చూడటమే ప్రజాప్రతినిధుల కర్తవ్యం అన్నారు. ఐదు సంవత్సరాలు సర్పంచ్‌లుగా పదవిని పూర్తి చేసుకొని పదవీ విరమణ పొందుతున్న సర్పంచ్‌లకు ఆమె వీడ్కోలు పలికారు. అనంతరం ఆయా గ్రామాల సర్పంచ్‌లు మాట్లాడుతూ వారి పదవీకాలంలో ఉన్న కష్టాలు, సుఖాలను అధికారుల ముందు ఒకరికొకరుగా తెలియజేసుకున్నారు. పదవీ విరమణ పొందిన సర్పంచ్‌లకు శాలువా కప్పడంతో పాటు జ్ఞాపికలను అందించి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ రాజేష్, ఎంపిడివో జీ.నర్సింహామూర్తి కూచన ప్రకాష్, గందె శ్రీలత పాల్గొన్నారు.

# బాధిత కుటుంబాలకు బిఆర్ఎస్ అండ

**ఖమ్మం రూరల్, ప్రభాతవార్త**

ఇటీవల మున్నేరు వరదల్లో మృతి చెందిన జలగం నగర్‌కు చెందిన పెండ్ర సతీష్ భార్య శృతికి రెండు లక్షలు, ఇటీవల డేర్ కాలేజి వద్ద రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన ముత్తగూడెం వాసి రొంటె మునేశ్వరరావు తండ్రి రొంటె వెంకన్నకు రెండు లక్షల చెక్కులను సోమవారం



బిఆర్ఎస్ కార్యాలయంలో పంపిణీ చేశారు. బాధిత కుటుంబాలకు బిఆర్ఎస్ అధ్యక్షులు కల్వకుంట్ల చంద్రశేఖర్, పాలేరు మాజీ ఎమ్మెల్యే కందాళ ఉపేందర్ రెడ్డి సూచనలతో రూరల్ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు బెల్లం వేణుగోపాల్ చేతుల మీదుగా బాధిత కుటుంబాలకు చెక్కులు అందజేశారు. ఈ సందర్భంగా బాధిత కుటుంబ సభ్యులు మాట్లాడుతూ కుటుంబ పెద్దను ప్రమాదంలో పోగొట్టుకుని దిక్కు తోచని స్థితిలో ఉన్న తమకు బిఆర్ఎస్ పార్టీ రెండు లక్షలు ఇచ్చి తమను ఆదుకున్నందుకు కేసిఆర్, కందాళకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా కందాళ ఉపేందర్ రెడ్డి ఫోనులో బాధిత కుటుంబాలతో మాట్లాడి పరామర్శించి అండగా ఉంటామని అన్నారు. బెల్లం వేణుగోపాల్ మాట్లాడుతూ పార్టీ



కోసం పని చేసే కార్యకర్త కుటుంబాన్ని ఆదుకోవాలని, కేసిఆర్ పార్టీ సభ్యత్వంతో బీమా ప్రారంభించి ఎన్నో కుటుంబాలను ఆదుకున్న పార్టీ బిఆర్ఎస్ పార్టీ అని బాధిత కుటుంబాలను హైదరాబాద్ రాష్ట్ర కార్యాలయానికి తీసుకెళ్లి వారికి సాయంగా ఉన్న శీలం రవికుమార్‌ను గ్రామశాఖ నాయకులను అభినందించారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు గ్రామశాఖ నాయకులు పాల్గొన్నారు.

### బిఆర్ఎస్ సభ్యులకు బీమా భరోసా
### -బాధిత కుటుంబాలకు ఇన్సూరెన్స్ చెక్కుల పంపిణీ

నేలకొండపల్లి, ఫిబ్రవరి 20 ప్రభాతవార్త:

బిఆర్ఎస్ పార్టీ కుటుంబ సభ్యులకు ఇన్సూరెన్స్ బీమా భరోసా ఉంటుందని నేలకొండపల్లి మండల బిఆర్ఎస్ అధ్యక్షుడు ఉన్నం బ్రహ్మయ్య వెల్లడించారు. ఇటీవల బిఆర్ఎస్ పార్టీకి చెందిన నేలకొండపల్లి, అజయ్‌తండా, అప్పలనర్సింహపురం గ్రామాలకు చెందిన హరి వీరస్వామి, బాణోత్ బాలాజీ, కర్లపూడి నాగరాజు మృతి చెందారు. మృతి చెందిన వారందరు బిఆర్ఎస్ పార్టీ సమూహ ప్రమద బీమా కల్గి ఉండటంతో బీమా నుంచి మంజూరైన రూ.2లక్షల ఇన్సూరెన్స్ చెక్కులను మంగళవారం నేలకొండపల్లి మండల బిఆర్ఎస్ పార్టీ కార్యాలయం నందు మృతుల కుటుంబాలకు ఆయన అందచేసారు. ఈ సందర్భంగా ఉన్నం బ్రహ్మయ్య మాట్లాడుతూ మృతుల కుటుంబ సభ్యులతో పాలేరు మాజీ శాసనసభ్యుడు కందాళ ఉపేందరరెడ్డి ఫోన్‌లో మాట్లాడి వారికి మనోధైర్యంను కల్పించి నేనునా ్ననని భరోసా



ఇచ్చారని ఆయన చెప్పారు. బిఆర్ఎస్ కుటుంబ సభ్యులకు బిఆర్ఎస్ అధినేత, మాజీ ముఖ్యమంత్రి కేసిఆర్ ప్రమాద బీమా కల్పించి ఆర్థిక సహాయంగా అండగా ఉన్నారని ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో జెడ్పీ వైస్‌చైర్మన్ మరికంటి ధనలక్ష్మీ, స్థానిక మండల పరిషత్ కోఆప్షన్ మెంబర్ ఎండి వాజిద్, పట్టణ బిఆర్ఎస్ కార్యదర్శి గొలుసు రవి, నేలకొండపల్లి ఎంపిటిసి మెంబర్ శీలం వెంకటలక్ష్మీ, బిఆర్ఎస్ నాయకులు మరికంటి రేణుబాబు, చెరువు నర్సింహరావు, బాణోత్ శంకర్, యలమంద, బట్టపోతుల ప్రకాషం, మాదాసు ఆదాం తదితరులు పాల్గొన్నారు.

# పేదల సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తున్నాం

**-ఎమ్మెల్యే సత్యనారాయణ రావు**

**-గూడెపల్లిలో రైతులకు**

**అసైన్డ్ పట్టాలు పంపిణీ**

**రేగొండ, ఫిబ్రవరి 20, ప్రభాతవార్త**

ప్రజల సంక్షేమమే లక్ష్యంగా పనిచేస్తున్నామని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. మంగళవారం మండలంలో పలు అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే ముఖ్యఅతిధిగా హజరై శంకుస్థాపన చేశారు. రేపాకపల్లిలో రూ.20లక్షలు, రేపాకలో రూ.30లక్షలు, నాగూర్లపల్లిలో రూ.10లక్షలు, రాయపల్లిలో రూ.10లక్షలు, రంగయ్యపల్లిలో రూ.20లక్షలు, లింగాల గ్రామంలో రూ.40లక్షలు, కొడవటంచ గ్రామంలో రూ.20లక్షలు, గూడపల్లి గ్రామంలో రూ.10లక్షలు, బాగిర్తిపేట గ్రామంలో రూ.10లక్షలు, రూగొండలో రూ.50లక్షలు, జగ్గయ్యపేటలో రూ.40లక్షలు, తిరుమలగిరిలో



రూ.10లక్షలు, నారాయణపురంలో, వెంకటేశ్వర్ల పల్లిలో రూ.30లక్షలు, చిన్న కోడేపాకలో రూ.30లక్షలు, రూపిరెడ్డిపల్లి రూ.20లక్షలు గ్రామంలో సీసీ రోడ్ల నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. ఐకేపి ఆధ్వర్యంలో మహిళలకు కుట్టు శిక్షణ నిర్వహించి కుట్టుమిషన్‌లను అందజేశారు. మండలంలోని గూడపల్లి గ్రామంలో 40మంది రైతులకు 29ఎకరాల 28గుంటలగాను అసైన్డ్ పట్టాలను అందజేశారు. ఆయా గ్రామాలలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడారు. మండలంలో సీసీ రోడ్లతో పాటు ప్రతి గ్రామాన్ని అభివృద్ధి చేస్తానని హమీ ఇచ్చారు. బాగిర్థిపేట క్రాస్ రోడ్డు నుండి నిర్మించేందుకు వారం పది రోజుల్లో శంకుస్థాపన చేస్తానని హమీ ఇచ్చారు. ఇప్పటికే రోడ్డు నిర్మాణానికి అయ్యే నిధుల కోసం ప్రతిపాదనలు పంపించినట్లు తెలిపారు. ఈప్రాంత ఇలవేల్పు దైవమైన కొడవటంచ లక్ష్మీ నరసింహా స్వామి అలయ అభివృద్ధికి కోటి రూపాయల నిధులను మంజూరు చేయాలని జిల్లా కలెక్టర్‌ను కోరారు. కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా, ఎంపిపి పున్నం లక్ష్మీ-రవి, పిఏసిఎస్ చైర్మన్ నడిపెల్లి విజ్జన్‌రావు, ఎంపిడిఒ వెంకటేశ్వర్లు, తాసీల్దార్ సత్యనారాయణ స్వామి, నాయకులు నాయినేని సంపత్ రావు, గాజర్ల అశోక్, పుల్యారి బాబురావు, బండి మహేందర్ గౌడ్, సూరం వీరేందర్, గుటోజు కిష్టయ్య, ఇప్పకాయల నరసయ్య, దుగ్యాల రాజేశ్వర రావు, చిగురుమామిడి కుమారస్వామి, ముల్కనూరు భిక్షపతి, ముకల భిక్షపతి, కొలేపాక సాంభయ్య తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రస్థాయి సైన్స్ టాలెంట్ టెస్ట్‌కు విద్యార్థిని ఎంపిక

**రేగొండ, ఫిబ్రవరి 20, ప్రభాతవార్త**

రాష్ట్రస్థాయి సైన్స్ టాలెంట్ టెస్ట్ రేగొండ ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థిని ఎంపికైంది. మంగ ళవారం జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో జిల్లా స్థాయి సైన్స్ టాలెంట్ టెస్టులు ఫోరం ఫర్ ఫిజికల్ సైన్స్ టీచర్స్, తెలంగాణ బయోలాజికల్ సైన్స్ ఫోరం ఆధ్వర్యంలో నిర్వహించారు. టాలెంట్ టెస్ట్‌లో జిల్లాలో 20పాఠశాలల నుండి విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు. రేగొండ మండలకేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 8వ తరగతి చదువుతున్న పోలేపాక అంజివర్షిణీ ఉత్తమ ప్రతిభ కరబరిచి రాష్ట్రస్థాయికి ఎంపికైనట్లు ఫోరం ప్రతినిధులు రఘోత్తం రెడ్డి, రాజబాబు, ప్రభాకర్ రెడ్డి, రాధాకృష్ణలు తెలిపారు. రాష్ట్రస్థాయికి ఎంపికైన అంజివర్షిణిని జిల్లా విద్యాధికారి రామ్ కుమార్, జిల్లా అడిషనల్ డైరెక్టర్ రాజేందర్, స్థానిక పాఠశాల ప్రధానోపాధ్యాయుని లక్ష్మీప్రసన్న అభినందించారు.






## సైదుబాబును అభినందించిన ఎంపిటిసి నల్లమోతు లక్ష్మయ్య

**కామేపల్లి, ఫిబ్రవరి 20 ప్రభాతవార్త:**



కామేపల్లి మండలం పింజరమడుగు ఎంపిటిసి సభ్యులు నల్లమోతు లక్ష్మయ్య నూతనంగా ఎన్నికైన రఘునాధపాలెం మండలం వెంకటపాలెం సొసైటీ చైర్మన్ రావూరి సైదుబాబును మంగళవారం అభినందించారు. ఈ సందర్భంగా పుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలిపారు. శాలువా కప్పి సత్కరించారు. సొసైటీ అభివృద్ధికి, బ్యాంకు ద్వారా రైతులకు మెరుగైన సేవలు అందించి ఆదర్శంగా నిలవాలని ఆకాంక్షించారు.

## క్రీడాకారులకు మినరల్ వాటర్ పంపిణీ



**కామేపల్లి, ఫిబ్రవరి 20 ప్రభాతవార్త:**

అయ్యప్ప సేవా సమితి ఆధ్వర్యంలో మండ్రు పుల్లయ్య గురుస్వామి సారధ్యంలో కామేపల్లిలో నిర్వహిస్తున్న కామేపల్లి, కారేపల్లి మండలాలస్థాయి క్రికెట్ టోర్నమెంట్‌లో పాల్గొంటున్న క్రీడాకారులకు చల్లటి మినరల్ వాటర్‌ను మంగళవారం కూడా పంపిణీ చేశారు. దాతలు సిలువేరు కోటేశ్వరరావు, అమిరిబోయిన తిరపయ్య, గంటా భాస్కర్, అజ్మీర రవి, నల్లమాస వీరన్నల సహకారంతో వేసవి కాలం దృష్ట్యా చల్లటి మినరల్ వాటర్‌ను పంపిణీ చేశారు. ఈ విషయంలో ప్రత్యేక చొరవ చొరవ చూపడంపట్ల మండ్రు పుల్లయ్య గురుస్వామిని క్రీడాకారులు, నిర్వాహకులు, గ్రామస్తులు అభినందించారు. ప్రజా పాలన గ్రామ సభలోపాల్గొన్న గ్రామస్తులకు కూడా పుల్లయ్య గురుస్వామిఅయ్యప్ప సేవా సమితి ఆధ్వర్యంలో మినరల్ వాటర్‌ను పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో తాళ్లూరి జనార్ధన్ గురుస్వామి, ఆరుద్రబ్రహ్మం పాల్గొన్నారు.

## అంతర్ రాష్ట్ర వంతెన వద్ద పోలీసుల తనిఖీలు



**కాళేశ్వరం, ఫిబ్రవరి 20, ప్రభాతవార్త**

జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహదేవపూర్ మండలంలోని కాళేశ్వరం అంతర్ రాష్ట్ర వంతెన వద్ద మంగళవారం కాళేశ్వరం ఎస్సై భవానీ సేన్ ఆధ్వర్యంలో వాహన తనిఖీలను నిర్వహించారు. మేడారం జాతర కావడంతో మహరాష్ట్ర, ఛత్తీస్‌ఘడ్ రాష్ట్రాల నుండి అధిక సంఖ్యలో వాహనాల రాకపోకలు ఉండడంతో తనిఖీలు చేపట్టినట్లు ఎస్సై తెలిపారు. తనిఖీలలో భాగంగా వాహనాల ధృవపత్రాలు, డ్రైవింగ్ లైసెన్స్‌లను పరిశీలించి పత్రాలు లేని వాహనదారుల వివరాలు అడిగి తెలుసుకోవడంతో పాటు వివారించారు. మేడారం జాతర సందర్భంగా వాహనాలు ఎక్కువగా వెళ్తుంటాయని కావున నెమ్మదిగా వెళ్లాలని వాహనదారులకు ఎస్సై భవానీ సేన్ సూచించారు. తనిఖీల్లో వారివెంట సివిల్ పోలీసులు, సిఆర్‌పిఎఫ్ జవాన్‌లు ఉన్నారు.

# మార్చి 18 నుంచి పదో తరగతి పరీక్షలు



- నోటిఫికేషన్ విడుదల చేసిన తెలంగాణ ప్రభుత్వం

కొత్తగూడెం ఎడ్యుకేషన్, ఫిబ్రవరి 20 – ప్రభాతవార్త: పదో తరగతి పబ్లిక్ పరీక్షలను మార్చి 18వ తేదీ నుంచి ఏప్రిల్ 2వ తేదీ వరకు నిర్వహించేందుకు తెలంగాణ రాష్ట్ర విద్యాశాఖ నోటిఫికేషన్ విడుదల చేసింది. ఇందులో భాగంగా విద్యార్థుల పరీక్షల టైంటేబుల్‌ను ప్రకటించింది. ఉదయం 9.30 గంటల నుంచి మధ్యాహ్నం 12.30 గంటల వరకు పరీక్ష జరగనుంది.

- పరీక్షల టైంటేబుల్... ఈ కింది విధంగా ఉంది...

| తేదీ | సబ్జెక్టు | పరీక్షల సమయం |
|---|---|---|
| 18.3.2024 | ఫస్ట్ లాంగ్వేజ్<br>ఫస్ట్ లాంగ్వేజ్ పార్ట్1<br>ఫస్ట్ లాంగ్వేజ్ పార్ట్2 | 9.30 – 12.30<br>9.30 – 12.50 |
| 19.3.2024 | సెకండ్ లాంగ్వేజ్ హిందీ | 9.30 – 12.30 |
| 21.3.2024 | థర్డ్ లాంగ్వేజ్ ఇంగ్లీష్ | 9.30 – 12.30 |
| 23.3.2024 | మేథమెటిక్స్ | 9.30 – 12.30 |
| 26.3.2024 | సైన్స్ (ఫిజిక్స్) | 9.30 – 11.00 |
| 28.3.2024 | సైన్స్ (బయాలజి) | 9.30 – 11.00 |
| 30.3.2024 | సోషల్ స్టడీస్ | 9.30 – 12.30 |
| 01.4.2024 | సంస్కృతం అండ్ అరబిక్ | 9.30 – 12.30 |
| 02.4.2024 | సంస్కృతం అండ్ అరబిక్ | 9.30 – 12.30 |

# నలుగురు బంగ్లాదేశీయుల అరెస్టు

- జైలుకు పంపించిన త్రీటౌన్ పోలీసులు

కొత్తగూడెం క్రైం, ఫిబ్రవరి 20 – ప్రభాతవార్త: అక్రమంగా భారతదేశంలోకి చొరబడి నకిలీ ధృవపత్రాలను సృష్టించిన నలుగురు బంగ్లాదేశీయులను త్రీటౌన్ పోలీసులు అరెస్టు చేసి జైలుకు పంపించారు. ఈ నెల 19వ తేదీన మధ్యాహ్నం ఒంటిగంట సమయంలో కొత్తగూడెం త్రీటౌన్ పోలీసు స్టేషన్ పరిధిలోని సఫాయిబస్తీలో ఒక ఇంటి నిర్మాణ పనులను చేస్తూ అనుమానాస్పదంగా కనిపించిన నలుగురు వ్యక్తులను కొత్తగూడెం త్రీటౌన్ ఎస్సై విజయ అదుపులోకి తీసుకొని విచారణ చేపట్టారు. పట్టుబడిన నలుగురు వ్యక్తులను విచారించగా బంగ్లాదేశ్ దేశానికి చెందిన వారని, అక్రమంగా మన దేశంలోకి చొరబడి ఇక్కడ నకిలీ ధృవ పత్రాలను సృష్టించుకొని ఎవరికీ అనుమానం రాకుండా జీవిస్తున్నారని తేలిందని సీఐ మురళి వెల్లడించారు. పట్టుబడిన వారిలో మహ్మద్ ఆజాద్ అలియాజ్ షేక్ ఆజాద్, మహ్మద్ రాబిన్ మియా, అలామిన్ హుస్సేన్, మోహిన్‌లు ఉన్నారు. నకిలీ ధృవపత్రాలను, బ్యాంకు పాస్‌బుక్‌లను, ఏటీఎం కార్డులను, మొబైల్ ఫోన్లను స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేసి రిమాండ్ నిమిత్తం కోర్టుకు తరలించారు. ఈ విధంగా ఎవరైనా ఇతర దేశస్తులు తమ చుట్టుపక్కల ప్రాంతాల్లో ఎవరైనా అనుమానాస్పదంగా కనిపిస్తే పోలీసులకు సమాచారం అందించాలని విజ్ఞప్తి చేశారు.

# 10వ తరగతి పరీక్షల్లో మంచి ఫలితాలు సాధిస్తే విద్యార్థులకు బంగారు భవిష్యత్తు

-ఎంఈవో సున్నం సమ్మయ్య

భద్రాచలంటౌన్, ప్రభాతవార్త : భారత విద్యార్థి ఫెడరేషన్ (ఎస్ఎఫ్ఐ) భద్రాద్రికొత్తగూడెం జిల్లా భద్రాచలం పట్టణ కమిటీ ఆధ్వర్యంలో ఫిబ్రవరి 20వ తేదీలో నిర్వహించిన మండల స్థాయి టాలెంట్ టెస్టు మొదటి రోజు భద్రాచలం మండల కేంద్రాల్లో నిర్వహించగా 1500ల మంది విద్యార్థులు ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలో చదువుతున్న 10వ తరగతి టాలెంట్ టెస్టు నిర్వహించారు. భద్రాచలం పట్టణ కేంద్రంలో నిర్వహించిన టాలెంట్ టెస్టుకు ముఖ్య అతిథిగా విచ్చేసిన భద్రాచలం విద్యాశాఖ అధికారి (ఎంఈవో) సమ్మయ్య హాజరై టాలెంట్ టెస్టు ప్రశ్న పత్రావళిని ప్రారంభించి, అనంతరం విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ .. విద్యార్థులలో సృజనాత్మకతను వెలికి తీసేందుకు, విద్యార్థుల్లో ఉన్న భయాన్ని తగ్గించేందుకు ఎస్ఎఫ్ఐ 10వ టాలెంట్ టెస్టు ఉపయోగపడుతుందని, 10వ తరగతి పరీక్షల్లో విద్యార్థులు మంచి ఫలితాలు సాధిస్తేనే బంగారు భవిష్యత్తు ఉంటుందని, కష్టపడి చదివితేనే భవిష్యత్తులో ఉన్నత శిఖరానికి వెళ్తారని ఎస్ఎఫ్ఐ విద్యార్థి సంఘం ఇలాంటి టాలెంట్ టెస్టు నిర్వహించడం చాలా మంచి కార్యక్రమమని ఆయన అన్నారు. జిల్లా అధ్యక్షుడు అభిమన్యు, భద్రాచలం నియోజకవర్గ ఇంచార్జ్ భూపేందర్ మాట్లాడుతూ .. త్వరలో జరగనున్న పబ్లిక్ పరీక్షలకు విద్యార్థులను సన్నద్ధం చేసేందుకు ఎస్ఎఫ్ఐ 10వ తరగతి విద్యార్థులకు జిల్లా, మండల స్థాయి టాలెంట్ టెస్టు నిర్వహిస్తున్నామని ఈ పరీక్ష గత 25 సంవత్సరాలుగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. విద్యారంగంలో నిష్ణాతులైన వారిచే ప్రశ్నాపత్రం రూపొందించినట్లు పేర్కొన్నారు. 10వ తరగతి పరీక్షలు సమీపిస్తున్న వేళ ఎస్ఎఫ్ఐ నిర్వహించే టాలెంట్ టెస్టు విద్యార్థుల మెదళ్ళు మానసిక అభివృద్ధికి ఉత్తేరకంగా ఉంటుందన్నారు. 10వ తరగతి విద్యార్థులు చదువుల్లో రాణించాలని, 10వ తరగతి ఉజ్వల భవిష్యత్తుకు తొలిమెట్టు అని అన్నారు. మండల స్థాయిలో రానించిన మొదటి 5 మందికి జిల్లా స్థాయి టాలెంట్ టెస్ట్ ఈ నెల 24న నిర్వహించనున్నట్లు తెలిపారు. జిల్లా స్థాయిలో రాణించిన మొదటి ముగ్గురికి రూ.5వేలు, రూ.3 వేలు, రూ.1500 షీల్డ్ అందించనున్నట్లు తెలిపారు. టాలెంట్ టెస్టుకు జిల్లా ఉపాధ్యక్షుడు సందీప్, రవీంద్ర, కార్తీక్, అరవింద్, శిరీష పాల్గొన్నారు.

# పోలీస్‌శాఖలో పనిచేసే ప్రతీ ఒక్కరూ శారీరకంగా, మానసికంగా దృఢంగా ఉండాలి



- జిల్లా నుంచి 75 మంది ఎస్‌సీటీపీసీలను ప్రాథమిక శిక్షణ కోసం ట్రైనింగ్ సెంటర్లకు తరలింపు

- జిల్లా ఎస్పీ రోహిత్‌రాజు

కొత్తగూడెం క్రైం, ఫిబ్రవరి 20 – ప్రభాతవార్త: తెలంగాణ స్టేట్ లెవల్ పోలీస్ రిక్రూట్‌మెంట్ బోర్డు ద్వారా కానిస్టేబుల్ అభ్యర్థుల భర్తీ ప్రక్రియలో భాగంగా నిర్వహించిన అన్ని పరీక్షల్లో ఉత్తీర్ణతర్జులైన జిల్లా నుంచి ఎంపికైనర 75 మంది అభ్యర్థులను తొమ్మిది నెలల ప్రాథమిక శిక్షణ నిమిత్తం మంగళవారం ట్రైనింగ్ సెంటర్లకు పంపడం జరిగిందని జిల్లా ఎస్పీ రోహిత్‌రాజు అన్నారు. సివిల్ కానిస్టేబుల్ పురుషులు 27 మందిని, సైబరాబాద్ ట్రైనింగ్ సెంటర్‌కు, సివిల్ మహిళలు 18 మందిని పీటీసీ వరంగల్‌కు, ఆర్మడ్ రిజర్వు కానిస్టేబుల్ పురుషులు 22 మందిని మెదటి బెటాలియన్ యూసుఫ్‌గూడ, ఏఆర్ మహిళలు 8 మందిని టీఎస్‌పీఏ ట్రైనింగ్ సెంటర్లకు పంపించామన్నారు. వీరిని జిల్లా పోలీస్ హెడ్ క్వార్టర్స్ నుంచి ప్రత్యేక వాహనాల్లో ఆయా ట్రైనింగ్ సెంటర్లకు శిక్షణ కోసం పంపించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ... పోలీస్‌శాఖలో పనిచేయడానికి అర్హత సాధించిన అభ్యర్థులు అందరికీ ముందుగా శుభాకాంక్షలు తెలిపారు. ప్రత్యక్షంగా ప్రజలకు సేవలు అందించడంలో పోలీసుల పాత్ర చాలా కీలకమని అన్నారు. పోలీస్‌శాఖలో పనిచేయాల్సిన ప్రతీ ఒకనకరూ శారీరకంగా దృఢంగా తయారు చేసేందుకు, ఇతర శిక్షణా తరగతులలో అందరూ మంచి ప్రావీణ్యాన్ని సాధించి విజయవంతంగా తమ శిక్షణను పూరినత చేసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏఆర్ అడిషనల్ ఎస్పీ విజయబాబు, అడ్మిన్ ఆర్ఐ రవి, ఇతర అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# చెరుపల్లి వాసికి విశ్వగురుసేవా పురస్కారం

-హై కోర్టు జడ్జీచేతులమీదుగా పురస్కారం అందుకున్న పాకాలపాటి విజయవర్మ



దుమ్ముగూడెం, ప్రభాతవార్త : దుమ్ముగూడెం మండలం చెరుపల్లి గ్రామానికి సినీ నిర్మాత, దర్శకుడు, సినీ సామాజికవేత్త పాకాలపాటి విజయవర్మ విశ్వగురుసేవా పథకాన్ని అందుకున్నారు. హైదరాబాద్‌లో మంగళవారం జరిగిన ఒక కార్యక్రమంలో హై కోర్టు జడ్జీ వేణుగోపాల్‌చేతులమీదుగా విశ్వగురు సేవా పురస్కారాన్ని ఆయన అందుకున్నారు. ప్రతిష్టాత్మక విశ్వగురు వరల్డ్ రికార్డ్ సంస్థ గ్రామస్థాయి నుండి ఉభయ తెలుగు రాష్ట్రాలలో సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్న విజయవర్మకు విశ్వగురు సేవా పురస్కారంతో సత్కరించింది. సంస్థ వ్యవస్థాపకులు సత్యవోలు రాంబాబు, రిటైర్డ్ ఐఏఎస్ లక్ష్మీకాంత్‌లు మాట్లాడుతూ .. విజయవర్మ చేస్తున్న సేవలు ఎందరికో ఆదర్శమని కొనియాడారు. ఈ సందర్భంగా అవార్డు గ్రహీత విజయవర్మ మాట్లాడుతూ .. సినీనటుడు బ్రహ్మానందం, ఆదిత్యఓం, నారీసేన వ్యవస్థాపకురాలు లతాబొట్ల, రోటరీ సంస్థ శిరిడి సాయి సంస్థాన్ యూఎస్‌ఏ, రొటేరియన్ సురేన్ వంటి ప్రముఖుల సహకారంతో కొన్ని సామాజిక కార్యక్రమాలు నిర్వహించానని భవిష్యత్తులో గ్రామీణ ప్రాంతాల్లో మరిన్ని సేవా కార్యక్రమాలు అందించనున్నట్లు ఈ సేవా పురస్కారాన్ని అందించిన విశ్వగురు వరల్డ్ రికార్డ్ సంస్థ వారికి ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.


వార్త
విలేకరులు కావలెను
ప్రముఖ తెలుగు జాతీయ దిన పత్రిక వార్త లో పనిచేయుటకు ఈ కింది సెంటర్‌లో అనుభవం కలిగిన విలేకరులు కావలెను.
అనుభవం కలిగిన వారికి మొదటి ప్రాధాన్యత
ఖమ్మం జిల్లా : తిరుమలాయపాలెం, కూసుమంచి, వైరా టౌన్, మధిర టౌన్
భద్రాద్రి కొత్తగూడెం జిల్లా : మణుగూరు టౌన్, మణుగూరు రూరల్, సుజాతనగర్, టేకులపల్లి
సంప్రదించాల్సిన చిరునామా
జె వెంకటరత్నం
వార్త చీఫ్ బ్యూరో
సెల్ : 8008003364